

వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 24, సెప్టెంబర్ 2025 | 16 పేజీలు


## పోరాటానికి, పౌరుషానికి

# స్ఫూర్తి

### సమ్మక్క, సారలమ్మలు : సీఎం రేవంత్ రెడ్డి



## ఆదివాసీలు ఈ దేశానికి మూలవాసులు

### ఆదివాసీల కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోంది

### సమ్మక్కసారలమ్మ ఆశీస్సులతో ప్రజాప్రభుత్వం ఏర్పడింది : సిఎం

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త

తెలంగాణ కుంభమేళ,మేడారం మహా జాతర మాస్టర్ ప్లాన్, గద్దెల ప్రాంగణం అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడారం కదిలారు. ఆదివాసి సాంప్రదాయాలు ఆచారాలకు అనుగుణంగా పూజారుల సలహాలతో చేపట్టే గద్దెల విస్తరణ సమీక్ష సమావేశానికి సిఎం మంగళవారం మేడారం విచ్చేశారు. మేడారంకు హెలికాప్టర్ లో 12 గంటల 27 నిముషాలకు చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డి, రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ,సీఎం సలహాదారు వేం.నరేందర్ రెడ్డికి మంత్రి సీతక్క,ఎస్సి ఎస్టీ గిరిజన సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సిరిసిల్ల రాజయ్య రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్, మహబూబాబాద్, వరంగల్ పార్లమెంటు సభ్యులు పోరిక బాలరాం నాయక్, కడియం. కావ్య, ఎమ్మెల్సీలు, శాసన సభ్యులు, ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.,ఎస్పి శబరిష్ వారికి పుష్ప గుచ్చాలు ఇచ్చి ఘనస్వాగతం పలికారు. కమాండ్ కంట్రోల్ రూం ప్రాంగణంలో ముఖ్య మంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. నిలువెత్తు బంగారం సమర్పించిన సీఎం.గిరిజన కొమ్ము,కోయ నృత్యంతో, గిరిజన సాంప్రదాయాలతో గద్దెల వద్దకు సీఎం కు ఘన స్వాగతం పలికారు.





2లో



## జననేతకు ఘన నివాళులు

**- నరేష్‌రెడ్డి ప్రథమ వర్ధంతికి.. పోటెత్తిన జనసమూహం.. - నరేష్‌రెడ్డి ఆశయాలను అభినవ్‌రెడ్డి నెరవేర్చాలన్న మాజీ ఎంపి.. -విగ్రహాన్ని ఆవిష్కరించిన మాజీ ఎంపి**



16లో

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త: దివంగత నేత నూకల నరేష్‌రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా వేల సంఖ్యలో ప్రజలు పోటెత్తి ఘనంగా నివాళులు అర్పించారు. మంగళవారం జిల్లాలోని మరిపెడ మండలం పురుషోత్తమాయ గూడెం వ్యవసాయ క్షేత్రం ఏరువాకలో ఏర్పాటు చేసిన నూకల నరేష్‌రెడ్డి విగ్రహాన్ని మాజీ ఎంపి ఆర్.సురేందర్‌రెడ్డి ఆవిష్కరించారు.

# పోరాటానికి పౌరుషానికి స్ఫూర్తి

సమ్మక్క, సారలమ్మలు. సీఎం రేవంత్ రెడ్డి.

## ఆదివాసీలు ఈ దేశానికి మూలవాసులు

## ఆదివాసీల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోంది

## సమ్మక్క సారలమ్మ ఆశీస్సులతో ప్రజాప్రభుత్వం ఏర్పడిందన్న సిఎం

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త





తెలంగాణ కుంభమేళ,మేడారం మహా జాతర మాస్టర్ ప్లాన్, గద్దెల ప్రాంగణం అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడారం కదిలారు.ఆదివాసి సాంప్రదాయాలు ఆచారాలకు అనుగుణంగా పూజారుల సలహాలతో చేపట్టే గద్దెల విస్తరణ సమీక్ష సమావేశానికి సిఎం మంగళవారం మేడారం విచ్చేశారు. మేడారం కు హెలికాప్టర్ లో 12 గంటల 27 నిముషాలకు చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డి, రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ,సీఎం సలహాదారు వేం.నరేందర్ రెడ్డి కి మంత్రి సీతక్క,ఎస్సి ఎస్టీ గిరిజన సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సిరిసిల్ల రాజయ్య రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్, మహబూబాబాద్, వరంగల పార్లమెంటు సభ్యులు పోరిక బాలరాం నాయక్, కడియం. కావ్య, ఎమ్మెల్సీలు, శాసన సభ్యులు, ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.,ఎస్పి శబరిష్ వారికి పుష్ప గుచ్చాలు ఇచ్చి ఘనస్వాగతం పలికారు.కమాండ్ కంట్రోల్ రూం ప్రాంగణంలో ముఖ్య మంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. నిలువెత్తు బంగారం సమర్పించిన సీఎం.గిరిజన కొమ్ము,కోయ నృత్యంతో, గిరిజన సాంప్రదాయాలతో గద్దెల వద్దకు సీఎం కు ఘన స్వాగతం పలికారు. అనంతరం అమ్మవార్లకు 68 కేజీల నిలువెత్తు బంగారం సమర్పించి, శ్రీ సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను, దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఆలయ అభివృద్ధికి పూజారులు, ఆదివాసీ సంఘాలు ఏకీభవం.గిరిజన సంక్షేమ శాఖ,దేవాదాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రులు,సీనియర్ అదికారులు,పూజారులతో సమీక్ష నిర్వహించారు. ఆలయ అభివృద్ధి, విస్తరణకు సంబంధించిన ప్రణాళిక, డిజైన్లను పూజారులు, ఆదివాసీ సంఘాలకు వివరించారు.ఆలయ పూజారులు, ఆదివాసీ సంఘాల ప్రతినిధుల అభిప్రాయాలు సీఎం తెలుసుకున్నారు. ఆలయాన్ని విస్తరణ, అభివృద్ధిని ముక్తకంఠంతో పూజారులు, ఆదివాసీ సంఘాలు ఏకీభవించారు.ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాల పలు అంశాలను సిఎం దృష్టికి ఆదివాసీ సంఘాలు తీసుకువచ్చారు.రాతి కట్టడాల తోనే నిర్మాణాలు. వందరోజుల్లో అభివృద్ధి పనులు పూర్తయ్యేలా చూడాలని అధికారులను సీఎం ఆదేశించారు. రాతి కట్టడాలతోనే నిర్మాణాలు ఉండాలని అధికారులకు సూచించానాని, ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా ప్రకృతి ఒడిలో ఉన్నట్టుగా సమ్మక్క సారలమ్మ ఆలయం ఉందనీ అన్నారు. ప్రకృతి వైపరీత్యాలను తట్టుకునేలా నిర్మాణాలు చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేశామని స్పష్టం చేశారు.ఆలయ అభివృద్ధిలో భాగస్వాములయిన వారి జన్మ ధన్యమవుతుందనీ తెలిపారు.ఆదాయం ఆశించి కాదు భక్తితో పని చేయాలి.ఇలాంటి అవకాశం ఈ జన్మకు దక్కిన వరం లాంటిదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆలయ నిర్మాణ పనులలోఆదాయం ఆశించి కాదు.. భక్తితో పనిచేయాలని సూచించారు. ఆదివాసీ పోరాట చరిత్రను, స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు అందించేలా పనిచేస్తూ,జంపన్న వాగులో నీటి నిల్వ ఉండేలా సాగునీటిపారుదల శాఖ అధికారులు ప్రణాళికలు రూపొందించాలని, అవసరమైనచోట చెక్ డ్యామ్ లు నిర్మించాలని, రాబోయే వంద రోజులు సమ్మక్క సారలమ్మ మాలధారణ చేసినట్లుగా నిష్ఠతో పనిచేయాలన్నారు. అంకితభావంతో పనిచేసే బృందం ఏర్పాటు చేయాలి.ఆలయ అభివృద్ధికి ప్రత్యేకంగా అంకితభావంతో పనిచేసే ఒక బృందం ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. నిధులు గ్రీన్ చానల్ లో విడుదల చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే మహా జాతరకు వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందన్నారు.గిరిజనుల సంస్కృతి, సాంప్రదాయాలను పరిగణనలోకి తీసుకుని సమ్మక్క సారమ్మల గద్దెలు ప్రాంగణ పునరుద్ధరణ పనులు చేపట్టినట్లు తెలిపారు ఆదివాసీలను భాగస్వాములను చేస్తూ ఆలయ అభివృద్ధి ఉంటుందని సీఎం స్పష్టం చేశారు.మేడారం జాతర ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా గుర్తింపు పొందిందని,తెలంగాణ ప్రజల ఆత్మీయత, భక్తి, సంప్రదాయాలకు ఈ జాతప్రతీక అని సీఎం పేర్కొన్నారు. ఆదివాసీలు దేశానికి మూలవాసులని, పోరాటానికి, పౌరుషానికి స్ఫూర్తి సమ్మక్క, సారలమ్మ తల్లులని, నేను ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటి నుంచి అమ్మ వార్లను సందర్శిస్తున్నానని, ఫిబ్రవరి 6, 2023 న ఈ గద్దమీద నుంచే పాదయాత్ర మొదలుపెట్టానని, సమ్మక్క సారలమ్మ ఆశీర్వాదంతో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని అన్నారు. ఆదివాసీల ఆచార వ్యవహారాలకు, సంప్రదాయానికి గౌరవం ఇవ్వాలనే ఆలోచనతో మీ అభిప్రాయాలు తీసుకునేందుకు ఇక్కడికి వచ్చామన్నారు. సంప్రదాయంలో వీసమెత్తు కూడా తేడా రాకుండా ఉండాలనేదే మా అభిమతం అన్నారు. ఇది డబ్బులతో కొలిచేది కాదు.. నమ్మకంతో కొలిచేదని, ఈ నమ్మకాన్ని మరింత పెంచేలా అభివృద్ధి ఉండాలన్నారు. మేడారం జాతర తెలంగాణ సాంస్కృతిక గొప్పతనాన్ని, గిరిజనుల పోరాట చరిత్రను ప్రతిబింబిస్తుందని, ఈ వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు అందేలా కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. మేడారంలో శ్రీ సమ్మక్కసారలమ్మ గద్దెలు మరియు ప్రాంగణ పునరుద్ధరణ పనుల డీజన్లను విడుదల చేశారు.మేడారం జాతర జాతీయ పండుగ గుర్తించడానికి కేంద్ర ప్రభుత్వం పునరాలోచన చేయాలి.కేంద్ర ప్రభుత్వం కుంభమేళాకు వేలకోట్ల రూపాయలు కేటాయిస్తున్న నేపథ్యంలో మేడారం జాతరను జాతీయ పండుగగా గుర్తించడానికి నిధులను కేటాయించే విషయంలో కేంద్ర ప్రభుత్వం పునరాలోచన చేయాలని అన్నారు.తెలంగాణ ప్రాంతంలో ములుగు జిల్లా అటవీ ప్రాంతంలో ఉన్న సమ్మక్క సారలమ్మ ఈ జాతరకు ఎన్నో ఏళ్ల చరిత్ర,పోరాట పటిమ, రాచరిక వ్యవస్థ పై తిరుగుబాటు జెండా ఎగరేసిన సమ్మక్క సారలమ్మ జాతరకు జాతీయ హోదా కల్పించాల్సిన అవసరం కేంద్ర ప్రభుత్వానికి ఉందని పేర్కొన్నారు.మరో వెయ్యిఏళ్ల చరిత్ర కి సజీవ సాక్ష్యంగా గద్దెల నిర్మాణాలు..ఆసియాలోని అతి పెద్ద గిరిజన జాతర తెలంగాణ కుంభమేళాగా అభివర్ణించే సమ్మక్క సారలమ్మ గద్దెల ప్రాంగణాన్ని పునరుద్ధరించడం కోసం సీఎం ఈ ప్రాంతానికి రావడం చాలా సంతోషంగా ఉందని మంత్రి సీతక్క అన్నారు.గద్దెల పునరుద్ధరణలో భాగంగా ఆదివాసీల ఆచార సాంప్రదాయాలకు ఎలాంటి భంగం వాటిల్లకుండా,జాతర ప్రాశస్తం అనేక శతాబ్దాలు గుర్తిండి పోయేలా ప్రణాళిక రూపొందించారన్నారు.పూర్తిగా గ్రానైట్ రాయితో వనదేవతల ప్రాంగణాన్ని నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు.13వ శతాబ్దంలో మొదలైన సమ్మస్కారలమ్మ చరిత్ర మరో వెయ్యి సంవత్సరాలు ఆదివాసి సాంప్రదాయాలతో గుర్తుండేలా అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేశామని అన్నారు.



## బతుకమ్మ పాట

**శ్రీలక్ష్మీ శ్రీ గౌరి ఉయ్యాలో.. శ్రీ భారతి దేవియూ ఉయ్యాలో**
ముగ్గురు మాతలు ఉయ్యాలో.. ముజ్జగమ్ముల నేలు ఉయ్యాలో
**వారి అంశవోలె ఉయ్యాలో .. పడతులు భువినందు ఉయ్యాలో (2)**
ప్రతి గృహమునందు ఉయ్యాలో.. పతిసేవ జేయగ ఉయ్యాలో
పార్వతీ దేవియై ఉయ్యాలో.. కష్టసఖములలోన ఉయ్యాలో
కనగ గౌరీదేవి ఉయ్యాలో.. అర్ధనారీశ్వరై ఉయ్యాలో
అండదండగ నిల్చి ఉయ్యాలో.. ఆపదలో కాపాడు ఉయ్యాలో
అమ్మగా తానుండి ఉయ్యాలో.. ఆదిపరాశక్తి ఉయ్యాలో
అభయమిచ్చుదేవి ఉయ్యాలో.. జననియై సుతులకు ఉయ్యాలో
విద్యబుద్ధులు జెప్పు ఉయ్యాలో.. సుజా.. నము నేర్పు ఉయ్యాలో
చదువుల తల్లియై ఉయ్యాలో... సరస్వతీదేవి యై ఉయ్యాలో
సరిదిద్దును సంసారం ఉయ్యాలో.. గుణగణములలోన ఉయ్యాలో
గౌరీదేవి తాను ఉయ్యాలో.. మమకార పంచు ఉయ్యాలో
మాతృమూర్తి తాను ఉయ్యాలో.. అవసరమ్ములు దీర్చు ఉయ్యాలో
**ఆదిలక్ష్మి తాను ఉయ్యాలో.. అన్నదమ్ములకు తాను ఉయ్యాలో**
ఆనందసాగరం ఉయ్యాలో.. తోబుట్టువులకు ఉయ్యాలో
గజలక్ష్మి వోలె ఉయ్యాలో.. వెన్నుదన్నుగ నిల్చు ఉయ్యాలో
వెంటుండి నడిపించు ఉయ్యాలో.. కష్టపెట్ట బోకు ఉయ్యాలో
కన్నీరు రానీకు ఉయ్యాలో.. మోసగించబోకు ఉయ్యాలో
మాయలు చేయకు ఉయ్యాలో.. దుర్మార్గులకు తాను ఉయ్యాలో
దుర్గాభవాని ఉయ్యాలో.. మోసగాళ్ళకు తాను ఉయ్యాలో



మహిషాసుర మర్ధిని ఉయ్యాలో..
మమతలు పంచితే ఉయ్యాలో
మంచుకొండ తాను ఉయ్యాలో..
హృదయంలో చోటిస్తె ఉయ్యాలో
ఉదయకిరణం తాను ఉయ్యాలో..
నవరాత్రులల్లో ఉయ్యాలో
నవదుర్గలయ్యి ఉయ్యాలో..
నమ్మిన వారికి ఉయ్యాలో
నచ్చిన ఫలములు ఉయ్యాలో,,
కొలిచిన వారికి ఉయ్యాలో
కొంగు బంగారంబు ఉయ్యాలో..
పుడమిలో స్త్రీమూర్తి ఉయ్యాలో
వెలుగిచ్చు ఘనదీప్తి ఉయ్యాలో..
తెలుసుకో తెలుసుకో ఉయ్యాలో
తెలివిగా మసలుకో ఉయ్యాలో( 2)

**పాడి కవిత w/o.**
**రమేష్ పిజి సిఆర్టి,**
**తెలుగు కేజిబివి,**
**కాటారం.**
**9553626820**







# ప్రజాధనం కాంట్రాక్టర్ల చేతిలో కంకర పాలు..!

**-అధికారులు, కాంట్రాక్టర్లు లాభాలకై కుమ్మక్కయ్యారన్న సందేహాలు..?**

**-సిపిఎం కాటారం మండల కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్**

కాటారం, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త

ప్రజాధనం కాంట్రాక్టర్ల చేతిలో కంకర పాలు..అధికారులు, కాంట్రాక్టర్లు లాభాలకై కుమ్మక్కయ్యారన్న సందేహాలు ఉన్నాయనిసిపిఎం కాటారం మండల కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కాటారం సబ్ డివిజన్ కేంద్రంలో అధికారులు ఉన్నారా లేరా ఉంటే కళ్ళు మూసుకున్నారా అర్థం కానటువంటి పరిస్థితి ఉందని అన్నారు. కొద్ది నెలల క్రితం ధన్వాడ నుంచి కాటారం వరకు 40 కోట్ల రూపాయల నిధులతో సాంక్షన్ అయిన హైవే రోడ్డు నిర్మాణం జరిగి కొన్ని నెలలు



గడవకముందే పూర్తిస్థాయిలో గుంతలు పడి నాసిరకంగా తయారైనటువంటి పరిస్థితి ఉందని, సరైన నాణ్యత ప్రమాణాలు కాంట్రాక్టర్లు పాటించకపోవడం వల్ల రోడ్డు ఎంత దౌర్భాగ్యంగా తయారయిందని అన్నారు. అయినా అధికారులు చోద్యం చూస్తూ మాకేమవుతుంది లే అన్నట్లుగా మేము ఏసీల్లో తిరుగుతున్నాము మాకేం బాధలే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని, కాంట్రాక్టర్ల లాభాల కోసమే కుమ్మక్కై నాసిరకం రోడ్లు నిర్మిస్తున్న ఎటువంటి పర్యవేక్షణ లేకుండా పూర్తిస్థాయి నిరక్ష్యంల్ల గురికావడానికి అధికారుల అండదండలు ఉన్నాయన్న సందేహాలు కలుగుతున్నాయని ప్రశ్నలను సంధించారు. అదేవిధంగా కాటారం రోజురోజుకి అభివృద్ధికి దగ్గరవుతుందా, అభివృద్ధికి నోచుకోకుండా వెనుకకు నెట్టు వేయబడుతుందేమో అని అన్నారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రివర్యులు శ్రీధర్ బాబు ప్రాతినిధ్యం వహిస్తున్నటువంటి కేంద్రం అయినా కానీ రోడ్లు మాత్రం పూర్తిస్థాయి నాశనం అవుతున్న ఇప్పటివరకు అధికారులు కాంట్రాక్టర్ పైన ఎటువంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. ప్రజాధనం కాంట్రాక్టర్ల చేతిలో కంకర పాలు అన్న చందంగా రోడ్లు తయారయ్యాయని ప్రజాప్రతినిధులు తెల్లారి లేస్తే అభివృద్ధి చేస్తున్న అన్న మాటలకు ఈ రోడ్లు ప్రత్యేక నిదర్శనమని, తక్షణమే ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ నాణ్యత ప్రమాణాలు పాటించకుండా, రోడ్ల నిర్మాణం చేసిన కాంట్రాక్టర్ పైన చర్యలు తీసుకొని వారి లైసెన్స్ రద్దుచేసి పూర్తిస్థాయి నిర్మాణం జరిగేటట్టుగా తక్షణ చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనకు పూనుకుంటామని హెచ్చరించారు.




## నేడు కాళేశ్వరానికి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు రాక

**-పలు ప్రారంభోత్సవాలు చేయనున్న మంత్రి శ్రీధర్‌బాబు**

మహదేవపూర్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో నేడు బుధవారం తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పర్యటించనున్నట్లు శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర దేవస్థానం కార్యనిర్వాహణాధికారి ఎస్.మహేష్, మండల ప్రత్యేక అధికారి మంగళవారం ప్రకటనలో తెలిపారు. వారు ముఖ్య అతిథిగా హాజరై శ్రీ రాజరాజేశ్వరి సత్రం వద్ద నిర్వహించే బతుకమ్మ కార్యక్రమంలో పాల్గొంటారని, మజీద్‌పల్లిలోని నూతన అంగన్వాడీ ప్రారంభోత్సవం ఇన్సులేటర్ (చెత్తను కాల్చే) యంత్రం ప్రారంభోత్సవ కార్యక్రమాలలో పాల్గొంటారని అధికారులు తెలిపారు. కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలని మండల నాయకులు పిలుపునిచ్చారు.

## గాయత్రి అలంకరణలో శుభానందదేవి

**-రెండవ రోజు విశేష పూజలు అందుకున్న అమ్మవార్లు**

మహదేవపూర్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో శరన్నవరాత్రుల్లో భాగంగా శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి అనుబంధ దేవాలయమైన శుభానంద దేవి ఆలయంలో గాయత్రి అలంకరణలో శుభానంద దేవి (పార్వతి), సరస్వతి అమ్మవార్లు రెండవ రోజు ఉదయం 6గంటల నుండి 8వరకు గణపతి లలితార్చన, 9 నుండి 11 వరకు గణపతి నవగ్రహ పంచసూక్త హోమములు, 11 నుండి 12 వరకు రాజ్య శ్యామల అర్చన, లలితార్చన, కార్యక్రమాలు అర్చకులు నిర్వహించారు. సాయంత్రం నాలుగు గంటల నుండి మూలమంత్ర చండీ హోమం, లలిత చండి అర్చన, ఏడున్నర గంటలకు భజన కార్యక్రమాల అనంతరం, భక్తులకు తీర్థ ప్రసాదాల వితరణ చేయడం జరుగుతుందని అర్చకులు తెలిపారు. ఈసందర్భంగా భక్తులు, కాళేశ్వరం గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి విశేష పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు. కార్యక్రమంలో కాళేశ్వర క్షేత్ర అర్చకులు, భక్తులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఇప్పలగూడెం వాసులకు నూతన బోర్ మోటర్ అందజేత

**-తోట జనార్ధన్‌కు కృతజ్ఞతలు తెలిపిన ఇప్పలగూడెం వాసులు**

కాటారం, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త



కాటారం గ్రామ పంచాయతీ పరిధిలోని ఇప్పలగూడెంలో బోరు మోటరు చెడిపోవడంతో మాజీ సర్పంచ్ తోట రాధమ్మ, మాజీ ఎంపిటీసీ తోట జనార్ధన్ దృష్టికి ఇప్పలగూడెం వాసులు తీసుకు వచ్చారు. వెంటనే స్పందించిన తోట జనార్ధన్ కొత్త మోటర్‌ను ఇప్పించి వారి నీటి సమస్యను పరిష్కరించడం జరిగిందన్నారు. సమస్యను వెంటనే పరిష్కరించినందుకు గాను ఇప్పలగూడెం ప్రజలు మాజీ సర్పంచ్ తోట రాధమ్మ, మాజీ ఎంపిటీసీ తోట జనార్ధన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఆయన వెంట దుర్గం తిరుపతి, సోదారి రాజశేఖర్, తోట బాపు, ఇప్పలగూడెం ప్రజలు పాల్గొన్నారు.

## గ్రామాల్లో సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన

**-వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..**

**-పిహెచ్‌సీ వైద్యాధికారిణీ డాక్టర్ మంతెన మౌనిక**

కాటారం, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త



కాటారం మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల కొత్తపల్లి దుబ్బులపల్లి గ్రామంలోవైద్య ఆరోగ్య శిభిరం స్థానిక వైద్యాధికారిణీ డాక్టర్ మంతెన మౌనిక ఆదేశాల మేరకు వైద్య ఆరోగ్య సిబ్బంది నిర్వహించడం జరిగింది. గ్రామంలో ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. గ్రామంలోని ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల డ్రైడేల పట్ల అవగాహన కల్పించనైనదన్నారు. గ్రామంలో డ్రైడే నిర్వహించి, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. పరిసరాలు పరిశుభ్రంగా లేనట్లయితే డెంగ్యూ, చికెన్ గున్యా, కలరా, మలేరియాలాంటి వ్యాధులు ప్రబలుతాయని తెలియజేశారు. ప్రజలు దోమతెరలు వాడాలని తెలియజేశారు. పుట్టకుండా కుట్టకుండా చూసుకోవాలని చెప్పారు. మురికి గుంటలో నీరులో ఉన్నట్లయితే మురికిగుంటలో పూడ్చివేయాలని, పూల కుండీలలోని, కూలర్ల నీళ్లు ఎప్పటికప్పుడు తీసివేయాలని తెలియజేశారు. గ్రామంలోని ప్రజలు వ్యవసాయ పనులకు వెళ్లేటప్పుడు త్రాగునీటిని వేడి చేసి కాచి చల్లార్చిన పిదప వెంట తీసుకెళ్లి త్రాగాలని అవగాహన కల్పించారు. ఈ వైద్య ఆరోగ్య శిబిరంలో జిల్లా ఎపిడమిక్ టీం రమేష్ కుమార్, హెల్త్ అసిస్టెంట్‌లు కాపర్తి రాజు, తేజావత్ సమ్మయ్య, మహిళా హెల్త్ అసిస్టెంట్ సునీత, గ్రామపంచాయతీ కార్యదర్శి జ్యోష్ణ, ఆశా కార్యకర్తలు సుజాత, పార్వతి, సరిత పాల్గొన్నారు.

## శ్రీభాష్యం రఘును పరామర్శించిన ఎమ్మెల్యే పల్లా

జనగామ టౌన్, సెప్టెంబరు 23 ప్రభాతవార్త :



జనగామ పట్టణంలోని నాల్గవ వార్డుకు చెందిన జనగామ లయన్స్ ఆఫ్ ఆదాబ్ శ్రీభాష్యం రఘును మంగళవారం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పరామర్శించారు. రఘు మాతృమూర్తి జయశ్రీ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా ఈవిషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి జయశ్రీ చిత్రపటానికి పూలుచల్లి నివాళులర్పించారు. అనంతరం రఘుతోపాటు కుటుంబసభ్యులను పరామర్శించారు.

## ప్రైవేట్ ఆసుపత్రిలో ధరల పట్టిక లేకుంటే సీజ్ చేస్తాం

**-ప్రయివేటు ఆసుపత్రులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలి**

**-జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మధుసూదన్**

**-అనుమతులు లేని ఆసుపత్రులకు నోటీసులు జారీ..**

కాటారం, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త

కాటారం మండలంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సిహెచ్. మధుసూదన్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ శ్రీదేవి కాటారం మండలంలో గల ప్రైవేట్ ఆస్పత్రులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. బాలాజీ హాస్పిటల్, సాయి హాస్పిటల్, లలిత హాస్పిటల్, అరవింద్ ప్రథమ చికిత్సలాయము, హాస్పిటల్ శ్రీ లక్ష్మీ హాస్పిటల్‌లను తనిఖీ చేశారు. ఆసుపత్రిలలో అందించే సేవలకు గాను తెలుగులో ధరల డిస్ప్లే చేయాలని, గర్భవిచ్చితి మాత్రలు గైనకాలజిస్ట్ అనుమతి లేనిదే ఏ హాస్పిటల్ వారు ఇవ్వకూడదన్నారు. హాస్పిటల్లో అన్ని సౌకర్యాలు ఉండాలని, సరైన అనుమతి పత్రాలు లేకుండా హాస్పిటల్స్ నడపరాదన్నారు. అందుకు సంబంధించిన హాస్పిటల్స్‌కు మంగళవారం నోటీసులు ఇవ్వడం జరిగిందన్నారు. సరియైన పత్రాలు అనుమతులు ధరల పట్టిక సూచిక బోర్డులు లేనట్లయితే ఆసుపత్రులను సీజ్ చేస్తామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ తెలియజేశారు. ముఖ్యంగా గర్భవిచ్చితి మాత్రలు గైనకాలజిస్ట్ అనుమతి పత్రము లేనిదే ఎవ్వరు మందులు ఇవ్వకూడదని తెలియజేశారు. లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించరాదని, ఇలాంటివి చేసినట్లయితే చట్టరీత్యా చర్యలు తీసుకోబడునని, ప్రైవేటు ఆసుపత్రుల యజమాన్యాలకు తెలియజేశారు. ఆకస్మిక తనిఖీలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సిహెచ్ మధుసూదన్, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ సందీప్, స్థానిక వైద్యాధికారిణీ డాక్టర్ మౌనిక, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# కాటారం వార్త

## అధిక ధరలకు ఎరువులు అమ్మితే చట్టరీత్య చర్యలు తప్పవు

**-మహదేపవూర్ ఏడిఎ శ్రీపాల్**

**-రైతుల ఫిర్యాదు మేరకు రూ.4,67,800ల ఎరువులు సీజ్**

కాటారం, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త



అధిక ధరలకు ఎరువులు అమ్మితే చట్టరీత్య చర్యలు తప్పవని మహదేవపూర్ ఏడిఎ శ్రీపాల్ అన్నారు. మంగళవారం కాటారం మండలంలోని గంగారం డిసిఎంఎస్-2ని మహదేవపూర్ ఏడిఎ శ్రీపాల్, మండల వ్యవసాయాధికారిణీ పూర్ణిమ ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. డిసిఎంఎస్ నిర్వాహకుడు భూక్య ప్రకాష్ నాయక్ ఈపిఓఎస్‌లో నమోదు చేయకుండా, సరియైన బిల్లు రసీదులు రైతులకు ఇవ్వకుండా, మండల వ్యవసాయాధికారి అనుమతి లేకుండా, సమాచారం ఇవ్వకుండా, అధిక ధరలకు అర్ధరాత్రి ఈనెల 21న తరలించినట్లు తెలిపారు. స్థానిక రైతుల ఫిర్యాదు మేరకు అధికారులు వెళ్లి రూ.4,67,800ల విలువ గల ఎరువులను సీజ్ చేసి అమ్మకాలను నిలిపివేసి స్టాప్‌సేల్స్ జారీ చేస్తూ లైసెన్స్ సస్పెన్షన్ చేయడానికి సిఫారసు చేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా ఏడిఎ శ్రీపాల్ మాట్లాడుతూ..అధిక ధరలకు అమ్మితే చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. తనిఖీల్లో వ్యవసాయ శాఖ అధికారులు ఏడిఎ శ్రీపాల్, వ్యవసాయ అధికారిణీ పూర్ణిమ, ఏఈఓలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోషకాలతోనే సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుంది

**-మహదేవపూర్ సిడిపిఓ రాధిక రెడ్డి**

**-పలిమెలలో ఘనంగా పోషణ మాసం వేడుకలు**

మహదేవపూర్(పలిమెల), ప్రభాతవార్త





పోషకాలతోనే సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని మహదేవపూర్ ఐసిడిఎస్ సీడిపిఓ ఆర్.రాధిక రెడ్డి అన్నారు. పోషణ మాసం సెప్టెంబర్ 17నుండి అక్టోబర్ 16వరకు జరిగే కార్యక్రమంలో భాగంగా మంగళవారం మహదేవపూర్ సీడిపిఓ రాధిక రెడ్డి ఆదేశాల మేరకు పలిమెల మండల స్థాయిలో పోషణ మాసం కార్యక్రమాన్ని సూపర్‌వైజర్ శివరాణి నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ముఖ్య అతిధిగా సీడిపిఓ ఆర్.రాధిక రెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా సీడిపిఓ రాధిక రెడ్డి మాట్లాడుతూ..ప్రతి గర్భిణీ ఎర్లీ రిజిస్ట్రేషన్ చేయించుకొని ఐరన్, కాల్షియం తీసకుంటూ, ప్రతి నెల మెడికల్ అసెస్మెంట్ చేపించుకుంటూ గర్భిణీ దశలో పది నుంచి 12కేజీల వరకు పెరగాలన్నారు. హిమోగ్లోబిన్ పర్సంటేజ్ 12.5కి కంటే ఎక్కువగా ఉండాలన్నారు. అలాగే మైల్ స్టోన్ గురించి చెబుతూ వెయ్యి రోజుల ప్రాముఖ్యత గురించి వివరించారు. పిల్లల అభివృద్ధి ఏ వయసులో జరగాలో వివరించారు. కిశోర బాలికలకు హిమోగ్లోబిన్ పర్సంటేజ్ ఏ విధంగా ఉండాలని వాళ్లు తీసుకునే ఆహారం గురించి క్వాంటీటి గురించి చెప్పారు. అలాగే మిల్లెట్స్ గురించి వివరించారు. తీసుకునే ఆహారంలో ఎక్కువ శాతం మిల్లెట్స్ ఉండేలా చూసుకోవాలని తెలిపారు. పలిమెల, నీలంపల్లి ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్‌లు పి.లక్ష్మీ, మల్లిఖార్జున్, పోషణ మాసంలో భాగంగా హెల్త్ క్యాంపులో ఎస్ఏఎం, ఎంఏఎం పిల్లలకు మెడికల్ అసెస్మెంట్ చేసి మెడిటేషన్ చేశారు. కిషోర బాలికలకు హెచ్‌బి టెస్టులు చేసి బ్లడ్ తక్కువ ఉన్న వారికి ఐరన్ మాత్రలు ఇచ్చినట్లు తెలిపారు. అనంతరం శ్రీమంతాలు, అక్షరాభ్యాసాలను నిర్వహించారు. కార్యక్రమంలో హెల్త్ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్స్ తల్లులు, కిషోర బాలికలు పాల్గొన్నారు.

## నిండుకుండలా త్రివేణి సంగమం

మహదేవపూర్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం లోని త్రివేణి సంఘమం నిండుకుండలా భక్తులకు దర్శనమిస్తుంది. గోదావరి ఉధృతంగా ప్రవహిస్తుండడంతో త్రివేణి సంగమంలో జలకల సంతరించుకుంది. ఎగువన కురుస్తున్న వర్షాలతో ప్రాజెక్టుల నుండి వరద నీరు వచ్చి చేరడంతో కాళేశ్వరంలోని త్రివేణి సంగమం వద్ద ప్రధాన ఘాట్ మెట్లు పూర్తిగా నీట మునిగాయి. వరద ఉధృతితో మేడిగడ్డ లక్ష్మీ ్మ బ్యారేజ్ 85 గేట్లు ఎత్తి నీటిని దిగవకు వదులుతున్నారు. దిగువ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇరిగేషన్, పోలీస్ అధికారులు సూచించారు.

## ధర్మాగ్రహాన్ని అరాజకంగా చిత్రించే దుష్ప్రచార తీరును ఖండిద్దాం

**-యువైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు యాదవ్**

**-తెలంగాణ ప్రజా ఫ్రంట్(టీపీఎఫ్) జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్**

కాటారం, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త



తమ సాటి కార్మికుణ్ణి కోల్పోయిన వలస కార్మికుల ధర్మాగ్రహాన్ని అరాజకంగా చిత్రించే దుష్ప్రచార తీరును ఖండిద్దాంఅని యువైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు అక్కల బాపు యాదవ్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు పీక కిరణ్ పిలుపినిచ్చారు. సూర్యాపేట జిల్లా దక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీ వలస కార్మికుల మానసిక వ్యధని అర్థం చేసుకొని అండగా నిలుద్దాంవలసల్లో కూడా వర్గ స్వభావం ఉంటుందిలాభం కోసం వలస వచ్చే మార్వాడీ వంటి బడా వాణిజ్య వర్గాల పట్ల ఓ నీతి, పొట్ట చేత పట్టుకొని వచ్చే శ్రమ జీవుల పట్ల మరో నీతిఆదివాసి హక్కుల పోరాట సంఘీభా వేదిక, యువైఎఫ్ఐ, తెలంగాణ ప్రజా ఫ్రంట్ (టీపిఎఫ్) మంగళవారం కాటారంలో సమావేశంలోని ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక, యుఐఎఫ్ఐ, తెలంగాణ ప్రజా ఫ్రంట్(టీపీఎఫ్) సంఘాల నాయకులు మాట్లాడుతూ..సూర్యాపేట జిల్లా పాలకీడు మండలంలోని దక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీ కాంట్రాక్ట్ కార్మికుడు మొన్న మృతి చెందాడు. నష్ట పరిహారం కోసం నిన్న సోమవారం వలస కార్మికులు నిరసనకు దిగారు. అణచివేతకు పోలీస్ బలగాల్ని కంపెనీ దింపింది. సాటి మనిషిని కోల్పోయిన దుఃఖంలో తీవ్ర అభద్రతా మానసిక స్థితిలో పోలీసుల మీద అసంకల్పిత ధర్మాగ్రహ చర్యకు దారి తీసింది. ఆ చిన్న ప్రతీకార చర్య పెద్ద నేరమై పోయింది. దాన్ని భూతద్దంలో చూపించే కంపెనీ కుట్రకి బలాన్నిచ్చే విధంగా పోలీసుల మీద బీహార్ లేబర్ అరాచక దాడి శీర్షికలతో కొన్ని మాధ్యమాలు ప్రచారం చేయడం అన్యాయం. సాటి వలస కార్మికుడి మృతి పట్ల మానవతతో తల్లడిల్లి నష్ట పరిహారం కోరారు. నిరసనకు దిగారు. అణిచివేత కోసం పోలీసుల్ని దించడం నేరం. వారినే నేరస్తులుగా చిత్రించడం మరో ఘోరం. వాస్తవ కారణాలను తొక్కిపట్టి వలసజీవుల్ని దోషులుగా, నేరస్తులుగా చిత్రించే విధానం పరమ నేరపూరితమైనది. వీక్లీ ఆఫ్ లో మరణిస్తే బాధ్యత లేదనడం నేరం. కుటుంబాలను వదిలి కంపెనీ ప్రయోజనాలే సర్వస్వంగా భావించిన వలస కార్మికుల్ని కంపెనీ కాంట్రాక్టర్ల దళారీ వ్యవస్థ సాయంతో తెచ్చుకుంది. వారికి సాంఘిక జీవితం లేదు. ఫ్యాక్టరీ బయట గార్డియన్ బాధ్యత సైతం కంపెనీదే. కనీస చట్టబద్ద సౌకర్యాలు లేని స్థితిలో వారి బాధ్యత కంపెనీలదే. కానీ వీక్లీ ఆఫ్ రోజు మృతి చెందితే కంపెనీ బాధ్యత లేదనడం ఘోరం.కన్న తల్లిదండ్రులు, కట్టుకున్న భార్యలు, కన్నబిడ్డలు, పుట్టిన నేల వదిలేసి కట్టుబట్టలతో సుదూర ప్రాంతాలు చేరి తక్కువ కూలితో ఎక్కువ శ్రమ చేసి అధిక లాభాలు చేకూర్చే వలసజీవుల్ని మనుషులుగా కాకుండా పశువులుగా భావించే ధనస్వామ్య వ్యవస్థ కడు అమానుషమైనది. ఈ చేదు నిజం మరోసారి రుజువైనది.నిస్సహాయ పరిస్థితుల్లో బ్రతికే వలస కార్మికుల సహనం శాశ్వత లక్షణం కాదు. అది ఏదో ఓ రోజు వికటిస్తుంది. మొదట అసంఘటిత రూపంలో ప్రారంభమై అసంకల్పిత ప్రతిఘటన రూపం తీసుకుంటుంది. అది క్రమంగా బాధాకరమైన చేదు అనుభవాల ద్వారా సంఘటిత రూపాన్ని తీసుకొని తీరుతుంది. ఇది చరిత్ర నేర్పిన పాఠం. ఇది అందుకు నిదర్శనం.రాష్ట్రం గాని రాష్ట్రం, ఊరు గాని ఊరు వచ్చి కంపెనీ ఇచ్చే కోళ్ల ఫారాల వంటి గదుల్లో దోమల కాటు, పాముల వేటు మధ్య భయంతో బ్రతికే వలస కార్మికుల విషాద గాథలు వర్ణనాతీతం.ఒదిగి ఉండడం తప్ప ప్రశ్నించడం తెలియని వారు సైతం పోలీసుల పై కన్నెర్ర చేయడం వ్యక్తిగత చర్య కాదు. సామాజిక చర్యగా భావించాలి.మనుషుల్లో పశుత్వాన్ని పెంచే పాడు రాజ్యంలో పశువులుగా మార్చబడ్డ రెండవ తరగతి పౌరుల మనస్సుల్లో మనుషులు బయటకు తొంగిచూసే ఉజ్వల సన్నివేశమిది. ఈ నూతన పరిణామానికి స్వాగతం పలుకుదాం.తమ సాటి మనిషి కోసం మనుషులుగా తిరగబడ్డ మానవ ధర్మానికి చేదు గుణపాఠం చెప్పడానికి నేడు రాజ్యం రంగంలోకి దిగుతుంది. వీడియోల ఆధారంగా పోలీసుల పై రాళ్లు విసిరిన వలస కార్మికుల కోసం వేటాడి, వెంటాడి లాకప్పులలో గుణపాఠం చెప్పే పనికి రాజ్యం పూనుకుంటుంది. వారి శరీరాలపై లాటీలు విరిగే సమయంలో వారి హాహాకారాలు వినే వాళ్ళు అందుబాటులో ఆప్తులు వుండరు. అవి యూపీ, బీహార్, ఒడిస్సా, జార్ఖండ్ బంధువులకి వినబడవు. వాళ్ళ తరపున మాట్లాడే రాజకీయ నాయకులు ఎవరు వుంటారు? వారిని అక్రమ కేసుల్లో ఇరికిస్తే జామీన్లు ఇచ్చేదెవరని, ఇంత విషాదం..ఈ నేలపై గ్రద్దల్లా వలస వచ్చే బడా వాణిజ్య, వడ్డీ వ్యాపార, పారిశ్రామిక ధనస్వామ్య కుబేర కుటుంబాలకు రాజ్యం గొడుగు పట్టి స్వాగతం పలుకుతుంది. మార్వాడీ కార్పొరేట్ల పై చర్చ జరిగే వేళ కొందరు రాజకీయ నేతలు వలస కార్మికుల్ని ఆడిపోసుకున్నారు. రోహింగ్యా ముద్ర వేసి, ఉగ్రవాద మూకలుగా చిత్రించే వరకూ వెళ్లారు. నిజానికి తక్కువ కూలి, ఎక్కువ పని గంటలతో అత్యధిక లాభాలు పొందే కోణాన్ని దాచి అసత్య ప్రచారం చేయడం దుర్మార్గం.అమెరికా, యూరోప్, కెనడా, ఆస్ట్రేలియాల్లో మన వాళ్ళను రెండవ తరగతి పౌరులుగా భావిస్తే మనలో కోపం కట్టలు తెంచుకోవడం తెల్సిందే. మన దేశంలో పొరుగు రాష్ట్రాల వలస కార్మికుల పట్ల అలాంటి సామాజిక దురన్యాయం జరగకూడదని డిమాండ్ చేద్దాం. విదేశాల్లో అధిక జీతం పొందే హైటెక్ తెల్లచొక్కా ఉద్యోగులైనా, స్వదేశంలో నాసిరకం జీతం పొందే బ్లూ కాలర్ కార్మికులైనా మనుషులే అని, ఇలాంటి సమ భావంతో స్పందిద్దాం. ఈ నేలపై పారిశ్రామిక ధనుస్వామ్య వ్యవస్థ శ్రమజీవుల హత్యాకాండ సాగిస్తోంది. సిగాచీ కంపెనీ సమాధి స్థలిగా మారిన ఘోరం తెల్సిందే. ఈ వరస పారిశ్రామిక హత్యలలో తాజా దక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీ హత్య చేరింది. వీటి పట్ల కార్మిక సంఘాలే కాకుండా వివిధ పార్టీలు, సంస్థలు, ఐక్య గొంతుతో ఖండిద్దాం. ఈ కార్యక్రమంలో యువైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు యాదవ్, ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా కో-కన్వీనర్ అయిత బాపు, తెలంగాణ ప్రజా ఫ్రంట్(టీపీఎఫ్) జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్, ఆదివాసి నాయకులు కాలినేని రాజమణి, పోలం ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ల్యాండ్రీ షాప్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా రామారపు రాము

నెక్కొండ, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త



నెక్కొండ మండల ల్యాండ్రీ షాప్స్ అసోసియేషన్ అధ్యక్షులు నెక్కొండకు చెందిన రామారపు రాము ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నెక్కొండ పట్టణంలో మంగళవారం నిర్వహించిన అసోసియేషన్ సమావేశంలో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీ ఎన్నికల్లో అధ్యక్షులుగా రాము, మిగతా కమిటీ బాధ్యులను ఏకగ్రీవంగా ఎనుకున్నారు. కమిటి గౌరవ అధ్యక్షులుగా రామరపు వీరస్వామి, బండి రామస్వామి, ఉపాధ్యక్షులుగా రామారపు శ్రీమన్నారాయణ, రామారపు భద్రయ్య, ప్రధాన కార్యదర్శిగా బండి నరేష్, కోశాధికారిగా పొట్లపల్లి వీరస్వామి, కార్యదర్శులుగా పైండ్ల సురేష్, రాయరాకుల సాంబయ్య, ఆడిటర్లుగా రామారపు విజేందర్, రామారపు విజయ్, ముఖ్య సలహాదారులుగా పైండ్ల కుమారస్వామి, మునుకుంట్ల వెంకన్న, సభ్యులుగా రామారపు రమ, రామారపు యాకమ్మ, పొట్లపల్లి భరత్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు రాము మాట్లాడుతూ ప్రభుత్వం లాండ్రీ షాపులకు విద్యుత్ ఇస్త్రీ పెట్టెలను ఉచితంగా పంపిణీ చేయడంతోపాటు ప్రభుత్వ రుణాలను అందించి ఆర్థిక తోడ్పాటును అందించాలని కోరారు. తన ఎన్నికకు సహకరించిన అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

## పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి

### టిడివివి జిల్లా కార్యదర్శి సాంబయ్య

నల్లబెల్లి సెప్టెంబర్ 23 ప్రభాతవార్త



గత ఐదు నెలలుగా పెండింగ్ లో ఉన్న మల్టీపర్పస్ వర్కర్లకు సంబంధించిన జీతాలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్కు స్థానిక పోస్ట్ ఆఫీస్ ద్వారా లేఖ పంపినట్లు తెలంగాణ దళిత విద్యావంతులవేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ. నిత్యం పారిశుద్ధ కార్యక్రమాలు చేపట్టి ప్రజల ఆరోగ్యాలను కాపాడుతున్న గ్రామపంచాయతీలో పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్ల జీతాలు రాక దుర్భర జీవితాన్ని అనుభవిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ జాతీయ పండుగ అయినా బతుకమ్మ దసరా పండుగకు సైతం మల్టీ పర్పస్ వర్కర్లు ఇబ్బందులను ఎదుర్కొంటూ వారి జీవితాలను జీతం కోసం ఎదురు చూస్తూ బిక్కుబిక్కుమంటున్న పరిస్థితి నెలకొందని ఆయన విచారం వ్యక్తం చేశారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించి మల్టీపర్పస్ వర్కర్లకు పెండింగ్లో ఉన్న వేతనాలు తో పాటు ప్రతి నెల క్రమం తప్పకుండా జీతాలను చెల్లించి ఆ కుటుంబాలను కాపాడాలని కోరుతూ జిల్లా కలెక్టర్ సత్య శారదకు స్థానిక పోస్ట్ ఆఫీస్ ద్వారా లేక పంపించినట్లు ఆయన పేర్కొన్నారు. వీరి వెంట లంబాడ హక్కుల పోరాట సమితి మండల నాయకులు గుగులోతు రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కోసం రైతుల పడిగాపులు

చెన్నారావుపేట, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త



కేంద్రాల వద్ద యూరియా కోసం జల్లి గ్రామంలో యూరియా దొరకడం లేదని గ్రామంలో యూరియా కోసం నిద్రాహారాలు మాని రైతులు రాత్రి 2 గంటల నుంచి టోకెన్ల కోసం పడి కాపులు కాసిన రైతులు రైతులకు ఇలాంటి ఇబ్బందులు రాకుండా ప్రతి రైతుకు సరిపడా యూరియా ఇవ్వాలని రైతులు వేడుకుంటున్నారు. అలాగే ఇతర గ్రామాల నుంచి వచ్చిన రైతులు యూరియా కోసం రాత్రి నుండి వేచి చూసి వేరే గ్రామాలకు ఇవ్వరని చెప్పేసరికి బాధపడుకుంటూ చేతికొచ్చిన పంట అందక ఇదేమి రైతులకు ఎప్పుడు రాణి ఇబ్బందులు వస్తున్నాయని బాధపడుకుంటూ వెనుదిరిగి వెళ్లిపోయారు. అలాగే సొసైటీ ఆగ్రోస్ ఉన్న గ్రామాలు కాకుండా మా గ్రామాలకు కూడా ఎప్పుడు వస్తుందో రాదో ఎవరికి తెలియదు ఇలాంటి ఇబ్బందులు రైతులకు రావద్దు ఇప్పుడైనా ప్రతి గ్రామానికి సరిపోయే యూరియా పంపిణీ చేసి రైతులకు ఇబ్బందులు రాకుండా చూడాలని ఆగ్రోస్ సొసైటీ కాకుండా చుట్టుపక్కల ఉన్న గ్రామాల రైతులు ఇబ్బంది పడుతున్నారు కావున అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని ప్రతి గ్రామానికి సరిపోను యూరియా ఇవ్వాలని రైతుల తరపు బిఆర్ఎస్ యువ నాయకుడు కొర్ర మోహన్ డిమాండ్ చేశారు.

## పేకాట ఆడితే చట్టపరమైన చర్యలు

దుగ్గొండి, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త

పేకాట ఆడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్థానిక ఎస్ఐ రావుల రణధీర్రెడ్డి అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రేకంపల్లి గ్రామ శివారులో సోమవారం ఏడుగురు వ్యక్తులు రమేష్, రాజు, ప్రవీన్, రాజయ్య, రాజు, స్వామి, మురళి కలిసి అధిక డబ్బులు సంపాదించాలని దురాషతో పేకాట ఆడుతున్న క్రమంలో పోలీసులు పెట్రోలింగ్ చేస్తున్న క్రమంలో దొరికారన్నారు. నగదు 17580 రూపాయలు ఒక బైక్, ఆరు సెల్ఫోన్లు, పేకాట ఆటముక్కలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ను సద్వినియోగం చేసుకోవాలి

గార్ల, సెప్టెంబర్23, ప్రభాతవార్త:



ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని ప్రభుత్వ వైద్యాధికారుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ వైద్య కార్యక్రమాన్ని మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ శివకుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని ముల్కనూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ముల్కనూరు, పుల్లూరు, లింగ్యతండా, తిర్లాపురం, కోట్యనాయక్తండా, గండితండ, శేరిపురం, మర్రిగూడెం తదితర గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించారు. మహిళలకు షుగర్, బిపి, క్యాన్సర్ వంటి పరీక్షలు నిర్వహించి అవగాహన కల్పించారు. స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ ప్రోగ్రాం మహిళల పాలిట ఆరోగ్య సంజీవని అన్నారు. వైద్యులు డాక్టర్ నవీన్కుమార్, సాయి లక్ష్మి, శ్రీ దివ్య, సూపర్వైజర్లు ఇస్మాయిల్ బేగ్, విజయలక్ష్మి, వెంకటేశ్వరరావు, ఏఎన్ఎంలు, సెకండ్ ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## గాయత్రీ దేవి అవతారంలో దర్శనమిచ్చిన దుర్గామాత

భూపాలపల్లి, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త



భూపాలపల్లి మంజూరు నగర్ నందు వేంచేసి ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న దేవిశరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రెండవ రోజు దుర్గామాత అమ్మవారు శ్రీ గాయత్రీ అమ్మవారి అవతారమెత్తి భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అమ్మవారికి అభిషేకం,అర్చన మరియు చండీ పారాయణం కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, ఆలయ ధర్మకర్తలు గండ్ర వెంకట రమణా రెడ్డి జ్యోతి కుటుంబ సమేతంగా ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే.

చిట్యాల, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:



టేకుమట్ల మండలం అంకుషాపూర్ గ్రామానికి చెందిన సాదా ఓదెలు ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మండల కేంద్రంలోని సివిల్ ఆసుపత్రికి వెళ్లి ఓదెలు కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట చిట్యాల, టేకుమట్ల మండలాల అధ్యక్షులు గూట్ల తిరుపతి, కోటగిరి సతీష్, నాయకులు తోట గట్టయ్య, రాజమౌళి, గద్దం కొమురయ్య, గంగాధరి రవీందర్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## గండే సిద్ధార్థ కుటుంబానికి చెక్ అందజేత

భూపాలపల్లి, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త



భూపాలపల్లి ఏరియాలోని కేటీకే 1 ఇంక్లైన్ యందు ట్రామర్ గ పని చేసి, ఆకస్మిక మరణం చెందిన గండే సిద్ధార్థ కుటుంబానికి రెండు లక్షల ఇరువై మూడు వేళా రూపాయల చెక్ సిద్ధార్థ కుటుంబానికి అందచేయడం జరిగింది. గని మేనేజర్ తిరుపతి , సంక్షేమా అధికారి కిషోర్ , మరియు ఐ ఎన్ టి యు సి, ఏఐటీయూసీ యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో ఈ చెక్ సిద్ధార్థ భార్యా జ్యోతికి అందచేయడం జరిగింది.సింగరేణిలో ఎక్కడ లేని విధంగా మన కేటీకే 1 ఇంక్లైన్ గని ఆదర్శ గనిగ నిలవడం గమనార్హం. తోటి కార్మికుడు అకాల మరణం చెందితే వారి కుటుంబానికి అండగా ఉండడానికి తక్షణ సహాయం కింద ,మన కేటీకే 1 ఇంక్లైన్ కార్మికులు తమ ఒక నెల వేతనం నుండి రెండు వందల రూపాయలు ఇవ్వడానికి ముందుకు రావడం ,ఇది సింగరేణి చరిత్రలోనే ఎక్కడలేని విధంగా మనం చేసుకున్నాం . ఈ కార్యక్రమానికి సహకరించిన మేనేజర్, సంక్షేమా అధికారి ,యూనియన్ నాయకులకు , తోటి కార్మికులకు కృతజ్ఞతలు తెలిపారు.

## కంపెనీ స్థాయి పోటీలను ప్రారంభించిన జిఎం

భూపాలపల్లి, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త

డబ్ల్యూపిఎస్ అండ్ జి ఎ (వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్) అసోసియేషన్ ఆధ్వర్యం లో భూపాలపల్లి ఏరియా లో సింగరేణి కంపెనీ స్థాయి బాడీబిల్డింగ్, వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్ పోటీలను మంగళవారం సింగరేణి కృష్ణ కాలనీ మినీ ఫంక్షన్ హాల్ లో ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. జిఎం మాట్లాడుతూ డబ్ల్యూపిఎస్ అండ్ జి ఎ క్రీడలు సింగరేణి సంస్థలో ప్రతి ఒక్కరిలో ఒక సెలబ్రేషన్ లాగా నిలుస్తాయన్నారు . క్రీడలు మనందరిలో మానసిక ఉల్లాసం, సానుకూలతను నింపుతాయన్నారు . మంచి ఆరోగ్యం, క్రమశిక్షణ, టీమ్ వర్క్ ను వికసింపజేస్తాయని . నేటి ఆధునిక జీవన విధానంలో వర్క్ లైఫ్ బ్యాలెన్స్ కోసం క్రీడల పాత్ర మరింత ప్రాధాన్యతను సంతరించుకుంది. మహిళ ఉద్యోగులు క్రీడల్లో రాణించాలని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. సింగరేణి చరిత్రలో తొలిసారిగా మైనింగ్, ఎలక్ట్రికల్ అండ్ మెకానికల్ విభాగాల్లో గణనీయంగా మహిళా ఆఫీసర్లు నియమితులయ్యారు. వీరు పురుషులతో సమానంగా భూగర్భ గనుల్లో పనులు నిర్వహిస్తున్నారు. సింగరేణిలో మహిళా రెస్క్యూ టీమ్స్ కూడా ఏర్పాటు అయ్యాయి. ఈ అవకాశాలతో మహిళలు సింగరేణి లో అన్ని రంగాల్లో, ముఖ్యంగా క్రీడలలో, స్ఫూర్తిగా ముందుకు రావాలని సూచించారు. మహిళల పాత్రను మరింత ప్రోత్సహిస్తూ, మహిళా ఉద్యోగులు క్రీడల్లో విజయం సాధించాలని చెప్పారు. త్వరలో జరిగే కోల్ ఇండియా క్రీడా పోటీలలో సింగరేణి ని ముందు వరుసలో నిలబెట్టాలని, ఆత్మవిశ్వాసంతో పతకాలను గెలుచుకు రావాలని కోరారు .సింగరేణి సంస్థలో ప్రతి ఏడాది లాగే ఈ క్రీడలను నిర్వహించడం ఆనందకరం. ఉద్యోగులు చెడు వ్యసనాలకు దూరంగా వుండి, క్రీడలు రోజు వారి మన కార్యకలాపాలలో భాగం చేసుకోవాలని సూచించారు.మనం ఆరోగ్యంగా, ఉల్లాసంగా ఉండేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. క్రీడలను విజయవంతంగా నిర్వహిస్తున్న న్యాయనిర్ణేతలకు , నిర్వాహకులకు, పాల్గొనే ఉద్యోగులకు, అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీఎం ఓ ఏ ఏ భూపాలపల్లి ఏరియా అధ్యక్షులు యం డి. నజీర్, ఏఐటీయూసీ భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్ , ఐఎన్టియుసి భూపాలపల్లి ఉపాధ్యక్షులు బెతెల్లి మధుకర్ రెడ్డి, క్రీడల గౌరవ కార్యదర్శి శ్రావణ్ కుమార్, న్యాయ నిర్ణేతలు గా ఏసప్ప , మహమ్మద్ ఇంతియాజ్, మల్లేష్ యాదవ్, ఎం హనుమంత్ రాజ్ (హైదరాబాద్), స్పోర్ట్స్ సూపర్వైజర్స్ జాన్ వెస్లీ (మణుగూరు), అశోక్ (శ్రీరాంపూర్), నరేందర్ రెడ్డి (రామగుండం2 ), హెచ్. రమేష్ (రామగుండం1 ) ,పర్స శ్రీనివాస్ (భూపాలపల్లి) స్పోర్ట్స్ కోఆర్డినేటర్ పాక దేవయ్య, తదితర క్రీడాకారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



# లంబాడాల ఎస్టీ హోదాను రద్దు చేయాలి..

**ఆదివాసీ తెగల చైర్మన్ చుంచు రామకృష్ణ..**
**హలో ఆదివాసీ..చలో భద్రాచలం**
**సెప్టెంబర్ 28 భద్రాచలంలో**
**భారీ బహిరంగ సభ**



**వెంకటాపురం, ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్రం లో లంబాడాల దోపిడీ కారణంగా 9 ఆదివాసీ తెగల ఆస్తిత్వం ప్రమాదంలో పడిందని ఆది వాసీ తెగల రాష్ట్ర చైర్మన్ చుంచు రామకృష్ణ ఆరోపించారు. ధర్మ యుద్ధం లో భాగంగా రాష్ట్రం లోని ఆదివాసీ తెగలను చైతన్యం చేయడానికి ఈనెల 22 న తెలంగాణ చతిస్గడ్ రాష్ట్రాల సరిహద్దు లో ఉన్న బీరమయ్య గుట్ట వద్ద జన చైతన్య జోడా యాత్ర చుంచు రామకృష్ణ ప్రారం భించాడు. యాత్రలో భాగంగా మంగళవారం వెంకటాపురం మండల కేంద్రంలో ఉన్న కొమరం భీమ్ విగ్రహానికి చుంచు రామకృష్ణ పూలమాల వేశారు. అనంతరం ఆయన కొమరం భీమ్ విగ్రహం దగ్గర పాత్రి కేయుల సమావేశం మాట్లాడారు. 9 ఆదివాసీ తెగల రాష్ట్ర చైర్మన్ చుంచు రామకృష్ణ మాట్లాడుతూ రాజ్యాంగం లోని 243 ఆర్టికల్ సవరణ జరగకుండా ఒక కులాన్ని ఎస్టీ జాబితాలో ఎలా కలుపుతారని అన్నారు. రాజ్యాంగ బద్దత లేని లంబాడాల ఎస్టీ హోదాను రద్దు చేయాలనీ కోరుతూ జన చైతన్య యాత్రను షెడ్యూల్ ఏరియాలో ప్రారంభించినట్టు ఆయన మీడియా కు తెలిపారు. ఐదు దశాబ్దాలు గా ఆదిమ తెగలకు చెందాల్సి న రాజ్యాంగ ఫలాలను లంబాడాలు కాజేస్తూ ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు సుప్రీం కోర్టు లో లంబాడా లు ఎస్టీ లు కాదు అని కేసు వేసినట్టు వివరించారు.1976 వరకు బీసీ (ఏ) లో ఉన్న లంబాడాలు సోయి లేని సోయం బాబురావు, తెలివిలేని తెల్లం వెంకట్రావు అని చిల్లర వ్యాఖ్యలు చేస్తే ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. జీ ఓ ల ద్వారా ఎక్కడ కులాల జాబితాలో కలపడం, తీసి వేయడం చేస్తే చెల్లదని పేర్కొన్నారు. మహారాష్ట్ర లో బీసీ లు గా, చత్తీఘడ్ లో ఎస్సి లు గా వివిధ రాష్ట్రాల్లో వివిధ హోదాలో ఉన్న లంబాడాలు తెలంగాణాలో ఎస్టీ లు ఎలా అవుతారని లంబాడాలను ప్రశ్నించారు. దేశ సర్వోన్నత న్యాయ స్థానం పైన ఆదివాసీలకు పరిపూర్ణ మైన నమ్మకం ఉంద న్నారు. జనాభా దమాషా ప్రకారం పాలకులు నిర్ణయాలు ఉండవని ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ దేశ ముల వాసుల కు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అండగా ఉండాలని ఆయన కోరినారు. లంబాడాల ఎస్టీ హోదాను రద్దు చేయాలనీ ఈనెల 28 న భద్రాచలం లో జరిగే జరిగే భారీ బహిరంగ సభకు ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న ఆదివాసీలు లక్షలాది గా స్వచ్చందంగా తరలి రావాలని పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 27 వరకు ఈ యాత్ర కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి, ఏ ఎన్ ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసం నాగరాజు, ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు బట్ట వెంకటేశ్వర్లు, ఆట రాష్ట్ర నాయకులు పసుల సూర్యనారాయణ, ఏ ఎన్ ఎస్ జిల్లా అధ్యక్షులు కుంజ మహేష్, మోడెం నాగరాజు, గొంది శేషగిరిరావు, వాసం లక్షమయ్య, చేలే రాజేష్ పాల్గొన్నారు..

## సీఎం పర్యటన విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు.

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** మేడారం మహా జాతర అభివృద్ధి పనులు, మాస్టర్ ప్లాన్,సమ్మక్క సారక్కల గద్దెల అభివృద్ధి, ప్రాంగణ



పునర్నిర్మాణం నమూనాలకు విడుదల కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ములుగు జిల్లా పర్యటన విజయవంతం చేసిన ప్రజా ప్రతినిధులు, అధికారులు,అనధికారులకు,పాత్రికేయులకు జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. మంగళవారం ఒక ప్రకటనలో ధన్యవాదాలు తెలిపారు. రానున్న మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతర సందర్భంగా చేపట్టనున్న అన్ని పనులను పూర్తి చేయుటకు ఇదే విధంగా సహకారం అందించి జాతర విజయవంతం చేయడానికి కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు.

## ప్రతిపక్ష నాయకులను అక్రమ అరెస్టులు చేయడమేనా రేవంత్ రెడ్డి ప్రజా పాలనా?

**ములుగు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :** అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు పంట నష్టం ఇవ్వకుండా, మేడారం జాతర సందర్భంగా 2000 ఎకరాల్లో రైతులు పంట నష్టపోతున్న వారికి పరిహారం ప్రకటించకుండా, మేడారానికి జాతీయ హోదా తీసుకొస్తా అని చెప్పిన హామీని నిలబెట్టుకోకుండా, యూనివర్సిటీ పనులను ప్రారంభించకుండా ఏ మొహం పెట్టుకొని మేడారం పర్యటనకు వస్తున్నారో ముఖ్యమంత్రి ములుగు జిల్లా ప్రజలకు తెలపాలని కోగిల మహేష్ డిమాండ్ చేశారు. ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేస్తే వారి ఆత్మ ధైర్యం దెబ్బతినదని ఏది ఏమైనా ప్రజల తరఫున పోరాటం చేస్తామని వారు తెలిపారు.అభద్రతాభావంతోటే రేవంత్ రెడ్డి పర్యటనకు ముందు ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేస్తున్నారని నిజంగా ములుగు జిల్లా పై ప్రేమ ఉంటే ఇచ్చిన హామీల నిలబెట్టుకుని వనదేవతల సాక్షిగా ములుగు జిల్లా ప్రజలకు క్షమాపణ చెప్పి వెళ్లాలని కోగిల మహేష్ డిమాండ్ చేశారు.ముందస్తు అరెస్టు అయిన వారిలో ములుగు మాజీ ఎంపిటిసి గొర్రె సమ్మయ్య, సర్పంచుల ఫోరం ములుగు జిల్లా అధ్యక్షులు పాప, ముద్దునూరు తండా మాజీ సర్పంచ్ తిరుపతి, జాకారం మాజీ సర్పంచ్ దాసరి రమేష్, ఇంచర్ల మాజీ సర్పంచ్ రాజయ్య ఉన్నారు.



## రవికుమార్ ను పరామర్శించిన గోవింద నాయక్

**ములుగు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :**



మచ్చాపూర్ దగ్గర అను కోకుండా యాక్సిడెంట్ అయిన జాటోత్ రవికుమార్ ను హనుమ కొండ సంకీర్తన హాస్పిటల్ లో కోమలో ఉన్న రవికుమార్ ను జాయిన్ చేయడం జరిగింది. వారిని ఈరోజు హనుమకొండ హాస్పి టల్ కి వెళ్లి మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ పరామర్శించారు. వారి కుటుంబాన్ని ప్రగాఢ సానుభూతి తెలియపరచి ధైర్యం చెప్పడం జరిగింది.ఎరువుల దుకాణం దగ్గరికి వెళ్లి యూరియా కొందామని పోయిక్రమంలో ఈ యాక్సిడెంట్ జరిగింది. చిందిస్తున్నాము రాష్ట్ర ప్రభుత్వం రైతులకు యూరియా కొరత బాగా ఈసారి యూరియా దొరకక సతమతం అవుతున్న రైతులను వెంటనే యూరియా లభించేటట్టుగా చూడవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం మీద ఉంది. అట్లా ఇప్పటికి ఇద్దరు ముగ్గురు చనిపోవడం జరిగింది. యూరియా తీసుకోవడానికి పోయి యాక్సిడెంట్ అయి చనిపోవడం జరిగింది. నా సూచన ఒకటి రాష్ట్ర ప్రభుత్వం లో యూరియా కొరత రైతులకు యూరియా కొరత లేకుండా చేయవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం ఉంది అని ఆ యూరియా కొరతం లేకుండా చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం పూనుకోవాలని కోరుకుంటున్నానని తెలిపారు.

# ములుగు వార్త

## మాజీ సర్పంచులను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం



**ములుగు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :** సమ్మక్క సారలమ్మ తల్లుల దర్శనం చేసుకోవడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మేడారం వస్తున్న సందర్భంగా గ్రామ పంచాయతీల బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేయడంతో పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్యగా భావిస్తున్నామని ములుగు మండల అధ్యక్షుడు సాని కొమ్ము రమేష్ రెడ్డి ఆరోపించారు.గత రెండు సంవత్సరాల నుంచి గ్రామ పంచాయతీ లకు నిధులు చెల్లించడం లేదని, కాంగ్రెస్ మంత్రులను కలిసినా కూడా ప్రయోజనం లేకుండా పోయిందని పంచాయతీరాజ్ శాఖ మంత్రి కి నిధులు చెల్లించాలని వినతి పత్రం ఇచ్చిన కూడా ఇప్పటి వరకు గ్రామ పంచాయతీల పెండింగ్ బిల్లులు చెల్లించలేదని, మాజీ సర్పంచు లు మనోవేదనకు గురవుతున్నారని, అప్పులు పెరిగి పోతున్నాయని వారు నిరసన తెలియజేస్తే వాళ్లని ఈరోజు అరెస్టులు చేయడం బాధాకరమైన విషయమని తెలిపారు. సమ్మక్క సారలమ్మ తల్లులు పాలించిన జిల్లా ములుగు అని అలాంటి జిల్లాకు ఉద్యమాలు కొత్తవి కావని, తెలంగాణ ఉద్యమ సమయంలోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని తరిమి కొట్టిన రాయిని గూడెం సాక్షి గా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తరిమికొట్టే రోజులు వస్తాయని రమేష్ రెడ్డి హెచ్చరించారు. అరెస్టు అయిన వారిలో మాజీ సర్పంచ్ భూక్య పవన్ కుమార్, దాసరి రమేష్, జిల్లా యూత్ అధ్యక్షులు కోగిల మహేష్, మాజీ సర్పంచ్ మోరే రాజన్న, మాజీ ఎంపిటిసి గొర్రె సమ్మయ్య, కవ్వంపల్లి బాబు, మేకల సంజీవ్ లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుతోట చంద్రమోళి, గండి కుమార్, దొడ్డ వెంకటరెడ్డి, వాంకుడోత్ రాందాస్, బాలు, గొర్రె రఘుపతి, నునావత్ రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## కల్లు గీత కార్మికుల కు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఆమలు చేయాలి.

**ములుగు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :** 50 సంవత్సరాలు నిండిన ప్రతి కల్లుగీత కార్మికునికి ఎటువంటి చరిత్ర లేకుండా వృత్తి పెన్షన్ తక్షణమే ఇవ్వాలని ప్రతిజ్ఞ కార్మికునికి టు వీలర్ బైక్ ఇవ్వాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని కల్లుగీత కార్మిక సంఘం కార్యాలయంలో తాటి రాజశేఖర్ గౌడ్ అధ్యక్షతన ముఖ్య సమావేశం జరిగింది ఈ సమావేశానికి జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథి హాజరైతు హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు 20 నెలలు దాటిన అమలు చేయకపోవడం చాలా దుర్మార్గమైన చర్య అన్నారు. ముఖ్యమంత్రి తక్షణమే పెండింగ్ లో ఉన్న ఎక్సిబిసియాల సంబంధించిన 13 కోట్ల రూపాయలు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 560 జీవో ప్రకారం జీవో ప్రకారం ప్రతి సొసైటీకి పది ఎకరాల భూమి ఇవ్వాలని పెరిగిన ఎక్స్రేస్ జీవో తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కల్లుగీత కార్మికుల సమస్యలపై ముఖ్యమంత్రి గారు తక్షణమే చర్చించాలని శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. ఇప్పటికైనా గీత కార్మికులకు ఇచ్చిన హామీల అమలు చేయకపోతే పోరాటాలను వదులు దుర్గం చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెవేని రవి గౌడ్ జిల్లా కమిటీ సభ్యులు చిక్కా అశోక్ గౌడ్ కన్నయ్య గూడెం మండల ఉపాధ్యక్షులు తాటి లక్ష్యాలు గౌడ్, గుండెబోయిన శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# మేడారం అభివృద్ధికి సిఎంను కోరిన సీతక్క

సి ఎం ను కోరిన మంత్రి సీతక్క,
ఆదివాసీల సంప్రదాయాలకను
గునంగజాతరపనులుఉండాలె
నాజన్మదన్యమైందని ఉద్వేకంగ మాట్లాడిన సీతక్క,
స్పందించిన సి ఎం సీతక్క కోరి నట్లుగ
బాగస్వాములువాల్లనెసీతక్క ఎనలేనికృషికి
పలితం గా సి ఎం ఒప్పుకునె,,





**మేడారం ప్రభాతవార్త 23** మహజాతరకు మనుగడ బంగారు బాటలు పడుతున్నాయి, ఆదువాసీలను బాగసాములుగా చేస్తు పూజారులు, ఆదివాసీల సంప్రదాయం ప్రకారంగానె పనులు చేపట్టబ,తున్నారు. ఆసీయఖండంలో సెండొ కుంభ మేళగా పేరుపొందింది. ఇటువంటి సమ్మక్కఖి సారలమ్మ జాతరను అభివృద్ది చేయాలని శిశు సంక్షోమం, పంచాయితీరాజ్ శాఖల మంత్రి సీతక్క సి ఎం రేవంత్ రెడ్డిని కోరారు. మంగళవారం సి ఎం మేడారంలొ పర్యటించారు. సి ఎం కార్యక్రమం చివరిదశలో గద్దెల ముందు ఏరిపాటు చేసిన బహిరంగ సభలో సీతక్క ముందెగా మాట్లాడారు. మహజాతరను అభివృద్ధి చేసెందుకు రూ 150 కోట్లను మొదట కేటాయించారు. శాశ్వతపనులు చేట్టేందుకుట ఈనిధులు సరుపడవని కోరగా ఆనీధులను పెంచుతూ అధుకారులను ఆదేశించారు. పనులె చేపట్టాలని ఆదేశించినట్లు సీతక్కవిజ్ఞప్తిచేశారు. ఈభహిరంగ సభలో మట్లాడిన విషయలపై సి ఎం దృష్టిపెడుతు ఆదివాసులను భాగసాములను చేస్తున్నట్లుతెలిపారు మీపనులను మీరెచేయించుకోవాలని నిధులివ్వడం ప్రభుత్వ భాద్యత,, కర్తవ్యం అన్నారు. ..ఆదివాసీల సంప్ర దాయలకను గునంగ పనులు,,!!!!!!!!!!!! మేడారం జాతరపనులు ఆదివాసీల సంప్రదాయల అను గుణంగా పనులు ఆర్కీయలజి చేపిస్తారన్నారు. సీతక్క హర్షంవ్యక్తం చేస్తు ఎన్నొవందల ఏండ్లుగా కోయ దొరలు కాకతీయరాజులతొ కొట్లాడి హక్కులను సాదించారన్నారు. వాల్ల పోరాట పలితమె రబోయెతరలకు పండుగ జరుగు తుందన్నారు. ఒకప్పుడు చెట్టుకిందకొబ్బరికాయ కొట్టెది. ఇప్పుడు గద్దెమీదతల్లులకు కొబ్బరి,బెల్లం అప్పగిస్తున్నామన్నారు. ఎనిమిది వందల ఏండ్ల తర్వాత జాతరను పట్టించుకోని అభివృద్ధి చేస్తున్నారు. .. కేంద్రం నిధులివ్వకుండా చిన్నచూపు,,!!!!!!!!!!మేడారం ఆదివాసిల మహజాతర అభివృద్ధికి కేంద్రం నిధులివ్వకుండా వెనుకబాటు చేస్తుందన్నారు. కేంద్రప్రభుత్వం నిర్లక్షం కారణంగా ఈవిధంగా ప్రగతిలేదన్నారు జాతీయపండగ్గా ప్రకటించాలని డిమాండ్ చేశారు. మేడారం రూపురేఖలు మార్చెందుకు సి ఎం మరొక ముందడుగు వేయాలని వేడుకున్నారు. ఇకనుంచి మహజాతర పనులు చేపట్టి తొందరలో 3 నెలలో పూర్తిచేసి శభాష్ అనిపించుకుంటె అదే సంతోషంగక తానుభాస్తున్నట్లు సి ఎం తెలపడం ఎంతో సంతొషంగా ఉందనిసీతక్క అన్నారు. తానుపడిన కష్టానికి సమ్మక్క సారలమ్మ దేవతలు తన కోరిన కోర్కెను తీర్చినారన్నారు. ఆ తల్లుల రుణాన్ని వచ్చేజాతర కనుల పండుగ్గా నిర్వ హించాలని సి ఎం నుకోరుతున్నట్లు తెలిపారు. అంతె కాకుండా, ప్రభుత్వం, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నంప్రభాకర్, కొండాసురేఖ, డిప్యూటి సి ఎం ,, ఆయాశాఖల అదికారులు, పూజారులు, ప్రజలు సహ కరించాలని పేరుపేరున విజ్ఞప్తిచేశారు. ఈకార్య క్రమంలొ కలెక్టర్ దివాకర్ టి ఎస్ ,ఎస్పి శబరీష్, డి ఎస్పిలు రవీందర్,శివం ఉపాద్యాయ,పస్రా సి ఐ దయాకర్ ,తాడ్వాయి ,పస్రా,ఏటురునాగారం, ఎస్సైలు అదనపు కలెక్టర్ ,పంచాయితీ శాఖ కలెక్టర్ తహశీల్దార్ ,డి పి అర్ ఓ,కాంగ్రేసుపార్టి నాయకులు, పూజారులు, ఎండొమెంట్ ఈ వొ తదితరులు వందాలాదిమంది మహిళలు, యువకులు సభకుహజరయ్యారు.

## జనం మెచ్చిన నేతకు జనం నీరాజనాలు,,!!

సి ఎం తొ పాటుమంత్రులకు పూజారెలు సన్మాణం,,
పూజారులతొ సమావేశం సవ్యంగక సాగెను,,
అలుపులేని సి ఎం ప్రసంగానికి జనం చప్పట్లు,,



**మేడారం ప్రభాతవార్త 24** జనం మెచ్చిన నేత అయిన సి ఎం రేవంత్ రెడ్డికి మహిళలు, యువకులు పలుగ్రామాల ప్రజలు నీరాజనాలు పలికారు, మేడారాన్ని మంగళవారం సి ఎం వస్తున్నారని తెలవడంతో జిల్లాలోని పలుగ్రామాల నుంచి ఊహించని విధంగా తరలివచ్చారు. ములుగుజిల్లాలోని తొమ్మిదిమండలాలకు చెందిన ప్రజలు ఇసుకవేస్తె రాలనివిధంగా తరలివచ్చారు. ఈజిల్లా నుంచియె కాకుండా పరకాల నుంచి కూడా వాహనాలలో బస్సుల్లోవచ్చారు. ప్రభుత్వం కల్పించిన ఉచితబస్సులొ మేడారానికి చేరుకున్నారు. జాతర ప్రాంగణంలోని చిలకలగుట్టరోడ్డు, ఐ టి డి ఏ క్యాంపుకార్యాలయం దారి మేడారం ఊరిలోకి వెల్లెరోడ్డు మహిళలతొ కిటకిటలాడింది. పోలీసులు భద్రతాచర్యలు చేపట్టారు. సి ఎం గద్దెల ప్రాంగణం లొ నిర్వహించిన సమావేశం పూర్తయె దాక ఓపికతొ కూర్చున్నారు. ..పూజారులతొ ప్రత్యేక సమా వేశం,,!!!!!!!!!!!మేడారంలోని గద్దెల వెనుకవైపున ఎండొమెంట్ అధికారులు ఏర్పాటు చేసినగూడారంలొ సి ఎం ,మంత్రులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. దీనిలొ పూజారులు అభిప్రాయాలను అడిగితెల్సుకున్నారు గతంలొ ఎన్నోవిధాలుగా ప్రభుత్వాల దృష్టికి అభివృద్దిని తీసుకొచ్చామన్నారు. పూజారుల సంఘం అద్యక్షుడు జగ్గారావు పలు అంశాలను వెల్లడించారు. కానిగతపాలకులు పట్టించుకోలేదు ఇప్పుడుమీరైన పట్టించుకోవాలన్నారు. మీ అభిప్రాయలకు అనుగునంగా పనులు చేస్తారని సి ఎం రేవంత్ రెడ్డి ఒప్పుకోవడంతో పూజారులు సంతోషం వ్యక్తంచేశారు. మంత్రులుకూడ సంతోషం వ్యక్తంచేయడం ఎంతొ ఆహల్లాదంగా ఆప్రాంగణం మారింది. ..సి ఎం,,తో పాటు మంత్రులకు పూజారు లు సన్మానం,,!!!!!!!!!!!మేడారంలొ జరిగిన సి ఎం రేవంత్ రెడ్డి సమావేశంలొ పూజారులు సన్మానకార్యక్రమాన్ని నిర్వహించారు. సి ఎం తోపాటు మంత్రులు ,ఎమ్మెల్యేలు, ప్రభుత్వప్రత్యేక సలహదారు వేంనరేందర్ రెడ్డి, పొంగులేటి, కొండాసురేఖ, సీతక్క, భద్రాచలం ఎమ్యెల్యె పాయం, పూజా రులు శాలువాలతొ సన్మానించారు. దేవతాప్రసాదాలను, సమర్పించారు. పూజారులు జగ్గారావు, చంద్రపాల్ రావు, మునెందర్ ,కొక్కెరకృష్ణ, కొక్కర రమేష్ ,వసంతరావు, సురేందర్, గోవర్దన్ ,కాకవెంకటేశ్వర్లు,,కాకసారయ్య తదితరులు

## మంగపేట మండలంలోని 23గ్రామ పంచాయతీ లను షెడ్యూల్డ్ ట్రైబల్ గ్రామాలుగా పరిగణించవద్దు.

సుప్రీం కోర్టు.

**మంగపేట సెప్టెంబర్23, ప్రభాతవార్త.** సుప్రీంకోర్టులో ములుగు జిల్లా మంగపేట మండల గ్రామాల కేసు విచారణను మంగళవారం వాదనలు విని తీర్పు ఇచ్చారు.ములుగు మండలంలోని 23 గ్రామాలను షెడ్యూల్ ట్రైబల్ గ్రామాలుగా పరిగణించొద్దంటూ సుప్రీం కోర్ట్ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. కేసు విచారణ జరిపిన జస్టిస్ మహేశ్వరి ధర్మాసనం మంగపేట లోని 23 గ్రామాలను షెడ్యూల్ ట్రైబ్ గ్రామాలుగా పరిగణించవద్దంటూ సుప్రీం కోర్టులో ఎస్ఎల్పీ ఆ గ్రామాలను ట్రైబల్ గ్రామాలుగాగతంలో హైకోర్ట్ ఇచ్చిన ఉత్తర్వులను సుప్రీం కోర్టులో సవాలు చేసిన పరమాత్మ,, పూజారి సమ్మయ్యలు,1950 లో రాష్ట్రపతి ఇచ్చిన షెడ్యూల్ ట్రైబ్ ఆర్డర్ లో మంగపేట మండలంలోని 23 గ్రామాలు లేవని 2013 లో హైకోర్టులో ఛాలెంజ్ చేశారు. నిజాం ఆర్డర్ ఆధారంగా ట్రైబల్ గ్రామాలుగా పరిగణించాలని ఆర్డర్ ఇచ్చిన హైకోర్టు తీర్పుదాంతో సుప్రీం కోర్టును ఆశ్రయించిన నాన్ ట్రైబల్స్ 1950 లో ప్రెసిడెంట్ ఇచ్చిన ఆర్డర్ లో మంగపేట లోని 23 గ్రామాలు లేవు అని వాదనలు వినిపించిన సీనియర్ అడ్వకేట్ విష్ణువర్ధన్ రెడ్డి. దీనితో ఈ సారి స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. 2011 నుండి మంగపేట మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగలేదు.



# ఏటూర్‌నాగారం వార్త

## గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి

ములుగు సిడిపిఓ శిరీ ఘనంగా పోషణ మాసం కార్యక్రమం



**ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):** గర్భిణీ స్త్రీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని ములుగు సిడిపిఓ శిరీష అన్నారు. మండలంలోని నర్సాపూర్ సెక్టార్ అడవిరంగాపూర్ అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం ఐసిడిఎస్ నర్సాపూర్ సెక్టార్ పరిధిలో ఉన్న అంగన్ వాడీ టీచర్ల ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ ములుగు సిడిపిఓ శిరీష హాజరై మాట్లా డుతూ.. స్త్రీ శిశు, వృద్ధుల సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పోషణమాసం సందర్భంగా పౌష్టికాహారం తీసుకోవడం వల్ల కలిగే ఉపయోగాల గురించి వివరించాలని అన్నారు. ఐసిడిఎస్ లాభోక్తులకు అంగన్వాడీ కేంద్రాల్లో ప్రతి రోజూ ప్రభుత్వం ఆరోగ్య లక్షి ్మ ద్వారా అందిస్తున్న పౌష్టికాహారం అందించడం జరుగుతుందని, ఆరోగ్య లక్షి ్మ ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని లాభోక్తులు తప్పనిసరిగా తీసుకోవాలని



కోరారు. పౌష్ఠికాహారం ఉత్పత్తులపై అవగాహన కల్పించారు. అదేవిధంగా స్థానికంగా ఉన్న ఆహార పదార్థాలతో పౌష్టికాహారాన్ని తయారు చేసుకోవాలని గర్భిణీ స్త్రీలు, తల్లులకు సూచించారు. ఈ సందర్భంగా పోషణ మాసం కార్యక్రమం సందర్భంగా అంగన్వాడీ టీచర్లు తయారు చేసిన ఆహార పదార్థాలను ప్రదర్శించారు. ఇవి అక్కడున్న అందరినీ ఆకట్టుకున్నాయి.అనంతరం ఈ పోషణ మాసంలో భాగంగా సామ్రాన్ పిల్లలను కూడా గుర్తించి వారికి సరైన పోషకాహారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ సెక్టార్ సూపర్ వైజర్ కళావతి, ములుగు డీసీ మమత ములుగు బ్లాక్ కోఆర్డినేటర్ వెంకటరాజు, స్టేట్ ఈక్వాలిటీ నాగేశ్వరరావు, అంగన్వాడీ టీచర్లు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, కిషోర బాలికలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## జిఎస్టిలో తగ్గుదల అనేది కొసరు మాత్రమే

తయారీ రేట్లను తగ్గిస్తేనే ప్రజలకు మేలు సిపిఐ



**ములుగు, సెప్టెంబర్ 23,ప్రభాతవార్త :** జీఎస్టీ లో పన్నులను తగ్గించడం ద్వారా కలిగే ఉపసమనం కంటే ,ఉత్పత్తి దారులు తయారు చేసే వస్తువుల ధరలు తగ్గిస్తేనే వినియోగ దారులకు న్యాయం జరుగుతుంది. అని సిపిఐ పార్టీ జిల్లా సహయ కార్యదర్శి జంపాల రవీందర్ ప్రకటన ద్వారా పాలకులను కోరారు. కేంద్రంలో ఉన్న ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రజలకు మేలు చేయాలనుకుంటే ఉత్పత్తి దారులు సంపాదిస్తున్న లాభాలను కట్టడి చేసి ఉత్పత్తి ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు.

## వాయు ఆహార కలుషితాలకు ఆయుర్వేద వైద్యమే చక్కటి పరిష్కారం

**ఆయుష్ ప్రాంతీయ ఉప సంచాలకులు డాక్టర్ ప్రమీలాదేవి**

*సెప్టెంబర్ 23, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:ఆయుర్వేద వైద్య సేవలను అందరూ వినియోగించుకొని చక్కటి ఆరోగ్యాన్ని పొందాలని ఆయుష్ ప్రాంతీయ ఉప సంచాలకులు డాక్టర్ ప్రమీలాదేవి అన్నారు. సమ్మయ్యనగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో జాతీయ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం ఆయుష్ వైద్య విభాగం వారి సహకారంతో సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గోపాలపురం హనుమకొండ వారు ఏర్పాటుచేసిన ఉచిత ఆయుర్వేద వైద్య యోగా, ఆరోగ్య అవగాహన శిబిరానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ ప్రమీల మాట్లాడుతూ వాతావరణము, పరిసరాలు, ఆహార పదార్థాలు తీవ్రంగా కలుషితమైపోతున్న తరుణంలో ఆయుర్వేద వైద్యం ఎంతో ఉపయుక్తమని వారు అన్నారు. మానసిక ఒత్తిడులను అధిగమించడానికి యోగా ఎంతో ఉపకరిస్తుందని అన్నారు. గౌరవ అతిథి జిల్లావైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ ఆయుర్వేద వైద్యం రోగాలను నెమ్మదిగా శాశ్వతంగా నివారిస్తుందని అన్నారు. వయోవృద్ధులు, మహిళలు బస్తీవాసులకోసం సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గోపాలపురం వారు వైద్య శిబిరం ఏర్పాటుకోసం చేసిన కృషి అభినందనీమని అన్నారు. 56వ డివిజన్ కార్పోరేటర్ శిరంగి సునీల్ కుమార్ మాట్లాడుతూ గోపాలపురం ప్రాంతవాసులకోసం ఇలాంటి వైద్య ఆరోగ్య



అవగాహనాశిబిరాలు విస్తృతంగా ఏర్పాటుచేయాలని అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ జగదీశ్వరప్రసాద్ ధర్మసాగర్ మెడికల్ ఆఫీసర్ ప్రతిఒక్కరు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలో వివరించారు. తొలుత దన్వంతరీకి పూలమాలవేసి, జ్యోతి ప్రజ్వలనగావించిన ఇట్టి కార్యక్రమానికి సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు దామెరనర్సయ్యా (రిటైర్డ్ డి.ఎస్.పి.) అధ్యక్షతవహించగా కార్యక్రమంలో డాక్టర్ జాన్సన్, డాక్టర్ శోభారాణి, డాక్టర్ భాను ప్రకాష్, డాక్టర్ కొక్య, యోగాచార్యులు ప్రభు, క్యాంప్ ఇంచార్జీ జిల్లా ప్రోగ్రామ్ ఇంచార్జి డాక్టర్ మహేందార్ కుమార్ వైద్య సిబ్బంది, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి తేరాల యుగంధర్, కార్యవర్గ సభ్యులు, మార్క రవీందర్ గౌడ్, తాడూరి లక్ష్మినారాయణ, మరిపెళ్ళి రజని పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 234 మంది పాల్గొనగా తొలుత పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది అందరికీ బి.పి. రక్త పరీక్షలు నిర్వహించిచారు.

## యాసంగి వరి ధాన్యం బోనస్ డబ్బులు రైతుల ఖాతాలో జమ చేయకపోవడం సిగ్గుచేటు

*సెప్టెంబర్ 23, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

రైతాంగం గత యాసంగిలో ఆరుగాలం శ్రమించి పండించిన వరి ధాన్యానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన క్వింటాకు 500 రూపాయల బోనస్ నేటికీ రైతుల ఎకౌంట్లో జమ చేయకపోవడం అన్యాయమని తక్షణమే జమ చేయాలని అలాగే గత ఎన్నికల హామీ ప్రకారం కౌలు రైతులను గుర్తించి ప్రభుత్వ పథకాలను వర్తింపచేయాలని ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. మంగళవారం అఖిలభారత రైతు సమాఖ్య ఏఐకేఎఫ్ వరంగల్ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ ఇస్మాయిల్ అధ్యక్షతన వరంగల్ లోని ఓంకార్ భవన్ లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో 22 లక్షల మంది కౌలు రైతులు వ్యవసాయాన్ని నమ్ముకొని భూమి కౌలుకు తీసుకొని అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి పంటలు తీస్తున్నారని ఈ క్రమంలో పండిన పంట సరైన ధర రాక తెచ్చిన అప్పులు తీరక తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతూ ఆత్మహత్యలు సైతం చేసుకుంటున్నారని అలాంటి వాస్తవ సాగుదారులైన కౌలు రైతులను గుర్తించి ఆదుకుంటామని గత ఎన్నికల్లో రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ నేటికీ అమలు కాకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. అలాగే గత రబీ సీజన్లో రైతులు పండించిన సన్న రకం వరి ధాన్యానికి క్వింటాకు 500 రూపాయల బోనస్



ఇస్తామని రైతుల ఖాతాలో జమ చేస్తామని ఎంతో ఆర్భాటం చేసిన వరి ధాన్యం అమ్మి యాసంగి సీజన్ ముగిసి మూడు నెలలు దాటిన డబ్బులు జమ చేయకపోవడం ఎంతవరకు సమంజసమని అన్నారు. ప్రస్తుతం రైతాంగం సరిపడా యూరియా దొరకక తీవ్ర మనోవేదనకు గురవుతున్న సరైన విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించకపోవడం ఆందోళన కలిగిస్తుంది అన్నారు ఈ క్రమంలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని రైతులకు ఇబ్బంది కలిగించే విధానాలకు స్వస్తిపలకాలని డిమాండ్ చేస్తూ ఈనెల 25న కలెక్టర్ కార్యాలయాల వద్ద ఆందోళన చేపట్టాలని పిలుపునిచ్చారు. రాజకీయాల కతీతంగా రైతాంగం కనీస మద్దతు ధరల చట్టం కోసం, రుణ విముక్తి కై ఉద్యమించాలని కోరారు. ఈ సమావేశంలో ఏ ఐ కె ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుసుంబా బాబురావు, కోశాధికారి సింగతి మల్లికార్జున్, జిల్లా సహాయ కార్యదర్శి గోనే రామచందర్, జిల్లా నాయకులు బుడిమే సురేందర్, పేర బోయిన ఐలోని, గాజుల వెంకటయ్య, జనార్ధన్, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు ద్వారా అందించే స్కీములను ప్రైవేటు కంపెనీలకు ఇవ్వద్దు

**డిసీఎల్ ఆఫీసు ముందు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా**

*సెప్టెంబర్ 23, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:తెలంగాణ భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ వెల్ఫేర్ బోర్డు అమలు చేస్తున్న ప్రమాద మరణానికి రూ. 10 లక్షలు, సహజ మరణానికి రూ. రెండు లక్షలు, పెంచుతూ, శాశ్వత అంగవైకల్యం పాక్షిక అంగవైకల్యం ఈ 4 స్కీములను ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీల ద్వారా అమలు చేయాలని ప్రభుత్వం జీవో నెంబర్ 12 ను జూలై 22న ప్రభుత్వం విడుదల చేసింది. జీవో విడుదల చేసిన రెండు రోజులకే ప్రైవేట్ భీమా కంపెనీలైన క్రెడిట్ యాక్సిస్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీకి రూ 250 కోట్లు, ఎర్గో జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీకి రూ 94 కోట్ల రూపాయలు ట్రయిల్ బ్లేజర్ అనే బ్రోకర్స్ సంస్థ ద్వారా 346 కోట్లు ప్రైవేటు బీమా కంపెనీలకు అక్రమంగా బదిలీ చేశారు దీనిని ఖండిస్తూ, ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పచెప్పొద్దని, ప్రభుత్వం సంక్షేమ బోర్డుల ద్వారా నిర్వహణ చేపట్టాలని, డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా డి సి ఎల్ ఆఫీసుల ముందు పెద్దఎత్తున ధర్నాలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ పిలుపునివ్వడం జరిగింది. అందులో భాగంగా మంగళవారం హనుమకొండ వరంగల్ జిల్లాల డీసీఎల్ ఆఫీసు వద్ద సిఐటియు అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ యొక్క ధర్నాకి బి సి డబ్ల్యు సి వరంగల్ జిల్లా కార్యదర్శి ఆరూరి కుమారు అధ్యక్షత వహించగా, సిడబ్ల్యూఎఫ్ఐ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు టి. ఉప్పలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా టి. ఉప్పలయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని భావన మరియు ఇతర నిర్మాణ కార్మికులకు తీవ్ర ద్రోహానికి పాల్పడుతుందని విమర్శించారుకావు ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పిన నాలుగు స్కీం లకి సంబంధించిన జీవో నెంబర్ 12 ను వెంటనే రద్దు చేయాలని టి. ఉప్పలయ్య డిమాండ్ చేశారు. లేనట్లయితే, అక్టోబరు నవంబరు నెలలలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 25 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులను సమీకరించి, రాష్ట్ర ప్రభుత్వ విధానాలను కార్మికులలో ప్రజలలో ఎండగడతామని, రాబోయే గ్రామపంచాయతీ ఎంపీటీసీ జడ్పిటిసి మున్సిపల్ ఎన్నికలలో, ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడవలసి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యునైటెడ్ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు భానోత్ వెంకన్న, ఉపాధ్యక్షులు పుల్ల అశోకు, ఆలకుంట యాకయ్య రాధా, స్వప్న, సారంగపాణి, సుధాకర్ వరంగల్ జిల్లా అధ్యక్షులు కొమరయ్య , బ్రహ్మచారి ఉప్పలయ్య లు పాల్గొన్నారు.






## అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే సమాచారం ఇవ్వండి

*ధర్మసాగర్ సెప్టెంబర్ 23 (ప్రభాతవార్త)*

:ఇతర రాష్ట్రాలకు చెందిన నేరస్తులు ధర్మసాగర్ మండల పరిసర ప్రాంతాల్లో చురుగ్గా తిరుగుతున్నట్లు గుర్తించడమైనదని మండలంలోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ధర్మసాగర్ పోలీసులు తెలిపారు. మంగళవారం తగు సూచనలతో కూడిన ప్రకటనను మీడియా ముఖంగా విడుదల చేశారు. రాత్రివేళల్లో ఇళ్ల తలుపులు కిటికీలు బిగించి ఉంచాలని విలువైన వస్తువులను బహిరంగ ప్రదేశాల్లో నిరక్ష్యంగా వదిలిపెట్టరాదని కొత్తగా పరిచయం అయిన వ్యక్తులపై పూర్తిగా నమ్మకం ఉంచరాదని అనుమానాస్పద వ్యక్తులు వాహనాల కదలికలు గమనించినట్లయితే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని పొరుగువారితో పరస్పర సహకారం పెంచుకొని ఏవైనా అనుమానాస్పద విషయాలను ఒకరితో ఒకరు పంచుకోవాలనీ ధర్మసాగర్ పోలీసులు ప్రజల భద్రత కోసం నిరంతరం కృషి చేస్తున్నారనీ ఇంకా ప్రజలు సహకరిస్తేనే నేరాలను అరికట్టడం సాధ్యం అవుతుందనీ కాబట్టి అందరూ అప్రమత్తంగా ఉండి అనుమానాస్పద పరిస్థితులు గమనించిన వెంటనే 100కు డయల్ చేయడం కానీ సమీప పోలీస్ స్టేషన్‌కి కాల్ చేసి సమాచారం అందించడం కానీ చేయాలన్నారు. ప్రతి గ్రామంలో యువకులు 4 టీములుగా ఏర్పడి (ప్రతి టీమ్‌లో 6 గురు సభ్యులు)రాత్రి 10 గంటల నుంచి ఉదయం 4 గంటల వరకు గస్తీ తిరగాలనీ ఇది గ్రామ భద్రతకు చాలా అవసరమని అన్నారు. మన గ్రామాల రక్షణ మనందరి బాధ్యత అని అందరూ అప్రమత్తంగా ఉండి పోలీసులకు సహకరించాలనీ కోరారు.

## వన దేవతలను దర్శించుకున్న ఎమ్మెల్యే


*పరకాల సెప్టెంబర్ 23 (ప్రభాత వార్త)*



మేడారం వనదేవతలను పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి మంగళవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ కుంభమేళాగా పేరుగాంచిన మేడారం జాతర అభివృద్ధి, ఆలయ విస్తరణ, భక్తులకు మరింత సౌకర్యాలు కల్పించే దిశగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మేడారం పర్యటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రులు, ఉమ్మడి జిల్లా ఎంపీలు, ఎమ్మెల్యేలతో కలిసి పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం వనదేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## టి పి సి సి ఎస్సి సెల్ వైస్ చైర్మన్ గా డాక్టర్ మడికొండ శీను

*పరకాల సెప్టెంబర్ 23( ప్రభాత వార్త)*



పరకాల పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కుడు డాక్టర్ మడికొండ శ్రీను ను మంగళవారం టి పి సి సి ఎస్సీ విభాగం వైస్ చైర్మన్ గా నియమిస్తూ టిపిసిసి ఎస్సీ సెల్ చైర్మన్ నగరిగరి ప్రీతం ఉత్తర్వులు జారీ చేశారు. గత 1998 నుండి ఎన్ ఎస్ యు ఐ కార్యకర్తగా, యువజన నాయకునిగా పలు హోదాల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం చేస్తున్న కృషిని గుర్తించి అధిష్టా నం ఆదేశానుసారం ఈనియా మకం చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, టీపీసీసీ మాజీ ఉపాధ్యక్షుడు దొమ్మాటి సాంబయ్యలను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డాక్టర్ మడికొండశ్రీను మాట్లాడుతూ... రెండు దశాబ్దాలకు పైగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి చేసిన కృషి ని గుర్తించి నాకు టీపిసిసీ ఎస్సీ విభాగం వైస్ చైర్మన్ గా పార్టీ కోసం పని చేయడానికి అవకాశం కల్పించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షులు నాగరి ప్రీతం, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, టిపిసిసి మాజీ ఉపాధ్యక్షుడు దొమ్మాటి సాంబయ్య కి, పరకాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు కార్యకర్తలు అందరికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. నేటి నుంచి కాంగ్రెస్ పార్టీ బలో పేతం కోసం రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లో కి తీసుకెళ్లి రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం తీవ్రంగా శక్తికి మించి పని చేస్తానని అన్నారు.

వరంగల్ వార్త

# అన్నపూర్ణేశ్వరిగా శ్రీ భద్రకాళి

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

శ్రీ భద్రకాళి దేవస్థానంలో దేవిశరన్నవరాత్రులు రెండవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం గంటలు 0400లకు నిత్యాహ్నికం నిర్వర్తించిన పిమ్మట అర్చకులు అమ్మవారిని అన్నపూర్ణేశ్వరిగా అలంకరించారు. మంగళవారం అమ్మవారికి ఉదయం బ్రహ్మచారిణి, సాయంకాలం దేవజా దుర్గా క్రమాలలో పూజారాధనలు జరిపారు. ఉదయం మకర వాహన సేవ సాయంకాలం చంద్రప్రభ వాహన సేవ పై ఊరేగించారు. నవదుర్గా క్రమంలోని బ్రహ్మచారిణి దుర్గా క్రమంలో ఆరాధింపబడిన అమ్మవారు సాధకుల దృష్టిని శరీరంలోని స్వాధిష్టాన చక్రంమీద కేంద్రీకరింపజేసి సాధకుడిని విష్ణుమూర్తి యొక్క అనుగ్రహానికి పాత్రులను చేసి అధికారం, జ్ఞానం రెండింటిని ప్రసాదిస్తుంది. దేవజా దుర్గా ఈమె సమస్త దేవతా కోపసంభూత, సాధకుడిని బాధిస్తున్న అసూరీ శక్తులను దునిమి పారేస్తుంది. మకర వాహనం మీద అమ్మవారిని



గంగాభవానిగాను, చంద్రప్రభ వాహనం మీద అమ్మవారిని రాజరాజేశ్వరిగాను అలంకరించారు. మకర వాహనం మీద గంగాభవానిగా అమ్మవారిని దర్శించడం వల్ల జలగండాలు దూరమవుతాయి. చంద్రప్రభ వాహనం మీద రాజరాజేశ్వరిగా ఊరేగుతున్న అమ్మవారిని దర్శించడం వల్ల సాధకుడు చంచలత్వాన్నివీడి మనస్సు స్థిరమై సాధనలో నిమగ్నమవుతాడు. మూడవ రోజు మంత్ర దీక్షకు సంకేతంగా అమ్మవారిని గాయత్రిగా అలంకరిస్తే ఆ మంత్ర దీక్షకు ముందు రెండవ రోజు సాధకుడి తల్లితో సహా భోజనం పెడతారు దానికి సంకేతంగా రెండవ రోజు అన్నపూర్ణేశ్వరిగా అమ్మవారిని అలంకరించడంలోని నేపథ్యం. ఈ అన్నపూర్ణేశ్వరి అలంకారంలో వున్న అమ్మవారిని దర్శించడం వల్ల ఆకలి బాధలు దరిచేరవు, భక్తులకు మృష్టాన్నప్రాప్తి కలిగి అధిక కాలం సాధన కొరకు వెచ్చించే బుద్ధి ఏర్పడుతుంది. మంగళవారం జరిగిన కార్యక్రమాలకు ఉబయధాలుగా సూర్యకుటీర్ అధినేతలు తంగళ్ళపల్లి తిరుమలదేవి సంపత్ కుమార్, హర్షవర్ధన్‌డాక్టర్ మానస, కుమారి వైష్ణవి, కరీంనగర్ వాస్తవ్యులు యాద సత్యదీప్ ప్రవళిక దంపతులు యాద రూపి, బాలచంద్ర హోళ్ళ రేణుఖ దంపతులు, చంద్రశేఖర శెట్టిజ్యోతి దంపతులు, కొప్ప నాగరాజా శెట్టిప్రభావతీ దంపతులు, అన్నపశెట్టిహేమ దంపతులు, సందీప్ శెట్టి నమ్రతా దంపతులు ఉభయదాతలుగా వ్యవహరించారు.సాయంకాలం నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా హరికథ, భక్తి సంగీతం, కర్నాటక సంగీతం, కూచిపూడి నృత్యాలు భక్తులను ఎంత గానో అలరించాయి.

## ప్రత్యేక వైద్యులచే వైద్య శిబిరం

భీమదేవరపల్లి సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:



వంగరలో ప్రత్యేక వైద్యుల చేత పిల్లల వైద్య శిబిరం నిర్వహించారు. మంగళవారం రోజున పీవీ స్వగ్రామ వంగరలో ప్రాథమికోన్నత ఆరోగ్య కేంద్రంలో శిశు వైద్య నిపుణుల చేత ప్రత్యేక ఆరోగ్య శిబిరాన్ని కేంద్ర ప్రభుత్వం చేపట్టిన స్వస్థ నారి స్వశక్తి కుటుంబ అభియాన్, జాతీయ పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆశా వర్కర్లు గ్రామాల్లో ఉన్న మహిళలను బొట్టుపెట్టి పూలు ఇచ్చి సాధారంగా ఆహ్వానిస్తూ శిబిరానికి రప్పించారు. అనంతరంఈ శిబిరంలో పిల్లల వైద్యులు మాట్లాడుతూ తక్కువ పిల్లలకు పోషకాహార ప్రాధాన్యతపై తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ ప్రత్యేక మండల వాడకంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక నిపుణులు డాక్టర్ రోహిత్ పిహెచ్సి వైద్యులు డాక్టర్ రెహమాన్, స్టాఫ్ నర్స్ ఆశా వర్కర్లు, మహిళలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి రేవంత్ ను కలిసిన మేయర్

వరంగల్ బ్యూరో ప్రభాత వార్త



మేడారం సమ్మక్క సారలమ్మ మహాజాతర సందర్భం గా మేడారం లోని తల్లుల గద్దెల ప్రాంగణం లో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రబిమాల శంకుస్థాపనకు మంగళవారం మేడారం చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పుష్పగుచ్ఛం అందజేసి శాలివతో సత్కరించిన నగర మేయర్ గుండు సుధారాణి.... ఈ సందర్భం గా ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులతో కలిసి గద్దెల వద్ద తల్లులను దర్శించుకున్న మేయర్.

## అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించండి

### బల్దియా కమిషనర్ చాహాత్ బాజ్ పాయి

### బిల్లుల చెల్లింపు కై క్షేత్రస్థాయిలో పరిశీలనలు

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని బల్దియా కమిషనర్ చాహాత్ బాజ్ పాయి అధికారులను ఆదేశించారు.గ్రేటర్ నగర పరిధిలోని పలు ప్రాంతాలలో అభివృద్ధి పనులు పూర్తయిన నేపథ్యంలో వాటికి బిల్లుల చెల్లింపుల కోసం కమిషనర్ క్షేత్రస్థాయిలో పర్యటించి నాణ్యత ప్రమాణాలను పరిశీలించారు. ఈ సందర్భం గా కమిషనర్గ్రేటర్ వరంగల్ పరిధిలోని 31 వ డివిజన్లోని దీన్ దయాల్ కాలనీ, 50 వ డివిజన్లోని ఇందిరా కాలనీ, రాంపూర్ జవహర్ కాలనీ గోపాల్పూర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి డ్రైన్ లు, రోడ్ల నిర్మిత సంబంధ పనుల ప్రమాణాలను ఎం బి బుక్ ల ప్రామాణికం గా కొలతలు వేయించి ధ్రువీకరించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రాంపూర్ ప్రాంతంలో బల్దియా ఉద్యనవనాల విభాగం ద్వారా సెంట్రల్ మీడియన్ లో ఏర్పాటు చేస్తున్న మొక్కలను కమిషనర్ పరిశీలించి సమర్ధ నిర్వహణకు సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఈఈ రవి కుమార్, డీఈ రాగి శ్రీకాంత్, రాజ్ కుమార్, సారంగం, ఏఈ మేనక, హార్టికల్చర్ ఇబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## గీసుకొండ మండలంలో కలెక్టర్ అప్రూవల్ అయిన "ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు."

ప్రభాతవార్త గీసుకొండ.

గీసుకొండ మండలంలో 16 రెవిన్యూ గ్రామాలు లేదా 21 గ్రామపంచాయతీలు ఉన్నాయి. అందులో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం గ్రామములో ఇండ్లు లేనటువంటి వారు 369 మంది ఎంపీడీవో ఆఫీసులో అప్లికేషన్లు పెట్టారు. 352 ఇండ్లకు కలెక్టర్ అప్రూవల్ చేశారు. అందులో ప్రోసీడింగ్స్ జనరేట్ అయినవి 347 ఇండ్లు. మిగతా 5 అండర్ ప్రాసెస్ లో ఉన్నాయి. మండలంలో ఇండ్ల నిర్మాణాలు చక చకా జరుగుచున్నవి. వాటికి కొంతమందికి ఫస్ట్ బిల్లు లక్ష రూపాయలు, మరికొంతమందికి సెకండ్ బిల్లు కూడా మరొక లక్ష రూపాయలు వారి యొక్క ఇంటి నిర్మాణ స్థితిని బట్టి రెండవ బిల్లు కూడా కొంతమందికి వచ్చాయని చెప్పారు. ఇండ్లు నిర్మించుకునే గ్రామాలలో ఉన్నటువంటి ప్రజలు ఆనందాన్ని వెలిబుచ్చారు. ఎందుకంటే ఒకప్పుడు ఇండ్లు నిర్మించిన తర్వాత చాలా రోజులకు బిల్లులు వచ్చేవి. ఇప్పుడు మాత్రం ఇంటి నిర్మాణ స్థితిని బట్టి నాలుగు దఫాలుగా ఐదు లక్షల రూపాయలు,1. మొదటి బిల్లు లక్ష రూపాయలు.2. రెండవ బిల్లు లక్ష రూపాయలు.3. మూడవ బిల్లు 1,75,000 లేదా రెండు లక్షల రూపాయలు. స్లాబ్ వేయుటకు 4. నాలుగవ బిల్లు లక్ష రూపాయలు మొత్తము పూర్తి చేయుటకు, ఈ విధంగా మొత్తము నాలుగు దఫాలుగా ఐదు లక్షల రూపాయలు మన తెలం గాణ ప్రజా ప్రభుత్వం ఇస్తున్నారన్నారు. ఈ విధంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు క్రమ పద్ధతిలో జరుగుతున్నవి అని చెప్పవచ్చు. మొదటి దశ ఇండ్ల నిర్మాణానికి సాంక్షన్ రానివారికి రెండవ దశలో అవకాశం వచ్చే విధంగా ప్రభుత్వము ఆదేశాలు జారీ చేస్తుందన్నారు. ఈ ప్రక్రియ నిరంతర ప్రక్రియగా చేపడుతుందన్నారు.

## పశువులకు చికిత్స శిబిరం

భీమదేవరపల్లి సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:

ముల్కనూర్ పశు వైద్యశాల యందు పశువుల చికిత్స శిబిరాన్ని నిర్వహించారు.వరంగల్, కరీంనగర్ పశు వైద్యులు గోజాతి పశువులు గేదజాతి పశువులకు గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరంలో పాల్గొని పశువుల సంబంధిత వ్యాధులను నిర్ధారణ చేసి అనంతరం ఉచితంగా మందుల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది, పశు రైతులు తదితరులు పాల్గొన్నారు



## అన్నపూర్ణ రూపంలో అమ్మవారు

భీమదేవరపల్లి సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:



తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన వీరభద్రుని దేవాలయంలో అన్నపూర్ణ రూపంలో భద్రకాళీ నీ అలంకరించారు . మంగళవారం రోజున కొత్తకొండ వీరభద్ర దేవస్థానంలో శ్రీ భద్రకాళి వీరభద్ర అమ్మవారు శాఖాంబరిగా అన్నపూర్ణాదేవి రూపంలో శరన్నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా అర్చకులు అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు సిబ్బంది భక్తులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## గీసుకొండ మండలంలో యూరియా పంపిణీ

ప్రభాతవార్త గీసుకొండ.

వరంగల్ జిల్లాలోని గీసుకొండ మండలంలో ఈరోజు "మంగళవారము " 20 టన్నుల యూరియా పంపిణీ చేయడం జరిగింది. ఇందులో 10 టన్నుల యూరియా గీసుకొండ మండల సొసైటీకి, 10 టన్ను లు ఓ డి సి ఎం ఎస్ కు రాగా దానిని మండల వ్యవసాయ అధికారి పర్యవేక్షణలో ఏఈఓ రజిని వారి పరిధిలో ఉన్నటువంటి రైతులకు 444 యూరియా బస్తాలకు టోకెన్స్ ఇవ్వడం జరిగింది. రైతులు టోకెన్లు తీసుకొని సొసైటీ దగ్గర మరియు ఓ డి సి ఎం ఎస్ ల దగ్గర యూరియా బస్తాలను తీసుకు న్నారు. ఈ యూరియా బస్తాల పంపిణీ విషయములో ఎలాంటి అవకతవకలు జరగలేదు అని మండల వ్యవసాయ అధికారి హరిబాబు తెలిపారు. ఈరోజు పంపిణీ చేసినటువంటి గ్రామాలు గీసుకొండ, మచ్చాపురం, ఊకల్ గ్రామాలకు సంబంధించింది. రేపు కానీ లేదా ఎల్లుండి కానీ విశ్వనాధపురం, కొమ్మాల గ్రామాలలో మరొక ఇరవై టన్నుల యూరియా పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉన్నారు అని "తి వీ" తెలిపారు. అక్కడ కూడా పంపిణీ విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తామన్నారు. మరొక వారం రోజుల్లో మిగతా సొసైటీలు ఏలుకుర్తి, వంచనగిరి, మొగిలిచర్ల వీటికి కూడా ప్రతి సొసైటీకి 20 టన్నుల చొప్పున అన్నిటికీ వచ్చే అవకాశాలు ఉన్నాయి. వీటికి రాగానే ఈ పంపిణీ కూడా త్వరితగతిన చేపట్టే విధంగా చూస్తామన్నారు. దీనితో దాదాపు వరి సాగుకు యూరియా వాడకం సరిపోతుందన్నారు. మరొకసారి వేయడానికి పొటాష్ కానీ,అమోనియా కానీ వాడుకోవచ్చు రైతులు అని వ్యవసాయ అధికారులు తెలియజేశారు. దీనితో ఈ పంట కాలం ముగుస్తుందన్నారు.

# మొక్కలు నాటడమే కాదు.. పరిరక్షణకు బాధ్యత తీసుకోవాలి

**- జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ పింకేష్‌కుమార్**

జనగామ టౌన్, సెప్టెంబరు 23 ప్రభాతవార్త : మొక్కలు నాటడమే కాదని వాటి పరిరక్షణకు బాధ్యత తీసుకోవాలని జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ పింకేష్‌కుమార్ జిల్లా అధికారులకు సూచించారు. మంగళవారం పట్టణంలోని బతుకమ్మకుంటలో పచ్చదనం పరిశుభ్రత కొరకు జడ్పీ సీఈవో మాధురి షాతో కలిసి జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ పింకేష్ కుమార్ సంబంధిత అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్



మాట్లాడుతూ మొక్కలు నాటడమే కాదని పరిరక్షణకు బాధ్యత తీసుకోవాలని అధికారులకు సూచించారు. పర్యాటకులకు ఆహ్లాదకరంగా ఉండేందుకు మొక్కలు అందంగా పెంచాలన్నారు. బతుకమ్మ కుంటను అందంగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. ఉద్యానశాఖ అధికారి మాట్లాడుతూ బతుకమ్మ కుంటలో పచ్చదనం కొరకు ఐదులక్షలు మంజూరైనట్లు తెలిపారు. 3లక్షలు గుంతలు తీసేందుకు మొక్కల పరిరక్షణకు ఖర్చు చేయనున్నామన్నారు. రెండు లక్షలు మొక్కలకు ఖర్చు చేయడం జరుగుతుందని తెలియజేశారు. బతుకమ్మకుంటలో పచ్చదనం వెల్లి విరిసేందుకు, ఆహ్లాదం పెంచేందుకు 2వేలు చిన్న మొక్కలు, 40పెద్ద మొక్కలు నాటనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానశాఖ అధికారి శ్రీధర్‌రావు, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జనగామ వార్త



## పండుగవేళ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- రూరల్ సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి**

రఘునాథపల్లి, సెప్టెంబరు 23 ప్రభాతవార్త :



రఘునాథపల్లి, చిల్పూర్, లింగాలఘణపురం పోలీస్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలప్రజలు పండుగకు ఊరికి వెళ్తే జాగ్రత్తలు తీసుకోవాలని, ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని జనగామ రూరల్ పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణలో పేద, ధనిక తేడా లేకుండా ప్రతీఒక్కరు అత్యంత వేడుకగా జరుపుకునే బతుకమ్మ, దసరాపండుగ నేపథ్యంలో కుటుంబంతో సహా స్వంత గ్రామాలకు వెళ్లే ప్రజలు తగుజాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈక్రమంలో బతకమ్మ, దసరా పండుగ నేపథ్యంలో ఊర్లకు వెళ్లే ప్రజలు జాగ్రత్తలు పాటించాలని ఇంటివద్ద ఒకరు ఉండే విధంగా చూసుకోవాలని సూచించారు. బంగారు ఆభరణాలను బ్యాంకు లాకర్‌లో దాచి వెళ్లాలని అన్నారు. మహిళలు ప్రజల భద్రత పోలీసుల బాధ్యత అన్నారు. పోలీసుల ప్రత్యేక నిఘ, పండుగవేల పోలీసులు నిరంతరం నిఘా ఏర్పాటు చేస్తున్నామని, ప్రతీరోజు పెట్రోలింగ్ ఏర్పాటు చేశామన్నారు. జాతీయ రహదారుల గల గ్రామాలలో నిరంతరం పోలీసులు తనిఖీలు నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటామని తెలిపారు.

## మోడల్ మార్కెట్ పనులు వేగవంతంగా చేపట్టాలి

**- జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ పింకేష్‌కుమార్**

జనగామ టౌన్, సెప్టెంబరు 23 ప్రభాతవార్త :



మోడల్ మార్కెట్ నిర్మాణ పనులు నాణ్యతతో వేగవంతంగా చేపట్టాలని జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ పింకేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. జనగామ పట్టణంలోని అంబేద్కర్ నగర్లో సుమారు 6కోట్లతో నిర్మిస్తున్న సమీకృత మోడల్ మార్కెట్ భవన నిర్మాణ పనులను జిల్లా ఇన్చార్జి కలెక్టర్ పింకేష్ కుమార్ మంగళవారం సంబంధిత అధికారులతో ఆకస్మికంగా సందర్శించి పర్యవేక్షించారు. ప్రజలకు అతిసమీపంలో ఉండాలనే ఉద్దేశంతో చేపట్టిన మోడల్ మార్కెట్ నిర్మాణ పనులను నాణ్యతతో చేపట్టాలని, అధికారులు పర్యవేక్షిస్తూ త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సదరం క్యాంప్‌లకు హాజరుకావాలి

జనగామ టౌన్, సెప్టెంబరు 23 ప్రభాతవార్త :



సదరం యుడిఐడి క్యాంపులలో పాల్గొనే దివ్యాంగులు ఈనెల 24వ తేదీ నుండి జనగామ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో క్యాంపులు నిర్వహిస్తున్నందున ఈ సదవకాశాన్ని దివ్యాంగులు వినియోగించుకోవాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి వసంత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 24వ తేదీ నుండి 29వ తేదీ వరకు లెప్రసీ, యాసిడ్ బాధితులు, వినికిడిలోపం, కంటి చూపు కోల్పోయిన వారు, తలసేమియా, నరాల బలహీనత తదితర రుగ్మతలతో బాధపడుతున్న దివ్యాంగులకు కొత్తవి 110స్లాట్లు కాగా, 87 రెన్యువల్ ఉన్నాయని మొత్తంగా 197 ఉన్నట్లు తెలియజేశారు. స్లాట్ బుకింగ్ చేసుకున్న వారికి ఫోన్‌నెంబర్ కి మెసేజ్ రావడం జరుగుతుందని, మెసేజ్ వచ్చిన తేదీలలో ప్రభుత్వ ఆసుపత్రిలోని యూడిఐడి సదరం క్యాంపు హాజరుకావాలని తెలిపారు. ఇతర వివరాలకు కలెక్టర్ కార్యాలయంలోని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యాలయం ఫోన్ నెంబర్ 8008202287ను సంప్రదించాలన్నారు.

## ఘనంగా బతుకమ్మ వేడుకలు

నర్మెట, సెప్టెంబరు 23 ప్రభాతవార్త : నర్మెట మండలంలో బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. తొమ్మిది రోజుల బతుకమ్మ పండుగలో భాగంగా మూడవ రోజు మంగళవారం ముద్దపప్పు బతుకమ్మగా గౌరమ్మను పూజించి నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో మండల వైద్యాధికారి డాక్టర్ ఉదయ్‌కిరణ్ ఆధ్వర్యంలో సిబ్బంది బతుకమ్మలను పేర్చి ఆటలు ఆడి పాటలు పాడారు. ముఖ్యఅతిథిగా డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ శ్రీదేవి హాజరై సిబ్బందితో ఆటలు ఆడి పాటలు పాడారు. కార్యక్రమంలో పిఎస్‌సి సిబ్బంది, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎంలు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రీ దేవీగా కొలువుతీరిన దుర్గామాత

బచ్చన్నపేట, సెప్టెంబరు 23 ప్రభాతవార్త :



గాయత్రి దేవీ అవతారంలో మండలంలోని కొన్నె గ్రామంలో శ్రీదుర్గామాత నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీదుర్గామాత రెండో రోజు శ్రీ గాయత్రిదేవి అలంకరణలో అవతారంగా దర్శనం ఇచ్చారు. అమ్మవారు గ్రామంలో పాడిపంటలు వ్యాపార అభివృద్ధి సమృద్ధిగా ఉండాలని కోలుచుకున్నారు. పూజా కార్యక్రమంలో పురోహితులు సిద్దేశ్వర్‌శర్మ, నిర్వాహకులు వేముల లక్ష్మణ్‌గౌడ్, కనకరాజుగౌడ్, శ్రీకాంత్‌గౌడ్, వంశీగౌడ్, రామకృష్ణ రెడ్డి, శివకుమార్, జనార్ధన్, శ్రీనివాస్ గౌడ్, వేణుకుమార్, నాగరాజు, సుమన్, నర్సింహులు, నితీష్ తదితరులు పాల్గొన్నారు.

## విధులపట్ల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి..

నర్మెట, సెప్టెంబరు 23 ప్రభాతవార్త :



విధులపట్ల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, కాలానుగుణంగా వచ్చే వ్యాధులపట్ల ప్రజలు పరిశుభ్రతను పాటించాలని జిల్లా వైద్యాధికారి కె.మల్లికార్జున్ రావు అన్నారు. స్వస్థనారి స్వశక్తి అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆయన మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పీడియాట్రిక్ స్పెషలిస్ట్ గోపి జనరల్, ఓపి జ్వరం విరేచనాలతో బాధపడుతూ ఆసుపత్రిలో చేరిన వారితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఆసుపత్రి పరిసరాలను స్టోర్ రూంను, రికార్డులను ల్యాబ్‌ను పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. ఆయన వెంట డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ శ్రీదేవి, మండల వైద్యాధికారి డాక్టర్ ఉదయ్‌కిరణ్, పిహెచ్ సిబ్బంది ఎంఎల్హెచ్పిలు, ఏఎన్ఎంలు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ సెంటర్‌లో పోషణ మాసం

బచ్చన్నపేట, సెప్టెంబరు 23 ప్రభాతవార్త : అంగన్‌వాడీ సెంటర్‌లో పోషణమాసం కార్యక్రమం స్థానికంగా ఉన్నటివంటి అంగన్వాడీ సెంటర్ టీచర్స్ సంయుక్తంగా నిర్వహించారు. సూపర్వైజర్ బి.మనోహర మాట్లాడుతూ ఆధార్‌కార్డు ఉన్న ప్రతీపిల్లవాడికి అపార్ ఐడి నంబర్ చేయాలని, గర్భిణులు, తల్లులు పౌష్టికాహారం తీసుకోవాలని, ఆరోగ్యలక్ష్మీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వేయిరోజుల ప్రాముఖ్యత, కిషోరబాలికలు బలమైన ఆహారం తీసుకోవడంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు భాగ్యలక్ష్మీ, హెల్పర్స్ అంజవ్వ, యాదలక్ష్మీ, తల్లులు, కిషోరబాలికలు పాల్గొన్నారు.

## బస్సు సర్వీసు కేశిరెడ్డిపల్లెకు పునరుద్ధించాలని వినతి

**- వెంటనే స్పందించిన డిపో మేనేజర్**

**- ఆనందం వ్యక్తంచేసిన గ్రామస్తులు**

బచ్చన్నపేట, సెప్టెంబరు 23 ప్రభాతవార్త : బస్సు సర్వీసు కేశిరెడ్డిపల్లెకు పునరుద్ధించాలని కేసిరెడ్డిపల్లి గ్రామస్తులు జనగామ ఆర్‌టీసీ డిపో మేనేజర్ స్వాతిని కలిసి కోరారు. వారం రోజులుగా జనగామ డిపోకు చెందిన బస్సు జనగామ నుండి బయలుదేరి వడ్లకొండ వయా కేసిరెడ్డిపల్లి మీదుగా పికెట్‌వెళ్లే బస్సు రద్దు చేశారు. బస్సురద్దు కావడంతో పల్లెల నుండి సికింద్రాబాద్ వరకు వెళ్లే ప్రయాణికులు చాలా ఇబ్బందులకు గురయ్యామని తెలిపారు. ఈసందర్భంగా బస్సు పునరుద్ధరించాలని కోరుతూ కేసిరెడ్డిపల్లి గ్రామస్తులు అందరు కలిసి జనగామ డిపో మేనేజర్ స్వాతిని కలిసి తమ గ్రామం నుండి సికింద్రాబాద్ వెళ్లే ప్రయాణికులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సమస్యను వివరించగా డిపో మేనేజర్ వెంటనే స్పందించి బస్సును పంపించడంతో ఆనందం వ్యక్తంచేశారు. ఈసందర్భంగా డిఎంకి గ్రామ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మల్లవరం వెంకటేశ్వర్ రెడ్డి, కాపర్తి హరిప్రసాద్, శ్రీనివాస్, నల్లగొప్పుల బాలరాజ్, బైరగోని రవి, తిరుపతి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## పుస్తకం ఆవిష్కరించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : జనగామ బీఆర్ఎస్ కార్యకర్త అజ్మీరా స్వామినాయక్ కుమారుడు అజ్మీరా ఠాకూర్ (చిరంజీవి) రచించిన "ది రెబల్ ఆల్గోరిథమ్" పుస్తక ఆవిష్కరణ సమావేశంలో మంగళవారం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేవలం 17ఏళ్ల చిన్న వయసులోనే పుస్తకం రచించడం గొప్పవిషయం అన్నారు. నేటి యువత సామాజిక మాధ్యమాలలో ఎక్కువ సమయం గడుపుతున్న తరుణంలో ఇలాంటి సృజనాత్మక రచనలు నిజంగా ప్రేరణ కలిగించేవని అభినందించారు. అలాగే, యువత గంజాయి, డ్రగ్స్ వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండి తమ ప్రతిభను సమాజానికి ఉపయోగపడే విధంగా మలచుకోవాలని సూచించారు. ఈ పుస్తకం యువత ఆలోచనా విధానాన్ని కొత్త దిశగా తీసుకెళ్లగలదని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి నమ్మకం వ్యక్తంచేశారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది

దుగ్గొండి, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త

మండలంలోని చంద్రయ్యపల్లి గ్రామానికి చెందిన మొద్దు రాకేష్ సోమవారం రాత్రి పిడుగు పడి మృతిచెందాడు. మంగళవారం నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడిన ప్రార్థీవ దేహానికి పూలమాల వేసి సంతాపం తెలిపారు. మృతుడి తల్లిదండ్రులు రాఘవులు కవితలను పరామర్శించి ఓదార్చారు. వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పరామర్శలో మండల పార్టీ అధ్యక్షులు సుకినె రాజేశ్వర్‌రావు, నాయకులు, చందుగౌడ్, ఆరెల్లి వీరేశం, తదితరులు పాల్గొన్నారు.

-పరామర్శించిన బీసీ సంఘం నాయకులు....

మండలంలోని చంద్రయ్యపల్లి గ్రామానికి చెందిన రాకేష్ నిన్న రాత్రి పిడుగు పడి మృతిచెందాడు. మృతుడి ప్రార్థీవ దేహానికి బీసీ



సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు ద్యాగల శ్రీనివాస్ పూలమాల వేసి నివాళ్లర్పించారు. మృతుడి తల్లిదండ్రులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో పొన్నాల మైపాల్, ద్యాగం శివాజీ, ముద్రబోయిన రమేష్, ఈర్ల రాజు, సొప్పరి భాస్కర్, కొమ్ముక బాబు, బోయిని రంజిత్, పాండవుల వెంకటేశ్వర్లు, పాండవుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

-పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు....

మృతుడి కుటుంబాన్ని నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి రాకేష్ ప్రార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. మృతుడి తల్లిదండ్రులను పరామర్శించి ఓదార్చారు. మృతుడి కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ పరామర్శలో మండల పార్టీ అధ్యక్షులు చుక్క రమేష్, మాజీ సర్పంచ్‌లు ఎర్రల్ల బాబు, హింగోలి రాజేశ్వర్‌రావు, బ్లాక్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాగం శివాజీ, మండల నాయకులు గోనె శ్రీనివాస్, కూరతోట సురేష్, కొలువూరి సుమన్, సర్వర్, మైపాల్, రామకృష్ణ, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

నర్సంపేట, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త



దేశ ప్రధాని నరేంద్రమోదీ జీఎస్‌టిపై చేసిన తగ్గింపు హర్షనీయమని నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, రూరల్ అధ్యక్షులు తనుగుల అంబేద్కర్‌లు అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం మోది చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నర్సింహ రాములు, రాష్ట్ర ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు,పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్ర రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్,జిల్లా నాయకులు కునమల్లా పృథ్వీ, జిల్లా బిజెవైఎం నాయకులు అచ్చ దయాకర్, జూలూరి మనీష్,మాజీ కౌన్సిలర్ బోడ గోల్య ,సీనియర్ నాయకులు,ముఖ్య నాయకులు,మండల, పట్టణ ప్రధాన కార్యదర్శులు,ఉపాధ్యక్షులు,వివిధ మోర్చాల నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యతతోనే కార్మికుల సమస్యలకు పరిష్కారం

-పెద్దారపు రమేష్

నర్సంపేట, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త



సమస్యలతో సతమతమవుతున్న కార్మిక వర్గం సమస్యలు పరిష్కారం కావాలంటే ఐక్యత ఏకైక మార్గమని నర్సంపేట ఐరన్ హార్డ్ వేర్ అండ్ ప్లైవుడ్ వర్కర్స్ యూనియన్ (ఏ ఐ సి టి యు) గౌరవ అధ్యక్షుడు పెద్దారపు రమేష్ అన్నారు. మంగళవారం నర్సంపేట పట్టణంలో ఐరన్, హార్డ్వేర్, ప్లైవుడ్ షాపుల్లో పనిచేసే కార్మికుల సంయుక్త సమావేశం పాశం రాజిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సంఘ గౌరవాధ్యక్షులు పెద్దారపు రమేష్ మాట్లాడుతూ ఉత్పత్తిలో కీలక భూమిక పోషించే కార్మిక వర్గం తమ హక్కుల కోసం ఐక్యంగా నిలబడి కలబడితే తప్ప తమ హక్కులను సమస్యలను పరిష్కరించుకోలేరని ఇది చరిత్ర నిరూపించే సత్యమని ఆ దిశలో వివిధ షాపుల్లో పనిచేసే కార్మికులు సంఘటితంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు బాధ్యతలను హక్కులను స్వీకరించి ఐక్యతను చాటుకు సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. ఏఐసిటియు జిల్లా కోశాధికారి ఎండి మాషూక్ మాట్లాడుతూ శ్రమ దోపిడీకి గురవుతున్న కార్మిక వర్గానికి అ ఖిలభారత కార్మిక సంఘాల వేదిక (ఏఐసిటియు) అండగా నిలబడి ఉద్యమిస్తుందని తెలిపారు. అనంతరం నర్సంపేట ఐరన్ హార్డ్ వేర్ అండ్ ప్లైవుడ్ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీ గౌరవ అధ్యక్షులుగా పెద్దారపు రమేష్, అధ్యక్షులుగా పాశం రాజిరెడ్డి, ఉపాధ్యక్షులుగా ముత్యాల భద్రయ్య, ప్రధాన కార్యదర్శిగా కుడుతాళ రాజు, కోశాధికారిగా సముద్రాల అశోక్, సహాయ కార్యదర్శిగా చింతల శ్రీనివాస్ రెడ్డి, గౌరవ సలహాదారులుగా మహమ్మద్ మసూక్, కార్యవర్గ సభ్యులుగా దూదే మల్లయ్య, మాదాటి మనీ రాసమల్ల కృష్ణమాచారి, పోతబోయిన శ్రావణ్, సంగేపు శ్రావణ్, పి వాసు, కె శ్రీను తదితలతో పాటు కార్మికులు పాల్గొన్నారు.

## పేద,మధ్య తరగతి ప్రజలకు జీఎస్టీ పండగ

నల్లబెల్లి, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త



దేశ ప్రధాని నరేంద్ర మోడీ జీఎస్టీ రూపంలో పన్నులు తగ్గించి పేద మధ్యతరగతి ప్రజలకు పండగ వాతావరణాన్ని తీసుకురావడం హర్షనీయమని బిజెపి మండల అధ్యక్షుడు తడక వినయ్ గౌడ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపుతో సామాన్య ప్రజలు సంబరాలు జరుపుకుంటున్నారని దసరా పండగ కు దేశ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోడీ పెద్ద కానుక రూపంలో ఇచ్చాడని ఆయన గుర్తు చేశారు. ఈ జీఎస్టీ తగ్గింపు పేద మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక చేయూతను అందించడం కోసమే ప్రధాని నరేంద్ర మోడీ తో పాటు ఎన్డీఏ ప్రభుత్వం ఈ అద్భుతమైన నిర్ణయం తీసుకుందన్నారు. ఈ నిర్ణయం చరిత్రాత్మక నిర్ణయం అని కొత్త జీఎస్టీ స్లాబులు మంగళవారం నుండి అమల్లోకి వస్తాయన్నారు. రోజువారి వస్తువులు,ఎలక్ట్రానిక్స్, ఔషధాలు, బ్యూటీ ఫిజికల్ సర్వీ సెస్ లో, అంటే నిర్మాణం ఖర్చులు ఆటోమొబైల్స్ వీటితోపాటు సామాన్య ప్రజలు రోజు ఉపయోగించుకునే వస్తువుల పైన సైతం జిఎస్టి తగ్గింపు చేశారన్నారు. కాంగ్రెస్ పాలనలో పెరిగిన ధరలు పెరిగిన పన్నుల భారం వల్ల ఇబ్బందులు పడుతున్న సామాన్య ప్రజలకు మోడీ జీఎస్టీ సంస్కరణలు ఊరట కలిగిస్తున్నాయని ఇది కేవలం ఆర్థిక ఉపశమనం మాత్రమే కాకుండా పేద ప్రజల అభ్యున్నతి పట్ల మోడీ ప్రభుత్వం నిబద్ధతకు నిలువుటమన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నాగరాజు, ఉపాధ్యక్షులు గుర్రపు నరేష్, సీనియర్ నాయకులు వల్ల పర్వతాలు, నాగిరెడ్డి, రాజిరెడ్డి, మండల నాయకులు మురికి మనోహర్రావు,ములుక రాజేష్, ఓదెల అశోక్,నాగపురి సాగర్, గుగులోతు రామదాస్,అశోక్, అనిల్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీడబ్ల్యూజేఎఫ్ జాతీయ కౌన్సిల్ మెంబెర్‌గా రమేష్‌గౌడ్

నర్సంపేట, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త



తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ టీడబ్ల్యూజేఎఫ్ జాతీయ కౌన్సిల్ మెంబెర్‌గా నర్సంపేట కు చెందిన సీనియర్ జర్నలిస్ట్ అనంతుల రమేష్ గౌడ్ ఎన్నికయ్యారు. వరంగల్‌లోని శివనగర్ సాయి ఫంక్షన్ హాల్ లో టీడబ్ల్యూజేఎఫ్ 3వ రాష్ట్ర మహాసభలు జరిగాయి. ఈ సభలలో రమేష్ గౌడ్‌ను జాతీయ కౌన్సిల్ సభ్యునిగా ఎన్నుకోవడం జరిగింది. తనను జాతీయ కౌన్సిల్ సభ్యునిగా నియమించిన తెలంగాణా రాష్ట్ర అసెంబ్లీ మీడియా కమిటీ మెంబెర్, టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోడిగే బసవ పున్నయ్య కు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. రాంచందర్, రాష్ట్ర కార్యదర్శులు బొక్క దయాసాగర్, వరంగల్ ఇంచార్జి ఈ.చంద్ర శేఖర్, బి.రాజశేఖర్, జి.రఘు లకు, తన ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షులు పోడేటి అశోక్ కు రమేష్ గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ మంచిక వెంకటేశ్వర్లు లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ పదవిలో రెండేళ్లు జర్నలిస్ట్ సోదరులకు వెన్నంటి ఉండి, వారి సమస్యల కృషి చేస్తానని రమేష్ గౌడ్ తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణి

నల్లబెల్లి సెప్టెంబర్ 23 ప్రభాతవార్త



మండలంలోని రంగాపూర్ గ్రామానికి చెందిన మండల అజయ్ వర్ధన్ ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స చేయించుకోగా ఆ బాధితులకి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారము అందజేసినట్లు కాంగ్రెస్ పార్టీ మండల బీసీ సెల్ అధ్యక్షుడు కుసుంబ రఘుపతి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు ఉచితంగా కార్పొరేట్ వైద్యాన్ని అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఇందులో భాగంగానే ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రవేశపెట్టిందని ఆయన గుర్తు చేశారు.మీరు వెంట గ్రామ పార్టీ అధ్యక్షుడు బండారి రమేష్ గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ కోడపాక పోశాలు మైనార్టీ సెల్ గ్రామ అధ్యక్షుడు ఎండి అఫ్జల్

## గాయత్రిదేవిగా దర్శనమిచ్చిన దుర్గామాత

నల్లబెల్లి, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త

శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గామాత మంగళవారం గాయత్రీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చింది. నల్లబెల్లి మండల కేంద్రంతో పాటు నారక్కపేట తదితర గ్రామాలలో ఏర్పాటుచేసిన శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం దుర్గామాతను గాయత్రీ దేవి అలంకరణతో భక్తులకు దర్శనం ఇచ్చే విధంగా స్థానిక పురోహితులు ఏర్పాటు చేశారు. మండల కేంద్రంలోని వాగ్దేవి యువజన కళా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శరన్నవరాత్రి ఉత్సవాల్లో పురోహితులు కడవండి ఆచార్య గణేష్ శర్మ అమ్మవారికి ప్రత్యేక అలంకరణతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు ప్రసార వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాత గంగిశెట్టి శ్రీనివాస్ విజయలక్ష్మి దంపతులు పూజా కార్యక్రమాలు చేపట్టగా అమ్మవారికి గజమాలను ఉడుత దినేష్ గాజుల ప్రభాకర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కళా సంస్థ గౌరవ అధ్యక్షులు సామల వీరన్న,బొద్దుల సాంబమూర్తి, అధ్యక్షుడు రగుసాల ప్రదీప్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఉడత నవీన్,మాజీ అధ్యక్షుడు ఉడుత భాస్కర్, కమిటీ సభ్యులు తరుణ్,వికాస్, సుజిత్, రంజిత్, కోటిలింగాచారి, ఈశ్వర్, కిషోర్, తదితర భక్తులు పాల్గొన్నారు.

## దంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

దుగ్గొండి, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త



ప్రతి వ్యక్తి దంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని దంత వైద్య నిపుణుడు దివ్యరావు అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్తినారీ స్వశక్త్ పరివార్ అభియాన్ ఆధ్వర్యంలో మంగళవారం దంత వైద్య పరీక్షలు 50మందికి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దంతాలను రెండు సార్లు శుభ్రంగా కడుక్కోవాలన్నారు. పండ్లు పుచ్చిపోకుండా గుట్కాలు, పాన్‌లు, అంబర్‌లు తినవద్దన్నారు. భోజనం తినేముందు, తిన్న తర్వాత బాగా కడుక్కోవాలన్నారు. నోటి దుర్వాసన రాకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. అనంతరం మందులు పంపిణి చేశారు. పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డా. కిరణ్‌రాజ్, రాకేష్, సిహెచ్‌వో సలోమి, హెచ్‌ఈవో సాంబయ్య, స్టాఫ్ నర్సు సబిత, జ్యోతి, ఎల్టీ స్వప్న, ఫార్మసిస్టు విజయలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ రహెమాన్ తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# ఐఎన్‌టీయుసి ఆధ్వర్యంలో పాలాభిషేకం

**భూపాలపల్లి, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త**



ఐఎన్‌టియు సి సెక్రటరీ జనరల్ మరియు మినిమం వేజ్ బోర్డ్ సలహా మండలి చైర్మన్ బి.జనక్ ప్రసాద్ ఆదేశానుసారం, భూపాలపల్లి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో, భూపాలపల్లి అంబేద్కర్ చౌరస్తాలో పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించడమైనది. సింగరేణి కంపెనీ గడచిన సంవత్సరం అనగా 20242025 సంవత్సరానికి గాను, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, శాసనసభ వ్యవహారాలు మరియు ఐటి శాఖ మత్తులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో సింగరేణి సంస్థ యొక్క లాభాల వాటాను ప్రకటించడమైనది. వీరికి ధన్యవాదాలు తెలుపుతూ భూపాలపల్లి బ్రాంచ్ ఆధ్వర్యంలో పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించడమైనది. బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ మధుకర్ రెడ్డి, కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు జోగబుచ్చయ్య, రఘుపతి రెడ్డి, జనరల్ సెక్రెటరీ పసునూటి రాజేందర్, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ రత్నం సమ్మిరెడ్డి, ఏరియా స్ట్రక్చర్ కమిటీ మెంబర్లు బొడ్డు అశోక్, షేక్ హుస్సేన్, సిహెచ్ రమేష్, బ్రాంచ్ సెక్రటరీలు శంకర్, రవి కృష్ణ, పిట్ సెక్రటరీలు సొతుకు సమ్మయ్య, గట్టు రాజు, చిరుత లక్ష్మీనారాయణ, సంఘం శ్రీనివాస్, పొనగంటి కృష్ణ, మెహబూబ్ బి, కుమారస్వామి, హరికృష్ణ, చిన్న మల్లయ్య, సంపత్, ఠాకూర్, సంపత్ పాల్గొన్నారు.

## ఒక్క సీసీ కెమెరా వంద మందితో సమానం

**ఆసి రెడ్డిపల్లి లో సీసీ కెమెరాలు ప్రారంభం**

**టేకుమట్ల సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:**



ఒక్క సీసీ కెమెరా ( నిఘా నేత్రా) వంద మందితో సమానమని టేకుమట్ల ఎస్సై దాసరి సుధాకర్ అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం మండలంలోని ఆసిరెడ్డిపల్లి గ్రామంలో సీసీ కెమెరాల ( నిఘా నేత్రాల ) ప్రారంభించారు. ద్వారక పేట గ్రామంలో నాలుగు సీసీ కెమెరాల పని తీరు పరిశీలన చేశారు.రామకృష్ణాపూర్ (వి) గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు, వాటి వల్ల ఉండే ఉపయోగం గురించి స్థానిక ప్రజలకు ఎస్సై దాసరి సుధాకర్ అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు వల్ల అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులను గుర్తించవచ్చు అని, నేరాలు, దొంగతనాలు జరిగినప్పుడు త్వరితగతిన దొంగతనం చేసిన వ్యక్తులను గుర్తించవచ్చని, ఒక్క సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానంగా పనిచేస్తుందని, గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలందరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఎస్ ఐ దాసరి సుధాకర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇన్ ఛార్జ్ ఏపిఎం రాజేందర్‌కు ఘన సన్మానం

**చిట్యాల, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:**

ఐకెపి ఇంచార్జ్ ఏపీఎం గుర్రం రాజేందర్ కు ఏ వై ఎస్ మండల అధ్యక్షుడు జన్నే యుగేందర్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి ఏ వై ఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య హాజరై మాట్లాడుతూ వెలుగు మహిళా సామక్య లో పనిచేస్తూ రాజేందర్ అంచలంచలుగా ఎదుగుతూ ఇన్చార్జి ఏపిఎంగా బాధ్యతలు చేపట్టడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఏ బి ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు గోల్కొండ సురేష్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కట్కూరి రాజు, పుల్యాల సురేష్, ధర్మసమాజ్ పార్టీ జిల్లా కోశాధికారి శీల పాక నాగరాజు, నాయకులు పుల్ల ప్రభాకర్, జీడి సురేష్, భాస్కర్, మైదం మహేష్, గుర్రం తిరుపతి, పాముకుంట్ల చందర్, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి

**బి ఆర్ ఎస్ వి జిల్లా నాయకులు దినేష్, అశోక్, దిలీప్ కుమార్**

**చిట్యాల సెప్టెంబర్ 23 ప్రభాతవార్త ;**




విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని టిఆర్ఎస్వి జిల్లా నాయకులు దినేష్, అశోక్, దిలీప్ కుమార్ లు అన్నారు. మండలంలోని జుకల్ బి ఎన్ ఆర్ ఫక్షన్ హాల్ లో బి.ఆర్.యస్.వి చిట్యాల మండల నాయకులు గుర్రం సుశ్రీత్, పుట్టపాక నర్సింహా ల అధ్యక్షతన జరిగిన భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం మీటింగ్ కు ముఖ్య అతిధిగా హాజరైన జిల్లా సీనియర్ నాయకులు సెగ్గం దినేష్, భూపాలపల్లి మండల అధ్యక్షులు అమృత అశోక్, జిల్లా నాయకులు, కొల్లోజు దిలీప్ కుమార్ లు హాజరై మాట్లాడారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర లో ఎక్కడ చూసిన మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ చేసిన అభివృద్ధి కనబడుతుందని అన్నారు. విద్యా వ్యవస్థను పటిష్టం చేయడం, అలాగే మెడికల్ కాలేజ్ లు డిగ్రీ ఐటిఐ , జూనియర్ కాలేజీ లను ఏర్పాటు చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందని పేర్కొన్నారు. మోడల్ స్కూళ్ళు,గురుకులాలు ఏర్పాటు భూపాలపల్లి జిల్లా లో విద్యా వ్యవస్థలో ముందు నిలిపిన ఘనత మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణ రెడ్డి దే నని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యాశాఖకు మంత్రి లేకపోవడం విచారకరమన్నారు. ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ లు చెల్లించలేని పరిస్థితిలో నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ఎద్దేవా చేశారు. ప్రతి విద్యార్థి విద్యారంగా సమస్యల పరిష్కారం కోసం ప్రతి విద్యార్థి బి ఆర్ ఎస్ వి జెండాలు పట్టాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు దేవేందర్ యాదవ్, బానోతు మహేశ్వర్ ,ఎర్రవెల్లి ప్రశాంత్ యాదవ్ ,భూక్య హరీష్, రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో కేబుల్ ఆపరేటర్ మృతి

**టేకుమట్ల సెప్టెంబర్ 23 ప్రభాత వార్త:**



టేకుమట్ల మండలంలోని సోమనపల్లి గ్రామానికి చెందిన. కేబుల్ ఆపరేటర్ సాద ఓదెలు (50) విద్యుత్ షాక్ తో మృతి చెందినట్లు స్థానిక ఎస్సై దాసరి సుధాకర్ తెలిపారు. కుటుంబ సభ్యులు, ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం. మంగళవారం ఉదయం విద్యుత్ స్థంబానికి ఉన్న డిష్ వైర్లను నిచ్చెన సహాయంతో ఎక్కి సరిచేస్తున్నాడు. ఈక్రమంలో తన చేయి ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లకు తగిలి షాక్ కి గురై కింద ఉన్న సీసీ రోడ్డుపై పడిపోయాడు దీంతో తల పగిలి తీవ్ర రక్తస్రావం జరిగి అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న టేకుమట్ల ఎస్సై సుదాకర్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి వెళ్లి పంచానామా నిర్వహించి. మృతదేహన్ని పోస్ట్ మార్టం నిమిత్తం చిట్యాల సామాజిక ఆసుపత్రికి తరలించారు. మృతుడి భార్య రజిత పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## మంత్రిని కలసిన క్రైస్తవ మత పెద్దలు

**భూపాలపల్లి, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త**



భూపాలపల్లి జిల్లా పర్యటనకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను క్రైస్తవ మత పెద్దలు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు మనోహర్, రాజవీరు, రమేష్, థామస్, రాజేశ్ పాల్గొన్నారు.

## మడికొండ శ్రీనివాస్ ఎంపికపై హర్షం

**చిట్యాల, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:**



టిపిసిసి అనుబంధ ఎస్సీ సెల్ కమిటీ వైస్ చైర్మన్ గా పరకాల పట్టణానికి చెందిన డాక్టర్ మడికొండ శ్రీనివాస్ ఎంపిక పట్ల, రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు నాయకులతో కలిసి నియామక పత్రాన్ని అందుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే ప్రకాశ్ రెడ్డి, మాజీ టీపీసీసీ ఉపాధ్యక్షులు దొమ్మాటి సాంబయ్య లను మర్యాదపూర్వకంగా కలిశారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి గారి ప్రీతం, ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, మాజీ టీపీసీసీ ఉపాధ్యక్షుడు దోమటి సాంబయ్య లకు కృతజ్ఞతలు తెలిపా రు. టీపీసీసీ అనుబంధ ఎస్సీ సెల్ విభాగంలో ప్రభుత్వం తన సేవలను గుర్తించి, సముచిత స్థానం కల్పించిందని , పార్టీ అభివృద్ధి కోసం అంకిత భావంతో పనిచేస్తానని ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ తెలిపా రు. తన నియామకానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన ఎస్సీ సెల్ రాష్ట్ర ,జిల్లా, మండలాల నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## బాధిత కుటుంబాలకు మాజీ స్పీకర్ సిరికొండ పరామర్శ

**టేకుమట్ల సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:**



టేకుమట్ల మండలంలోని పలు బాధిత కుటుంబాలను మంగళవారం ఎమ్మెల్సీ, శాసనమండలి ప్రతిపక్ష నేత, మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి పరామర్శించారు. బూర్నపల్లి గ్రామానికి తెలంగాణ ఉద్యమకారుడు, స్పీకర్ అభిమాని, బిఆర్ఎస్ కార్మిక శాఖ మండల అధ్యక్షుడు నేరెళ్ల రామకృష్ణ గౌడ్, స్వప్న దంపతులు ఇటీవల ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదానికి గురిగాక వారిని పరామర్శించి. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. బూర్నపల్లి మాజీ సర్పంచ్ నేరెళ్ల చేరాలు అనారోగ్యంతో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందగా అతడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వెంకట్రావుపల్లి బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు మొండయ్య, టేకుమట్ల మాజీ ఉపసర్పంచ్ మచ్చ రాజయ్యలను పరామర్శించి. ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అంకుశ పూర్ గ్రామంలో విద్యుత్ షాక్ గురై మృతి చెందిన డిష్ ఆపరేటర్ సాదా ఓదెలు కుటుంబాన్ని పరామర్శించారు. బిఆర్ఎస్ నాయకులు కొల్లిపాక రాజయ్య, నేరెళ్ల శ్రీనివాస్, పొన్నం చంద్రయ్య, దొడ్ల కోటి, వెలిశెట్టి సురేష్, అనవేన రమేష్, ప్రభాకర్, సారయ్య, లాడే నవీన్, తిరుపతి, లక్ష్మణ్, సమ్మయ్య, తోట సాగర్, నేరెళ్ల చరణ్, ఖలీద్, రంజిత్ పాల్గొన్నారు.

# జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో వైద్యుల నిరసన

### -దాడికి యత్నించిన వారిపై చర్యలు తీసుకోవాలంటూ ధర్నా

మహబూబాబాద్ టౌన్,సెప్టెంబర్23,ప్రభాతవార్త:

మహబూబాబాద్ జిల్లా ప్రధాన ఆసుపత్రిలో ఆదివారం జరిగిన ఘటనకు నిరసనగా మంగళవారం తాత్కాలికంగా వైద్యసేవలు బహిష్కరించి ఆసుపత్రి వైద్యులు ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా డాక్టర్ రవీందర్ మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఆదివారం రాత్రి జిల్లాలోని కురవి



మండలం నల్లెల గ్రామానికి చెందిన మహిళ అస్వస్థతకు గురికావడంతో కుటుంబ సభ్యులు మహబూబాబాద్ జిల్లా జనరల్ ఆసుపత్రికి



తీసుకొచ్చారని ఆ సమయంలో సీపిఆర్ చేసినా అదేరాత్రి ఆమె గుండెపోటుతో మరణిం చడం జరిగింద ్నారు. వైద్యుల నిర్లక్ష్యంగానే చనిపోయిందని బంధువులు ఆసు పత్రి సూపరింటెండెంట్‌పై దాడికి యత్నించారని ఆరోపించారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని నల్లబ్యాడ్జిలతో నిరసన తెలిపారు. ఆసుపత్రిలో ఘటన జరిగిన 24గంటలు అయినా పై అధికారులు జిల్లా కలెక్టర్, ఎస్పి తదితర అధికారులు కనీసం విషయం తెలుసుకునే తీరిక లేదని ఆరోపించారు. వైద్యులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ దాడి ఘటనలో రాజకీయ కుట్ర కూడా ఉందని ఆరోపించారు. ఘటనకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. ఇప్పటికి తాత్కాలికంగా వైద్యసేవలు విరమించామని బాధ్యులపై చర్యలు తీసుకోకపోతే అత్యవసర సేవలు కూడా బంద్ చేస్తామని హెచ్చరించారు. విషయం తెలుసుకున్న మహబూబాబాద్ అధనపు కలెక్టర్ అనిల్‌కుమార్, డిఎస్పి సంఘటనా స్థలానికి చేరుకొని వైద్యులతో మాట్లాడి ఫలితం లేదు. వైద్యులు నిరసనను యదావిదిగా కొనసాగించారు. అనంతరం డియంతో కలసి వైద్యులు జిల్లా కలెక్టర్‌ను కలిసి తమకు రక్షణ కల్పించాలని విన్నవించగా ఎస్పితో మాట్లాడి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా ఎస్పితో మాట్లాడుతతానని చెప్పారని తెలిపారు. ఈ ధర్నాలో ఆసుపత్రి వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.






# అబద్దాలు ప్రచారం చేస్తే ఊరుకునేది లేదు

### -కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రామచంద్రునాయక్,మురళినాయక్‌లపై -మండిపడ్డ మాజీ మంత్రి సత్యవతిరాథోడ్

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:



అబద్దాలు ప్రచారం చేస్తే చూస్తు ఊరుకునేది లేదని ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్, ఎమ్మెల్యే మురళినాయక్‌లపై మాజీ మంత్రి సత్యవతిరాథోడ్ తీవ్రస్థాయిలో ద్వజమెత్తారు. మంగళవారం జిల్లాలోని కురవి మండలకేంద్రంలో భద్రకాళి సమేత వీరభద్రస్వామిని దర్శించుకొని పూజలు చేశారు. అనంతరం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ నన్ను మహానటి సావిత్రితో పోల్చి మాట్లాడారని చాలా సంతోషమని నేను నటిని అయితే మీరు పెయిడ్ ఆర్టిస్టులా అని ఎద్దేవా చేశారు. 14వ తేదికి ముందు నాకు యూరియా ఇచ్చినట్లు తెలితే నేను వీరభద్రస్వామిపై ప్రమాణం చేస్తానని, లేనిచో మీరు వీరభద్రస్వామి సన్నిదిలో ముక్కు నెలకు రాయాలని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ ప్రాంత రైతులు యూరియా కోసం ఇబ్బందులు పడుతుంటే కనీసం వారికి బరోసా కల్పించలేని వ్యక్తులు ఇక్కడ ఎమ్మెల్యేలుగా ఉన్నారన్నారు. బతుకమ్మ చీరలను మహిళలకు ఇవ్వలేని ప్రభుత్వం కొందరికే చీరలు ఇస్తామని చెప్పడంలో ఆంతర్యం ఏంటన్నారు. కోటిమంది మహిళలను కోటీశ్వర్లను చేస్తానని చెప్పిన ప్రభుత్వం ఇప్పటి వరకు ఎంతమందిని కోటీశ్వరులను చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో గిరిజన శాఖ మంత్రిగా మేడారం అభివృద్ధికి నిధులు కేటాయిస్తే రేవంత్ ప్రభుత్వం నేను ఇచ్చిన పనులకు ప్రారంభాలు చేస్తున్నారన్నారు. రామచంద్రునాయక్ నీ ఉద్యోగం ఊడే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. ఈ ప్రాంత నాయకులకు సోయి ఉంటే అభివృద్ధిపై దృష్టి పెట్టాలన్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రజలకు బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు.

# భవన నిర్మాణ వెల్ఫేర్ స్కీంలు ప్రైవేట్ కంపెనీలకు ఇవ్వొద్దు

### -రాష్ట్ర నాయకులు వంగూరు రాములు

మహబూబాబాద్ టౌన్,సెప్టెంబర్23,ప్రభాతవార్త:




భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు స్కీములను ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వొద్దని, జీవో నెంబర్ 12ను సవరించాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు వంగూరు రాములు డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి కలెక్టరేట్‌లో అధికారికి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డులో సుమారు 6000కోట్ల నిధులను ప్రైవేట్ కంపెనీలకు ఇవ్వడం కోసమే జీవో 12ను విడుదల చేశారని ఆరోపించారు. అక్రమంగా ప్రైవేట్ భీమా కంపెనీలకు ఇచ్చిన 346కోట్లు వెంటనే తిరిగి బోర్డులో జమ చేయాలన్నారు. ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వడం వలన కార్మికులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. రాష్ట్రంలో ఉన్న వేలాది పెండింగ్ క్లెయిమ్‌లను విడుదల చేయాలన్నారు. 60సంవత్సరాలు నిండిన కార్మికులకు రూ.10వేల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు, కోటేశ్వరరావు, కొండా ఉప్పలయ్య, శంకర్, వెంకన్న, విష్ణు, ఉస్మాన్, మౌలానా, అంకుస్, వెంకటేష్, బిక్షం, వెంకన్న, యాకయ్య, బిచ్చ, సర్వర్, యూసుఫ్, మోతిలాల్ తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో అంగన్వాడి హెల్పర్ మృతి

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లాలోని మరిపెడ మున్సిపాలిటి కేంద్రంలో హౌసింగ్‌బోర్డు అంగన్వాడి కేంద్రంలో హెల్పర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎస్.కె సఫియా(48) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతిచెందింది. ఐసిడిఎస్ జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మరిపెడ సిడిపివో ఎం.ఎల్లమ్మ ఆధ్వర్యంలో ఏసిడిపిఓ తేజ కళ్యాణి రూ.10వేలు ప్రభుత్వం తరుపున అందజేశారు. ఆమె వెంట అంగన్వాడి టీచర్లు, హెల్పర్లు ఉన్నారు.

# లంబాడీల ఆత్మగౌరవ సభను జయప్రదం చేయాలి

మహబూబాబాద్ టౌన్,సెప్టెంబర్23,ప్రభాతవార్త:



లంబాడీల రిజర్వేషన్ పరిరక్షణ కోసం ఈ నెల 28న తలపెట్టిన లంబాడీల ఆత్మగౌరవ సభను జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ పిలుపునిచ్చారు. మంగళవారం లంబాడీల రిజర్వేషన్ పరిరక్షణ జెఎసి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ లంబాడీల ఆత్మగౌరవ సభకు రాజకీయ పార్టీలకు అతీతంగా జిల్లా నలుమూలల నుండి ప్రతి తండా నుండి విద్యార్థులు, మేధావులు, మహిళలు, రైతులు, కార్మికులు జాతీకోసం జరిగే పోరాటంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జెఎసి నాయకులు కిషన్‌నాయక్, పృద్వినాయక్, వెంకన్ననాయక్, భీమానాయక్, వెంకన్ననాయక్, భీమానాయక్, లక్ష్మణ్, బోడ రమేష్, రాజ్‌కుమార్‌జాదవ్, హరినాయక్, మంగిలాల్, హరిలాల్, శ్రీను, రాందాస్, దాము, మోతిలాల్, మంగిలాల్, సురేష్, నందులాల్, మల్సూర్, శ్రీను జెఎసి నాయకులు పాల్గొన్నారు.

# గాయత్రిదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన దుర్గామాత

గార్ల,సెప్టెంబర్23,ప్రభాతవార్త:



శ్రీదుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని పలు గ్రామాల్లో దేవి అమ్మవారి మండపాల్లో రెండవ రోజు మంగళవారం అశ్వాయుజ శుద్ధ విదియనాడు భవాని అమ్మవారి మాలాధారణ స్వాములు, భక్తులు నిర్వహించిన ప్రత్యేక పూజలతో అమ్మవారం శ్రీగాయత్రిదేవి అవతారంలో దర్శనమిచ్చారు. ఆయా మండపాల వద్ద మాలధారణ స్వాముల సమక్షంలో వేదపండితులు ఉదయం గణపతిపూజ, అష్టోత్తర సహస్రానామ అర్చనలతో నిష్టగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు చల్లా రామశాస్త్రీ, కాండూరి లక్ష్మినారాయణ చార్యులు, మాలధారణ స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

# వైద్యశాఖలో కాంట్రాక్ట్ ఉద్యోగుల మెరిట్ జాబితా విడుదల

మహబూబాబాద్ టౌన్,సెప్టెంబర్23,ప్రభాతవార్త:

జిల్లా వైద్యఆరోగ్య శాఖలో జాతీయ ఆరోగ్యమిషన్ పథకంలో భాగంగా కాంట్రాక్ట్ పద్ధతిలో నియమించేందుకు గతంలో నిలిపివేసిన ఎంఎల్‌హెచ్‌పి, ఎంహెచ్ఎన్ స్టాఫ్ నర్స్,ఎన్సీడి స్టాఫ్ నర్సు పోస్టులకు 1:3నిష్పత్తిలో మెరిట్ జాబితా విడుదల చేసినట్లు జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి రవిరాథోడ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. షార్ట్ లిస్ట్‌లో సెలెక్ట్ అయిన అభ్యర్థులు ఈ నెల 26న జిల్లా వైద్యఆరోగ్య శాఖ కార్యాలయంలో ఉదయం 10గంటలకు ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో వెరిఫికేషన్ రాగలరని సూచించారు. మెరిట్ జాబితాను జిల్లా వైద్యఆరోగ్యశాఖ కార్యాలయంలో ప్రదర్శించినట్లు తెలిపారు.

# ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మొక్కలు నాటిన విద్యార్థులు

గార్ల,సెప్టెంబర్23,ప్రభాతవార్త:



మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకంలో భాగంగా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ వేముల రవీందర్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రాజకుమారి, జంపాల విశ్వ, నాగేశ్వరరావు, మురళి తారక్, సత్యనారాయణ, ముత్తయ్య, విద్యార్థులు సుభాష్, విశాల్, హుస్సేన్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజం కోసం కృషి చేయాలి

**నెల్లికుదురు,సెప్టెంబర్ 23,ప్రభాత వార్త:**
నేటి యువత డ్రగ్స్ రహిత సమాజం కొరకు కృషి చేయాలని ఎన్ఎస్ఎస్ మహబూబాబాద్ జిల్లా కన్వీనర్ మర్సకట్ల అనిల్ కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని రామన్నగూడెంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జరిగిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం 4వ రోజున సమావేశంలో వాలంటీర్లను ఉద్దేశించి మాట్లాడారు. ఉదయం యోగతో ప్రారంభమై గ్రామంలోని ప్రధాన వీధుల వెంబడి ఉన్న పిచ్చి మొక్కలను, ముళ్ళముక్కలను తొలగించి శుభ్రపరిచారు. 11:00 గంటల నుండి ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ ఆరోగ్య శిబిరంలో గ్రామస్తులు, యువత, వయోవృద్ధులు పాల్గొని తమ అనారోగ్య సమస్యలను మిడ్ లెవెల్ హెల్త్ ప్రమోటర్ వినీత్ కు తెలియజేసి, టాబ్లెట్స్, సిరప్స్, ఆయింట్మెంట్లను తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని కావున అందరూ ఆరోగ్యంగా ఉండడానికి కావలసిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.మధ్యాహ్నం మూడు గంటలకు విళీళీ ప్రత్యేక శిబిరంలో యువతలో డ్రగ్స్ వాడకం వల్ల కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ



సమావేశంలో ఎన్ఎస్ఎస్ జిల్లా కన్వీనర్ మర్సకట్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ వాడకం వల్ల శారీరక, మానసిక ఆరోగ్య సమస్యలు తలెత్తడంతోపాటు, చదువు, ఉద్యోగం, కుటుంబం, సమాజంలో ప్రతిష్ట కోల్పోతారని అన్నారు. మత్తు పదార్థాలు చట్టవిరుద్ధం, వాటి వాడకం జైలు శిక్షలకు దారితీస్తుందని తెలిపారు. నేటి యువత డ్రగ్స్ రహిత సమాజం కొరకు కృషి చేయాలని, మాదకద్రవ్యాల వాడకం వల్ల కలిగే నష్టాలపై అవగాహన కలిగి ప్రజలలో అవగాహన కల్పించాలని అన్నారు. డ్రగ్స్ వాడకం వల్ల యువత చెడు వ్యసనాలకు గురవుతున్నారన్నారు

## కోమటిపల్లిలో బొమ్మల కొలువు

**ఇనుగుర్తి సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:**
సాంస్కృతిక జీవన విధానాన్ని నిర్వహించే వేడుకలను మానవుడు తన జీవనక్రమంలో పదిమందితో కలిసి ఆనందోత్సాహాలను నింపుకునేందుకు ఏర్పాటు చేసుకున్న పవిత్రమయిన, ఆరోగ్యప్రదమైన వేడుకలే పండుగలు ఒక్కొక్క పండుగకు ఒక్కొక్క రకమైన సందడి దేవీ నవరాత్రులకు బొమ్మలు కొలువు పెట్టడం ప్రత్యేకమైన విషయం అది తెలంగాణలోని మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలంలో అనాదిగా కొనసాగడం గర్వకారణంగా చెప్పవచ్చు వివరాల్లోకి వెళితే బల్లవరం గాయత్రి, కృష్ణమాచార్యులు దంపతులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కోమటిపల్లి గ్రామానికి మా పూర్వీకులు బ్రాహ్మణ కుటుంబాలు కొందరు 200 సంవత్సరాలకు పూర్వం తమిళనాడు నుంచి కోమటిపల్లి గ్రామానికి వచ్చామని ప్రతి ఏటా అమావాస్య అశ్వయుజ శుద్ధ పాడ్యమి మొదలు అశ్వయుజ శుద్ధ దశమి వరకు ఈ బొమ్మల కొలువు ఉంటుందని ఈ తొమ్మిది రోజులు ముక్కోటి దేవతలు మా ఇంట నిద్రించినట్లుగా భావించి విశేష పూజలు నిర్వహిస్తున్నట్లు దసరాకి బొమ్మల కొలువు



పెట్టడం తమిళదేశంలో అధికంగా వ్యాప్తిలో ఉందని కళాత్మకంగా అమర్చిన బొమ్మల కొలువు నవరాత్రులలో రోజుకు ఒక తీరుగా ప్రసాదాలు భక్షాలు, చక్కెర పొంగలి, దద్దో జనం, కట్ట పొంగలి, రవ్వ ఉండలు, సరస్వతీ పండుగ రోజు కుడుములు రోజుకో రకం ప్రసాదాలు దేవతామూర్తులకు అర్పించి అనంతరం పంచి పెడతామని పిల్లలందరి చేత పాటలు,పద్యాలు పాడిస్తూ భజన చేయిస్తారని ముత్తైదువలకు తాంబూలం అందజేస్తామని ప్రతిరాత్రి బొమ్మలకు పవళింపు సేవతో ప్రతిరోజు పండగ వాతావరణంతో గడిచిపోతుందని ఈ బొమ్మల కొలువు పూర్తయిన తర్వాత దేవతామూర్తుల విగ్రహాలను భద్రంగా ఒక పెట్టెలో భద్రపరచి మరుసటి సంవత్సరానికి వినియోగిస్తామని వారు తెలిపారు

# డబుల్ బెడ్ రూమ్‌లను పేదలకు పంచాలి

**తొర్రూరు సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:**




తొర్రూరు డివిజన్ కేంద్రంలో గత ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ గృహాలను అధికారులు స్పందించి తక్షణమే పేదలకు పంచాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఉడుగుల లింగన్న ప్రభుత్వాన్ని కోరారు మంగళవారం డివిజన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గత ప్రభుత్వం కోట్లు వెచ్చించి డబుల్ బెడ్ ఇండ్లను నిర్మించి సంవత్సరాలు గడుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి అయిన ఇప్పటివరకు పేదలకు అందవలసిన గృహాలు పంచ కపోవడం సిగ్గుచేటనీ అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తామని గొప్పలు చెప్పిన ప్రభుత్వం కట్టిన ఇల్లు పేదలకు పంచక పోవడం వారికి పేదల పట్ల ఎంత ప్రేమ ఉందో అర్థం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా స్థానిక అధికారులు శాసనసభ్యులు చొరవ చూపి నిర్మించినటువంటి గృహాలను అర్హత కలిగిన కుటుంబాలకు అందించాలని లేకుంటే దశలవారీగా ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో యాకన్న , సాజన్ భాషా సంపత్ ఎల్లయ్య, సోమయ్య, తదితరులు పాల్గొన్నారు

## ఇండ్లు పంపిణీ చేసేదాకా పోరాటం ఆపేది లేదు

### సంఘీభావం తెలిపిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**తొర్రూరు సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :**
డివిజన్ కేంద్రంలో పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిరుపేద లబ్ధిదారులకు పంపిణీ చేసే వరకు పోరాటం ఆపేది లేదని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్, తొర్రూరు మండల కార్యదర్శి ఎండి యాకూబ్ లు అన్నారు. మంగళవారం సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఇండ్లు లేని నిరుపేద లబ్ధిదారులతో కలిసి స్థానిక గెస్ట్ హౌస్ నుండి బస్టాండ్ మీదుగా రామకృష్ణ టాకీస్ సెంటర్ నుండి సమీకృత వెజిటేబుల్ మార్కెట్ గాంధీ సెంటర్ వరకు ర్యాలీ నిరసన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కోట్ల రూపాయలు వెచ్చించి పూర్తి చేసి ఉన్న ఇండ్లను గత ప్రభుత్వం పంచకపోగా... కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు అయినా ఇండ్లు పంపిణీ చేయకపోవడం సబబు కాదని అన్నారు. అధికారులు కూడా రాజకీయ నాయకుల వలె అబద్ధాలు చెప్పి కాలయాపన చేస్తున్నారని 45 రోజులు సమయం అడిగిన అధికారులు నేటికీ వంద రోజులు గడుస్తున్నప్పటికీ చలనం లేదని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి స్పందించి ఇండ్లను నిరుపేద లబ్ధిదారులకు తక్షణమే కేటాయించాలని లేనియెడల విజయదశమి రోజు గృహప్రవేశాలు చేస్తామని హెచ్చరించారు. ర్యాలీకి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సంఘీభావం తెలుపుతూ మీరు చేస్తున్న పోరాటం న్యాయమైనదేనని మా ప్రభుత్వంలో నిర్మాణాలు పూర్తయిన ఇళ్లను ఎన్నికల కోడ్ రావడంతో పంపిణీ చేయలేదని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతుందని.. ఇప్పటి వరకు పంపిణీ చేయకుండా ఉండడం సరి కాదని అన్నారు. మీ నిరసన కార్యక్రమానికి భారత రాష్ట్ర సమితి పార్టీ నుండి పూర్తి మద్దతు ఉంటుందన్నారు ఈ నిరసన ర్యాలీ కార్యక్రమంలో సీపీఎం నాయకులు జమ్ముల శ్రీనివాస్, కొమ్మనబోయిన యాకయ్య, డోనక దర్గయ్య, బోర స్వామి, జితేందర్ రెడ్డి, తాళ్ల వెంకటేశ్వర్లు, ఎండి నజీర్, ఉమ్మగాని యాకయ్య, దొమ్మటి సోమయ్య, శోభ, వరలక్ష్మి మ్మ, షమీనా, డోనుక యాకాంత, శ్రీలత, అరుణ, మల్లయ్య, రేవూరి శ్రీను, భాగ్యలక్ష్మి మ్మ, అమీన, రాధ, దర్మన్న, 300 వందల మంది లబ్ధిదారులు తదితరులు







## కారోబార్‌ను విధుల్లోకి తీసుకోవద్దు

**నరసింహుల పేట సెప్టెంబర్23 ప్రభాతవార్త:**
మండలంలోని నర్సింహాపురం బంజర గ్రామ పంచాయతీలో గతంలో పని చేసిన కారోబార్ ను విధుల్లోకి తీసుకోవద్దని గ్రామానికి చెందిన కొందరు ఎంపీడివో ఆఫీసులో వినతిపత్రం అందజేశారు.గతంలో గ్రామంలో విధులు నిర్వహించిన కారోబార్ వెంకన్న పంచాయతీ కార్యదర్శి సంతకం ఫోర్జరీ చేసి నకిలీ ఇన్సూరెన్స్ క్లయిమ్ లు చేయడం జరిగిందన్నారు. దీనిపై గతంలో కలెక్టర్ కు ఫిర్యాదు చేసి ఎంపీడివో సమక్షంలో గ్రామ సభ నిర్వహించి ఏకగ్రీవ తీర్మానం చేసి తొలగించడం జరిగిందని వారు తెలిపారు ఈ క్రమంలో తిరిగి మరల విధుల్లో చేరెందుకు ప్రయత్నాలు చేస్తున్నాడని ఎట్టి పరిస్థితుల్లో కారోబారుగా వీధిలోకి తీసుకోకూడదని తెలిపారు కార్యక్రమంలో మారబంగ వీరన్న రవి మహేష్ ఉన్నారు.

## చికిత్స పొందుతూ మృతి

**నరసింహులపేట సెప్టెంబర్ 23 ప్రభాత వార్త:**
మండలంలోని జయపురం గ్రామంలో చికిత్స పొందు ఒకరు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. ఎస్సై సురేష్ వివరాల ప్రకారం గ్రామానికి చెందిన నెలకుర్తి మోహన్ రెడ్డి (70) భార్య చనిపోయిన నాటినుండి ఒంటరిగా ఇంటివద్దే అంటున్నాడు ఇటీవల అనారోగ్య సమస్యలతో బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది మంగళవారం పురుగుల మందు త్రాగాడు గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం హాస్పిటల్ కు తరలించారు. కాగా ఎంజీఎం లో చికిత్స పొందుతూ మృతి చెందారు. కుమారుడు మహేందర్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షునికి పలువురి పరామర్శ

**ఇనుగుర్తి సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:**



కాంగ్రెస్ పార్టీ ఇనుగుర్తి టౌన్ అధ్యక్షులు గంజి రాజేందర్ రెడ్డి మాతృమూర్తి శ్రీమతి గంజి కళావతి ఇటీవల మృతి చెందగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ జిల్లా, మండల నాయకులు మంగళవారం వారి స్వగృహానికి చేరుకొని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు వారిలో మండల పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్,జిల్లా నాయకులు బైరు అశోక్ గౌడ్,చిన్నాల కట్టయ్య,మాజీ ఎంపిటిసి తమ్మడ పల్లి రజిని కుమార్,మార్కెట్ డైరెక్టర్ కొట్టం రాము,కొట్టం మహేందర్ రెడ్డి,కాలేరు శివాజీ,నారాయణ శ్రీనివాస్ రెడ్డి, గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు దేవులపల్లి వెంకన్న,వల్లంల మురళి,అజయ్, రాములు,యాదగిరి,వీరన్న నారాయణ తదితరులు పాల్గొన్నారు

## డ్రైనేజీ తో ఇబ్బందులు పడుతున్న కాలనీవాసులు

**తొర్రూరు సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:**
పట్టణ కేంద్రంలోని స్థానిక 12వ వార్డు పరిధిలోని బ్యాంక్ శంకర్ గల్లీలో సిసి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడం వల్ల స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు తెలిపారు మంగళవారం వారు మాట్లాడుతూ డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడం వల్ల చిన్నపాటి వర్షానికి రోడ్లపైకి మురుగు నీరు చేరుతుందని అన్నారు, సీసీ రోడ్ల నిర్మాణాలు చేపట్టకపోవడం వల్ల రోడ్లపై గుంతలు ఏర్పడి వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయనిపలు మార్లు మున్సిపల్ శాఖ కార్యాలయంలో లిఖితపూర్వకంగా వినతి పత్రాలు అందజేసినప్పటికీ ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంపై వార్డు ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత మున్సిపల్ శాఖ అధికారులు స్పందించి సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని వారు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో పెండెం వెంకన్న, జలగం రామ్మూర్తి జలగం శ్రీనివాస్, రమేష్, ఉప్పలయ్య, కోటి, సోమయ్య, తదితరులు పాల్గొన్నారు

# కుల నిర్మూలన ఆచరణాత్మకంగా గ్రామ గ్రామాన నడపండి

కొత్తగూడ సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

సత్యశోధకు సమాజ్ స్థాపన ఏర్పడి 152 సంవత్సరాలు అయిన సందర్భంగా కుల నిర్మూలన ఆచరణాత్మక కార్యక్రమాలు గ్రామ గ్రామాన జరపండని విప్లవ నాయకులు జిల్లా పుల్లయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక పాలడు కృష్ణ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సెప్టెంబర్ 24 నుండి 30 వరకు కొత్తగూడ గంగారం మండలాలలో గ్రామ గ్రామాన సభలు సమావేశాలు జరపాలని అన్నారు. ఈ దేశంలో కుల వ్యవస్థ సామాజిక ప్రజాస్వామ్యానికి ఆటంకంగానూ ఉన్నదన్నారు. అదేవిధంగా రాజకీయ ప్రజాస్వామ్యానికి కూడా పరోక్షంగా ఆటంకంగానే ఉన్నదన్నారు. ఈ కుల వ్యవస్థ మన దేశానికి ప్రత్యేకమైనది ప్రపంచంలో ఏ దేశంలో ఇలాంటి వ్యవస్థ లేవు అవి అక్కడ పుట్టనే



లేదన్నారు . మహాత్మ జ్యోతిరావు పూలే కుల వ్యవస్థకు వ్యతిరేకంగా దాని నిర్మూలన లక్ష్యంగా 1873 సెప్టెంబర్ 24న సత్యశోధక్ సంస్థను ఏర్పాటు చేశారన్నారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కుల నిర్మూలన లక్ష్యంగా కార్యక్రమాన్ని చేపట్టింది. అందులో భాగంగానే గ్రామ గ్రామాన. సభలు సమావేశాలు జరపాలని పిలుపునిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గూడూర్ డివిజన్ కమిటీ నాయకులు వసునూరి రాజమల్లు, ఐఎఫ్టియు జిల్లా నాయకులు అయిలబోయిన నరేష్, నాయకులు కాసర్ల లక్ష్మయ్య, చల్ల మహేందర్, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లంబాడిలను ఎస్టీ జాబితా నుండి తొలిగించాలి

కొత్తగూడ, సెప్టెంబర్ 23, ప్రభాత వార్త

చట్ట బద్ధతలేని లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని తుడుం దెబ్బ రాష్ట్ర నాయకుడు మల్లెల రాము, ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ధనసరి రాజేష్ అన్నారు. మంగళవారం కొత్తగూడ లో వారు మాట్లాడుతూ రాష్ట్ర లో ఎస్టి రిజర్వేషన్ పై ఇటీవల సుప్రీం కోర్ట్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు ఇచ్చి పూర్తి ఆధారాలు 4 వారాలలో సమర్పించాలని తెలపడం జరిగిందన్నారు. లంబాడీలు విపరీతంగా వలసలు రావడం తో అసలు ఎస్టీలైన ఆదివాసీలకు అన్యాయం జరుగుతున్నదని,ప్రభుత్వాలు సుప్రీం కోర్ట్ కీ త్వరగా నివేదికలు పంపాలని డిమాండ్ చేశారు. లంబాడిలు వాస్తవాలు ఉంటే సుప్రీం కోర్ట్ కీ సమర్పించాలి తప్ప ఆదివాసీలను అవమాన పరిచే విధంగా సామాజిక మధ్యమాలలో హేళనగా మాట్లాడం మానుకోవాలన్నారు. ఎస్టి రిజర్వేషన్ పోరాటం లో ప్రతి ఆదివాసీ గూడెం నుండి ఆదివాసీ ప్రజలు, యువతీ యువకులు



ఉద్యోగులు, ప్రజా ప్రతి నిధులు పాల్గొనాలని. ప్రతి ఆదివాసీ గూడెం లో పేసా గ్రామ సభలు నిర్వహించి లంబాడిలను ఎస్టి జాబితా నుండి తొలగించాలని తీర్మాణం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి ఇవ్వాలని కోరారు. ఈ నెల 25 జిల్లాకు చెందిన అన్ని ఆదివాసీ ప్రజా సంఘాల నాయకుల సమావేశం శ్రీ గుంజేడు ముసలమ్మ దేవస్థానం నందు నిర్వహించి ఆదివాసీల ప్రజా పోరాట కార్యాచరణ ప్రకటించడం జరుగుతుందన్నారు. కార్యక్రమం లో ఆదివాసీ సంఘాల నాయకులు మల్లెల రాము దనసరి రాజేష్ సువర్ణ పాక వెంకట రత్నం, కుంజ నర్సింగా రావు, కల్తి నరేష్, పూనేం సందీప్ , మల్లెల సారయ్య, ఆగబోయిన ప్రశాంత్, వజ్జ రవి పాల్గొన్నారు.

# కళాశాల వసతిగృహాలు ఏర్పాటు చేయాలి

గూడూరు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త

గూడూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల సౌకర్యం దృష్ట్యా స్థానికంగా కళాశాల వసతిగృహాలు ఏర్పాటు చేయాలని డిఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వివేక్ కోరారు. గూడూరు జూనియర్ కళాశాలను మంగళవారం ఆయన సందర్శించి విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. కళాశాలకు వచ్చే వారిలో ఎక్కుశాతం మంది బయటి గ్రామాలకు చెందినవారే కావడం వల్ల వారంతా ఇక్కడే ఉండి విద్యనభ్యసించే విధంగా వసతిగృహాల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. వసతిగృహాలు లేని కారణంగా కళాశాలకు వచ్చే విద్యార్థుల సంఖ్య కూడా తగ్గుతున్నదన్నారు. కళాశాల విద్యార్థుల కొరకు మహబూబాబాద్, నర్సంపేట ఆర్టీసి డిపోల నుండి కూడా కళాశాల సమయాలకు బస్సులు నడిపించే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసారు. జూనియర్ కళాశాలకు మంజూరైన నిధులతో టాయిలెట్ల సౌకర్యంతో పాటు మంచినీటి సౌకర్యం కూడా ఏర్పాటు చేయాలని, ప్రాంగణంలో వర్షపు



నీరు నిలువకుండా తగిన ఏర్పాట్లు చేయాలని కోరారు. గుంతలమయంగా మారిన కళాశాల రహదారిని తన స్వంత డబ్బులు వెచ్చించి మరమ్మతులు చేయిస్తానని వివేక్ ఈ సందర్భంగా విద్యార్థులకు హామీ ఇచ్చారు. కళాశాల సందర్శన అనంతరం తిరుగు ప్రయాణంలో బస్టాండ్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నినదించారు. కార్యక్రమంలో డిఎస్ఎఫ్ఐ జాతీయ, రాష్ట్ర, జిల్లా నాయకులు మాలోతు శాంతికుమార్, బి వీరభద్రం, కేలోత్ సాయికుమార్, గుగులోతు సూర్యప్రకాష్, దేవేందర్, శివవర్మ, శ్రీకాంత్, దిలీప్, రమేష్‌కిరణ్, యుగంధర్ పాల్గొన్నారు.

# గాయత్రీ దేవిగా పూజలందుకున్న అమ్మవారు

గూడూరు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త



దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రెండవరోజు మంగళవారం దుర్గామాత గాయత్రీదేవి అలంకారంలో భక్తుల పూజలందుకుంది. స్థానిక సనాతనశివాలయంలో, బద్దిపోచమ్మతల్లి ఆలయంలో, సాయిబాబా మందిరంలో, పట్టణంలోని నర్సంపేట రోడ్డులో నిర్వహిస్తున్న వేడుకల్లో అమ్మవారిని నీలిరంగు చీరతో గాయత్రీమాతగా అలంకరించి భక్తులు పూజలు నిర్వహించారు. అదేవిధంగా మండలంలోని అయోధ్యాపురం, పొనుగోడు, తీగలవేణి, నాయకపల్లి గ్రామాల్లో కూడా అమ్మవారిని గాయత్రిదేవి రూపంలో భక్తులు పూజించారు. రవ్వకేసరి, గారెలు, పులిహోరలతో ప్రసాదాలు తయారు చేసి నైవేద్యాలు సమర్పించారు.

# ఆది కర్మయోగి కార్యక్రమం విజయవతం చేయాలి

గూడూరు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త



మండలంలో ఎంపిక చేసిన గ్రామాల్లో ఆది కర్మయోగి అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గూడూరు ఎమ్పీఓ, ఆది కర్మయోగి రవికుమార్ కోరారు. ఆది కర్మయోగి అభియాన్ కార్యక్రమంపై స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో రెండు రోజుల పాటు నిర్వహించిన శిక్షణాశిబిరం ముగింపు సందర్భంగా ఆయన మాట్లాడారు. శిబిరంలో చేసిన సూచనల ఆధారంగా గ్రామ స్థాయి అధికారులు గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి గ్రామ కమిటీలు ఏర్పాటు చేసుకోవాలని, ఆ తర్వాత గ్రామాలలో గ్రామ నడక నిర్వహించి ఆయా గ్రామాల సమగ్ర అభివృద్ధి కొరకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేసి జిల్లా అధికారులకు అందజేయాలని కోరారు. స్థానికంగా ఆదాయాన్నిచ్చే వనరుల గురించి కూడా నివేదికల్లో చేర్చాలన్నారు. శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమంలో ఇంచార్జి ఎంపిడిఓ సత్యనారాయణ, డిఆర్‌ఓ బుజ్జిబాబు, అంగన్వాడీ సూపర్‌వైజర్ కళావతి, గిరిజన సంక్షేమశాఖ నుండి శ్రీకాంత్, భగీరథ ఎఇ దినేష్ పాల్గొన్నారు.




# మానవత్వం చాటుకున్న ఆటోడ్రైవర్...

. కేసముద్రం 23 సెప్టెంబర్ ప్ర భాతవార్త..

..మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన కోప్పరి కృష్ణ వృత్తి రీత్యా ఆటో డ్రైవర్ పనిచేస్తున్నాడు. కేసముద్రం బ్రహ్మంగారి తండాకు చెందిన బాధావత్ నవీన్ ఓ బేకరిలో పనిచేస్తున్నాడు మధ్యాహ్నం భోజనం కోసం ఇంటికి వెళ్తున్న క్రమంలో పెట్రోల్ బంక్ సమీపంలో తన జేబులో నుంచి ఏడు వేల



రూపాయలు పోగొట్టుకున్నాడు.తిరిగి మళ్లీ బేకర్ కి వస్తున్న క్రమంలో తన జేబులో చేయి పెట్టి చూడగా డబ్బులు లేకపోయేసరికి వెంటనే రోడ్డుపై అటు ఇటు తిరుగుతుండగా ఉప్పరపల్లి గ్రామానికి చెందిన కొప్పెర కృష్ణ పిలిచి ఏంటి వెతుకుతున్నావని అడగగా నా ఏడు వేల రూపాయలు జేబులో నుంచి ఎక్కడో కింద పడిపోయాయని చెప్పాడు. వెంటనే అతడు ఆ డబ్బులు నాకు దొరికాయని ఇదిగో తీసుకోమని ఇచ్చాడు. అతడి నిజాయితీకి పలువురు అభినందనలు తెలిపారు.

# ఘనంగా పైలా చంద్రమ్మ వర్ధంతి

కొత్తగూడ, సెప్టెంబర్ 23, ప్రభాత వార్త

స్థానిక పాలడు కృష్ణ కార్యాలయంలో పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు పాషన్న, శ్రీకాకుళ సాయుధ పోరాట యోధురాలు పైలా చంద్రమ్మ ల వర్ధంతి సభ సందర్భంగా మంగళవారం విప్లవ జోహార్లు తెలిపారు. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కమిటీ సభ్యులు సిద్దబోయిన జీవన్ మాట్లాడుతూ పాషన్న, పైలా చంద్రక్క వీరిద్దరూ 1984లో పార్టీ లో సంభవించిన చీలిక లో ప్రజాపంథా వైపు దృఢంగా నిలబడ్డారని,2013 లో పార్టీ లో వచ్చిన చీలిక సందర్భంలో వీరిద్దరూ క్రియాశీలంగా వ్యవహరించారని, కీలకమైన బాధ్యతలు నిర్వహించి పార్టీ కోసం నిరంతరం శ్రమించే వారన్నారు. నిరంతరం పార్టీ కార్యక్రమాలు, కమిటీల సమావేశాలు, సమన్వయం దినచర్యగా సాగుతూ “లైన్ డిసైడ్స్ లైఫ్“ అనేదానికి నమూనాగా బ్రతికారన్నారు. నేటి ప్రతిఘటన పోరాటాన్ని మరింత పట్టుదలతో కొనసాగించడం, విస్తరించడమే ముక్తార్ పాషన్న, పైలా చంద్రక్కలకు మనమర్పించే నిజమైన నివాళి అవుతుందన్నారు. కార్యక్రమంలో జిట్టాబోయిన రామ చంద్రు, గొగ్గెల రాంబాబు, గుండె శ్రీను, గట్టి సాంబయ్య, ఈసం పగడయ్య, కన్నెబోయిన వెంకన్న, జోగ రణదీర్, దొంతోజు ఉపెందర్, బదుల పాపయ్య,కేశ లింగయ్య పాల్గొన్నారు.

# శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

కొత్తగూడ, సెప్టెంబర్ 23, ప్రభాత వార్త



ఈనెల 25, 26 తేదీలలో సూర్యాపేట జిల్లా కోదాడ టౌన్ లో నిర్వహించనున్న పివైఎల్ రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని పి వై ఎల్ మండల ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి ప్రభాకర్ కోరారు. మంగళవారం మండలంలోని లడాయిగడ్డ గ్రామంలో నిర్వహించిన పి వై ఎల్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజకీయ శిక్షణ తరగతులలో నిర్మాణం పని విధానం అంశంపై పి వై ఎల్ మాజీ ఉపాధ్యక్షుడు బండారు ఐలయ్య, మతం పాసిజం పై విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు అంబటి నాగయ్య , జాతీయ అంతర్జాతీయ పరిస్థితులు పై న్యూ డెమొక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జేవీ చలపతిరావు, నిరుద్యోగ సమస్యపై న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు గౌని ఐలయ్య, మార్క్సిస్ట్ మహోపాధ్యాయుల జీవిత చరిత్ర గురించి ఎన్ డి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు మధు ప్రసంగిస్తారని, యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో పివైఎల్ నాయకులు గట్టి సురేందర్, భూక్య పూర్ణచందర్, రాజా, కాసర్ల నాగేష్, గట్టి సతీష్, కల్తి వెంకన్న, రమేష్ పాల్గొన్నారు.

# బతుకమ్మ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

**- జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ పింకేష్‌కుమార్**



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 21వ తేదీ నుండి 30వ తేదీ వరకు నిర్వహించే బతుకమ్మ పండుగ ఏర్పాట్లను జిల్లాలో ఘనంగా చేపట్టాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ పింకేష్ కుమార్ అధికారులను మంగళవారం ఆదేశించారు. తెలంగాణలోనే బతుకమ్మ పండుగకు ఒక ప్రత్యేకత ఉందన్నారు. వివిధ రకాలపూలతో అంగరంగ వైభవంగా కన్నుల పండగగా, మహిళల పండుగగా ప్రఖ్యాతిగాంచిందని, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో బతుకమ్మ పండుగ ప్రాముఖ్యత సంతరించుకున్నదని తెలిపారు. జిల్లాలో బతుకమ్మ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు జిల్లాలోని సంబంధిత శాఖల అధికారులకు మంగళవారం విధులు కేటాయించారు. జిల్లాలోని బతుకమ్మ ఆడే ప్రదేశాలను ముందుగా గుర్తించి మహిళలకు రక్షణ కల్పించడంతోపాటు బతుకమ్మ కుంట, రంగప్ప చెరువు ప్రాంతాలలో ప్రత్యేక భద్రత ఏర్పాట్లు చేపట్టాలని పోలీస్‌శాఖ అధికారులకు సూచించారు. ఈ బతుకమ్మ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి నోడల్ అధికారిగా ప్రత్యేక బాధ్యతలు కేటాయించారు. పట్టణంలోని ప్రధాన రహదారి సెంటర్ ల లో పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మ మోడల్స్ ప్రదర్శింప చేయాలన్నారు. జనగామ నియోజకవర్గంలో డిఆర్డిఓ పిడి మెప్మా మున్సిపల్ కమిషనర్ సంబంధిత అధికారులతో కమిటీలు ఏర్పాటు చేసి బతుకమ్మ పండుగ వేడుకలను ప్రశాంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని జనగామ ఆర్డీవోకు సూచించారు. జిల్లాలోని అన్ని మండలాలలో ఎంపీడీవోలతో స్థానికంగా బతుకమ్మ వేడుకలు సమన్వయంతో నిర్వహించాలని జడ్పీ సీఈఓ ను కోరారు. జిల్లాలోని అన్ని ఆర్టీసీ బస్టాండ్ రైల్వేస్టేషన్‌లలో బతుకమ్మ వేడుక సంబరాలు కనిపించే విధంగా అందంగా అలంకరించాని, మహిళలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ అనౌన్స్మెంట్ చేపట్టాలని పండుగ వాతావరణం కల్పించాలన్నారు. బ్యాంక్ అధికారులు కూడా తమ బ్యాంకులను బతుకమ్మ పండుగ వేడుకలను పురస్కరించుకొని అందంగా అలంకరింప చేయాలని పూలతోరణాలు కనిపించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. యువజన క్రీడలు, పర్యాటక శాఖ అధికారులు క్రీడాకారులతో 2కె, 5కే, 10 కే రన్ వంటి క్రీడలు ఏర్పాటు చేయాలని, బైకర్స్ అసోసియేషన్ ఘనంగా నిర్వహించేలా మహిళ బైకర్స్ రైడర్స్ అసోసియేషన్ తో సమన్వయం చేసుకోవాలన్నారు. ఆహార భద్రత, చేనేత జౌళి శాఖల అధికారులు కలెక్టరేట్ కార్యాలయంలో తెలంగాణ ప్రాంతపు వంటకాలపై ప్రత్యేకంగా ఫుడ్ ఫెస్టివల్ ఏర్పాటు చేయాలని, మహిళా సంఘాల గ్రూపుల సభ్యులచే విక్రయాలు జరపాలన్నారు. ఆయా శాఖలు చేపట్టే కార్యక్రమాలను ఫోటోలు వీడియోలు తీయించి విస్తృత ప్రచారం చేపట్టాలని సంబంధిత శాఖలను ఆదేశించారు.

# పెంచిన పెన్షన్‌లు వెంటనే అందించాలని నిరసన

**బచ్చన్నపేట, సెప్టెంబరు 23 ప్రభాతవార్త :**

పెంచిన పెన్షన్, నూతన పెన్షన్ వెంటనే అందించాలని ఎంఎస్పీ జిల్లా ప్రధానకార్యదర్శి, ఎమ్మార్పీఎస్ బచ్చన్నపేట మండల ఇన్‌చార్జి పాకాల కుమారస్వామి మాదిగ అన్నారు. ఎమ్మార్పీఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కొమ్ము శ్రీకాంత్ మాదిగ ఆధ్వర్యంలో మంగళవారం పెన్షన్ లబ్ధిదారులంతా నిరసన వ్యక్తంచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వికలాంగులు, వృద్ధులు, వితంతువులు ఒంటరి మహిళలు, బీడీ, గీత, నేత, పూర్తి అంగవైకల్యం కలిగిన వారు రెండు వేలపెన్షన్ 4వేలు, 4వేల పెన్షన్ 6వేలకు, పూర్తి అంగవైకల్యం కలిగిన వారికి 15వేలు సీఎం రేవంత్‌రెడ్డి వీరి పెన్షన్ పెంచి ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాలమేరకు సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. లేనియెడల ఉద్యమాన్ని పెద్దఎత్తున చేస్తామన్నారు.



# ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**చిట్యాల, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:**

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి సాధించడం జరుగుతుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్పష్టం చేశారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో చిట్యాల, టేకుమట్ల మండలాల బాధితులకు మంజూరైన రూ 25.70 లక్షల విలువ సీఎంఆర్ఎఫ్ చెక్కులను రబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదు గా మంగళవారం పంపిణీ చేశారు. అనంతరం తహసిల్దార్ ఇమామ్ భాబా షేక్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై మాట్లాడారు. రోగాల బారిన పడిన వ్యక్తుల సంరక్షణ కోసం ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. చికిత్స నిమిత్తం నిమ్స్ ఆస్పత్రి లాంటి ఆసుపత్రుల్లో వ్యాధులకు అనుగుణంగా ఎస్టిమేట్ తీసుకువస్తే రూ 20 లక్షల వరకు సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో వారికి ఎల్ఓసి చెక్కులను అందిస్తామని మరోసారి ఇచ్చారు. ఇప్పటికే నియోజకవర్గం వ్యాప్తంగా 11 వందల మందికి ఎల్ఓసి చెక్కులను అందించడం జరిగిందని పేర్కొన్నారు. నయమైన వ్యక్తులు ప్రజా ప్రభుత్వానికి చేతులు జోడిస్తున్నారని తెలిపారు. టేకుమట్ల మండలం టేకుమట్ల మండలం వెలిశాల గ్రామానికి చెందిన ఓ మైనార్టీ వ్యక్తికి రూ 7.50 లక్షల ఎల్ ఓ సి చెక్కును అందించడం జరిగిందని గుర్తు చేశారు. ప్రభుత్వంపై రూ 4 వేల కోట్లు భారం పడిన సీఎం రేవంత్ రెడ్డి రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యాన్ని పంపిణీ చేయడం ఓ చారిత్రాత్మకమని అన్నారు. ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం చేస్తున్న అభివృద్ధిని చూసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, మార్కెట్ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, టేకుమట్ల మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్, వర్కింగ్ ప్రెసిడెంట్ మూల శంకర్ గౌడ్, యూత్ మండల అధ్యక్షుడు అల్లకొండ కుమార్, జిల్లా కార్యదర్శి చిలుకల రాజ కొమురయ్య, మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య, టౌన్ అధ్యక్షుడు బుర్ర లక్ష్మణ్ గౌడ్, నాయకులు ఎండి రాజు మహ్మద్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, గంగాధరి రవీందర్, చిలుముల రాజమౌళి, అల్లం రాజు, నాయకులు ,కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# సెలవులకు వెళ్లే ప్రజలు జాగ్రత్తగా వుండాలి

**- ఎస్ఐ నవీన్‌కుమార్**

**చిల్పూర్, సెప్టెంబరు 23 ప్రభాతవార్త :**

సెలవులకు వెళ్లే ప్రజలు జాగ్రత్తగా వుండాలని చిల్పుర్ ఎస్ఐ సిరిపురం నవీన్‌కుమార్ మండల ప్రజలను అప్రమత్తం చేశారు. దసరాసెలవులను పురస్కరించుకొని తమ స్వగ్రామాలు, విహారయాత్రలకు తరలి వెళ్తుండడంతో ఇండ్లల్లో చోరీలను నియంత్రణ చేసేందుకు పోలీసులు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే చోరీల కట్టడికై ప్రజలుసైతం తమవంతు భాధ్యతగా పోలీసులు తెలిపిన ఈక్రింది సూచనలను పాటించాల్సిందిగా కోరారు. సెలవుల్లో బయటికి వెళుతున్నప్పుడు మీ ఇంటికి సెంట్రల్ లాక్‌సిస్టమ్ ఉండే తాళం, సెక్యూరిటీ అలారం, మోషన్ సెన్సర్లు ఏర్పాటు చేసుకోండం మంచిదన్నారు. తాళంవేసి ఊరికి వెళ్లాల్సి వస్తే తప్పనిసరిగా స్థానిక పోలీస్టేషన్ లో లేదా మీగ్రామ పోలీస్ అధికారికి సమాచారం ఇవ్వండని తెలిపారు. మీగ్రామం, పట్టణం, కాలనీలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే స్థానిక పోలీసు స్టేషన్‌కు తప్పనిసరిగా సమాచారం ఇవ్వండని, డయల్ వందకు కాల్ చేయండని తెలిపారు. ప్రజలు పోలీస్‌శాఖ వారిసూచనలు పాటిస్తూ సహకరిస్తే చోరీలను నియంత్రించడం సులభం అవుతుందన్నారు.

# జననేతకు ఘన నివాళులు

**-నరేష్‌రెడ్డి ప్రధమ వర్ధంతికి పొటెత్తిన జనసమూహం**

**-నరేష్‌రెడ్డి ఆశయాలను అభినవ్‌రెడ్డి నెరవేర్చాలన్న మాజీ ఎంపి**

**-విగ్రహాన్ని ఆవిష్కరించిన మాజీ ఎంపి**



**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**

దివంగత నేత నూకల నరేష్‌రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా వేల సంఖ్యలో ప్రజలు పొటెత్తి ఘనంగా నివాళులు అర్పించారు. మంగళవారం జిల్లాలోని మరిపెడ మండలం పురుషోత్తమాయగూడెం వ్యవసాయ క్షేత్రం ఏరువాకలో ఏర్పాటు చేసిన నూకల నరేష్‌రెడ్డి విగ్రహాన్ని మాజీ ఎంపి ఆర్.సురేందర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్, ఖమ్మం ఎం.పి రామసహాయం రఘురాంరెడ్డి ఇతర ప్రజా ప్రతినిధులు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన వర్ధంతి సభలో మాజీ ఎంపి ఆర్.సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ నరేష్ రెడ్డి తన చివరి శ్వాస వరకు ప్రజల క్షేమం కోసం తపించారని ఎలాంటి పదవి లేకపోయినా ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేశారని కొనియాడారు. నరేష్‌రెడ్డి ఆశయాలను తనయుడు అభినవ్‌రెడ్డి నెరవేర్చాలని సూచించారు.

**-రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు:**

దివంగత నరేష్‌రెడ్డి ప్రజలకు చేసిన సేవలు ఎన్నటికీ మరువలేమన్నారు. నేటి యువత వారిని ఆదర్శంగా తీసుకొని సేవాబావంతో ముందుకు వెళ్లాలన్నారు. ఏ పదవి ఆశించకుండా ప్రజల మన్ననలు పొందిన మహానేత నరేష్‌రెడ్డి అని వారు చేసిన సేవల గురించి కొనియాడారు. నూకల అభినవ్‌రెడ్డికి తమ ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు. నరేష్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా నవయుగ యూత్ క్లబ్ అధ్యక్షులు వంకాయలపాటి లెనిన్‌బాబు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. లెనిన్‌బాబు మాట్లాడుతూ స్నేహాయూత్ వ్యవస్థాపకులు నరేష్‌రెడ్డి సూచనల మేరకు తాము నవయుగయూత్‌ను స్థాపించామన్నారు. ఈ సందర్భంగా గత 30 సంవత్సరాలుగా నరేష్‌రెడ్డితో ఉన్న అనుభం దాన్ని స్మరించుకున్నారు. వారిని ఆదర్శంగా తీసుకొని వారి ఆధ్వర్యంలోపలు సేవా కార్యక్రమా లు నిర్వహించినట్లు తెలిపారు. ఈ వర్ధంతి సభలో మాజీ మంత్రులు సత్యవతిరాథోడ్, ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యేలు రెడ్యానాయక్, శంకర్‌నాయక్, పెద్ది సుదర్శన్ రెడ్డి, నాయకులు గుడిపూడి నవీన్‌రావు, ఎర్రబెల్లి స్వర్ణ, డాక్టర్ వివేక్, మహేందర్‌రెడ్డి, వంకాయలపాటి రామారావు, శ్రీను, సుధీర్‌రెడ్డి, శ్రీను, నరేష్‌రెడ్డి కుటుంబ సభ్యులు, ప్రజలు, అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



## మాదిగ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా తిరుపతి

*పరకాల సెప్టెంబర్ 23 (ప్రభాత వార్త*

)తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా గా పరకాల పట్టణంలోని మాదారం కాలనీకి చెందిన పసుల తిరుపతిని నియమించినట్లు టి ఎం జె ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు బూర్గుల నాగేందర్ ఒక ప్రకటనలో తెలిపారు.



ఈ సందర్భంగా పసుల తిరుపతి మాట్లాడుతూ.. మాదిగ జర్నలిస్టుల హక్కులకై, సంక్షేమానికై కృషి చేస్తానని తెలిపారు. ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా బాధిత పీడిత అణగారిన ప్రజల హక్కులకు జర్నలిస్టులు కృషి చేయాలని చెప్పారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర, జిల్లా, మండల మాదిగ జర్నలిస్టులకు, రాష్ట్ర నాయకత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా డాక్టర్ సౌందరయ్య వర్ధంతి వేడుకలు

*పరకాల సెప్టెంబర్ 23( ప్రభాత వార్త)*



నక్సలైట్ లచే హత్య చేయబడ్డ,భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ సిరంగి సౌందరయ్య 24వ వర్ధంతి వేడుకలు బిజెపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. మంగళవారం పట్టణంలోని బిజెపి కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో సౌందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగానివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడుడాక్టర్ సిరంగి సంతోష్ కుమార్, బిజెపి నాయకులు చిన్న జంగారెడ్డి ,కాచం గురు ప్రసాద్, దేవునూరి మేఘనాథ్, ఆర్ పి జయంత్ లాల్, సిరంగి సతీష్, సంఘ పురుషోత్తం, కుక్కల విజయ్, పిట్ట వీరస్వామి, ఎర్ర రామన్న ,మార్త రాజభద్రయ్య ,మార్త బిక్షపతి, మిడిదొడ్డి నరేష్, వెలిశెట్టి శారద, నారాయణదాసు, దంచనాదుల సత్యం, కానుగుల గోపీనాథ్, ఆకుల రాజేందర్ ,ఆకుల శ్రీధర్, పైండ్ల రంజిత్, దంచనాల కిరణ్, గునుగంటి రఘుపతి, ముత్యాల దేవేందర్, గలీఫ్, కృపేందర్ రెడ్డి ,ఉడుత చిరంజీవి, మేకల ప్రవీణ్, తడక విక్రం, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన తెలంగాణ రాష్ట్ర నాటక రంగ అకాడమీ చైర్మన్ పుంజాల అలేఖ్య

*సెప్టెంబర్ 23 కాజీపేట్ మండల్(ప్రభాతవార్త)*

మాజీ గవర్నర్ పుంజాల శివశంకర్ జ్ఞాపకార్థంకాజీపేట ప్రభుత్వ బాలుర పాఠశాల పూర్వ విద్యార్థి పర్యావరణ ఉద్యమకారుడు దేశం కోసం ప్రకాష్ ఆధ్వర్యంలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి ,మాజీ గవర్నర్, కేంద్ర న్యాయ శాఖ మంత్రి పుంజాల శివశంకర్ గారి జ్ఞాపకార్థం మంగళవారం ఉదయం పాఠశాల ఆవరణంలో మామిడి ,సపోటా ,రామా ఫలం మొదలగు మొక్కలు నాటిన తెలంగాణ రాష్ట్ర నాటక రంగ అకాడమీ చైర్మన్ పుంజాల అలేఖ్య .పాఠశాల స్థితిగతుల గురించి పాఠశాల పూర్వ విద్యార్థి ప్రకాష్ ను అడిగి తెలుసుకున్నారు. ప్రకాష్ మాట్లాడుతూ పాఠశాలను పర్యావరణహితంగా తీర్చిదిద్దడం.పాఠశాల మరియు విద్యార్థులను సామాజిక ,వ్యక్తిత్వ వికాస నైపుణ్యాలను పెంపొందించి ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అభివృద్ధి చేయడమే తన లక్ష్య యమని ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారి రమేష్ ,రవి ,సంపత్ విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు

## రామోజీ తండా లో మహిళా కాంగ్రెస్ కమిటీ

*సెప్టెంబర్ 23 కాజీపేట్ మండల్(ప్రభాతవార్త)*

వర్ధన్నపేట శాసనసభ్యుల ఆదేశాల మేరకు కుమ్మరిగూడెం రామోజీ తండా మహిళా గ్రామ కాంగ్రెస్ ఎన్నికలు నిర్వహించారు.మహిళా మండల కాంగ్రెస్ అధ్యక్షులు మారుపట్ల అరుణ సాయికుమార్, మండల పార్టీ అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్ వారి ఆధ్వర్యంలో కమిటీని ఎన్నుకున్నారు రామోజీ తండా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు భూక్య.సునీత,ఉపాధ్యక్షులుగా నాంపల్లి.భవాని, ప్రధాన కార్యదర్శిగా ఉప్పు.నూతల,మాధవి,బూత్ అధ్యక్షులుగా భూక్య.సంజన,భూక్య.కౌకే ఈ కార్యక్రమంలో నాయక్ మల్లు,నాయక్ శంకర్, నాయక్ ఉప్పునూతల రాములు,దేవేందర్,రంగా తదితరులు పాల్గొని ఎన్నికను నిర్వహించినారు.

## బల్దియా కమిషనర్,చాహత్ బాజ్ పాయ్ఖాజీపేట ప్రాంతం లో క్షేత్ర స్థాయిలో పర్యటన



*సెప్టెంబర్ 23 కాజీపేట్ మండల్(ప్రభాతవార్త)*

కాజీపేట 62డివిజన్ లోని ఎస్ టి పి ఏర్పాటు కు గల అవకాశాలను పరిశీలించిన బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ స్థానిక కార్పొరేటర్ తెలిపిన ఫిర్యాదు పట్ల స్పందించిన కమిషనర్ ఖాజీపేట ప్రాంతం లో క్షేత్ర స్థాయిలో సందర్శించి ఎదుర్కొంటున్న సమస్యను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. బల్దియా పరిధి కాజీపేట్ 62వ డివిజన్ కాజీపేట ప్రాంతంలో డ్రైనేజీ మూసుకుపోయి ఔట్ లెట్ లేకపోవడం వల్ల రహమత్ నగర్ ప్రజల ఇబ్బందులు ఎదురుకుంటున్నారని స్థానిక కార్పొరేటర్,జక్కుల.రవీందర్ యాదవ్ కౌన్సిల్లో గజమెత్తి వారి సమస్యలపై మాట్లాడగా పదే పదే ఎమ్మెల్యే,నాయిని.రాజేందర్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి సమస్య పరిష్కారం కోసం వారితో మాట్లాడగా కమిషనర్ తో ఎఫ్ సి ఐ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించి మాట్లాడుతూ గతంలో ఎఫ్ సి ఐ గోదాం నుండి మురికి నీరు ప్రవహించేదని కానీ గోదాం వాళ్ళు అభ్యంతరాలు వ్యక్తం చేసిన నేపథ్యం లో ఎఫ్ సి ఐ అధికారులు బల్దియా ఇంజనీరింగ్ అధికారులతో కలిసి జాయింట్ ఆపరేషన్ నిర్వహించి నేరుగా వడ్డేపల్లి చెరువు ప్రాంతం లోకి తరలించేలా చూడాలని అక్కడ కూడా ఇబ్బందికర పరిస్థితులు తలెత్తే అవకాశం ఉంటే రహ్మత్ నగర్ ప్రాంతం లోనే స్థానికం గా ఎస్ టి పి నిర్మించడానికి గల అవకాశాలు పరిశీలించాలని కమిషనర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, విజయ శ్రీ రజాలి, సి ఎం హెచ్ ఓ డా. రాజారెడ్డి,ఈఈ రవికుమార్, డిఈ రాగి శ్రీకాంత్ ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా డివిజనల్ మేనేజర్ ప్రఖార్ వర్మ. మేనేజర్లు శ్రీనివాస్ రెడ్డి. శ్రీకాంత్. శ్రీధర్. వెంకటనారాయణ. ఎఫ్ సి ఐ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## పలువురిని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

*గూడూరు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త*

గూడూరుకు చెందిన పలువురు జర్నలిస్టు సంఘాల నాయకులను, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలను కాంగ్రెస్‌పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో అభినందనలు తెలుపుతూ శాలువాలతో సన్మానించారు. ఈమేరకు మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఇటీవల టిడబ్ల్యుజెఎ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన బానోతు లక్ష్మణ్‌నాయక్‌ను, టియుడబ్ల్యుజె-హెచ్143 మండలశాఖ నూతన కార్యవర్గ అధ్యక్షుడు ఎస్‌కె యాకుబ్, కోషాధికారి గడ్డల శ్రీనివాస్‌లను అదేవిధంగా మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్న భూక్య బాలునాయక్‌లను కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లు, డిసిసి కార్యదర్శి వాంకుడోతు కొమ్మాలు, మండల వర్కింగ్ ప్రసిడెంట్ బీరం శ్రీపాల్‌రెడ్డిలతో పాటు బొల్లికొండ మధు, రసూల్, యాకయ్య, వీరస్వామి, శ్రీనివాస్, రాములు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కెజిబివి సంఘటనపై చర్యలేవి

*గూడూరు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త*

మండలంలోని బ్రాహ్మణపల్లి కస్తూర్బా గురుకులం నుండి విద్యార్థులకు వండి పెట్టాల్సిన ప్రభుత్వ బియ్యం పది బస్తాలు బయట దొరికిన సంఘటనకు భాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవడంలో జరగుతున్న జాప్యం వెనక ఆంతర్యమేమిటని ఎమ్మార్పీఎస్‌టిఎస్ మండల అధ్యక్షుడు బాషిపాక నవీన్‌కుమార్ ప్రశ్నించారు. గతంలో ఇదే గురుకులంలో వెలుగు చూసిన సంఘటనలకు సంబంధించి ఎస్‌సి, బిసి బిడ్డలని కూడా ఆలోచించకుండా ఇద్దరు ఎస్ఓలను సస్పెండ్ చేయడంతో పాటు మరో ఇద్దరు ఉద్యోగులను సర్వీసుల నుండి తొలిగించారని, మరి ఈసారి చర్యలు తీసుకోవడంలో అధికారులు ఎందుకు జాప్యం చేస్తున్నారో స్పష్టం చేయాలన్నారు. గురుకులం బియ్యం పట్టుబడినట్లు మీడియాలో ప్రముఖంగా వార్తలు వచ్చినప్పటికీ విచారణ జరిపిన అధికారులు చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఈ వ్యవహారం ఎస్సీఎస్టీ వర్గాల వారికొక న్యాయం...ఉన్నత వర్గాలవారికి ఒక న్యాయమన్నట్టుగా ఉందన్నారు. ఇప్పటికైనా అధికారులు ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా బియ్యం సంఘటన విశయంలో భాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## దుర్గామాతకు డిసిసి కార్యదర్శి పూజలు

*గూడూరు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త*



దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో పాల్గొన్న డిసిసి కార్యదర్శి కొమ్మాలునాయక్ దుర్గామాతను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని నర్సంపేట రోడ్డులో ఓ బేకరి యజమాని హరీష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నవరాత్రి ఉత్సవాల వేదిక వద్దకు వెళ్లిన కొమ్మాలునాయక్‌తో పాటు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రసిడెంట్ బీరం శ్రీపాల్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు రాసమల్ల యాకయ్యలు అమ్మవారిని దర్శించుకొని మొక్కుకున్నారు. ఈ సందర్భంగా దుర్గాభవాని దీక్షా స్వాములు కొమ్మాలునాయక్‌ను శాలువాతో సత్కరించి అమ్మవారి ప్రసాదాన్ని అందజేసారు.

## భువనగిరి నియోజకవర్గ టిపిసిసి కోకోఆర్డినేటర్ గుత్తి బాలశంకర్

*భూదాన్ పోచంపల్లి,సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:*

భువనగిరి నియోజకవర్గ అసెంబ్లీ టీపీసీసీ సోషల్ మీడియా కోకో ఆర్డినేటర్ గా గుత్తి బాల శంకర్ ను తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా చైర్మన్ మొన్న సతీష్ నియమించడం జరిగింది, తన నియమించడానికి సహకరించిన భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు తడక వెంకటేష్ కు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

## బీఆర్ఎస్ కార్యకర్తకు బొక్క జైపాల్ రెడ్డి ఆర్థిక సహాయం



*బీబీనగర్, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త*

:మండల పరిధిలోని చిన్నరావులపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ యూత్ వింగ్ నాయకులు బండారి మల్లికార్జున్ అనారోగ్య కారణంగా చికిత్స కోసం బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డి సహకారంతో 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ గొరుకంటి బాలచందర్, బీఆర్ఎస్వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్, బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బెజవాడ సతీష్,మాజీ ఉపసర్పంచ్ బానోత్ నరేందర్ నాయక్, మండల నాయకులు దొంతి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, యూత్ వింగ్ నాయకులు జక్కి నరసింహ్మా తదితరులు పాల్గొన్నారు.

## ఫోన్లను పోగొట్టుకున్నా వెతికి పట్టే పరిజ్ఞానం పోలీసుల వద్ద ఉంది

*రామన్నపేట, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త*

పలు కారణాల చేత తమ ఫోన్ లను పోగొట్టుకున్న వారికి నూతన సాంకేతిక పరిజ్ఞానం (సిఈఐఆర్)తో పోగొట్టుకున్న ఫోన్లను వెతికి పట్టుకోవడంలో రామన్నపేట పోలీసులు మంచి ఫలితాలు సాధిస్తున్నారని స్థానిక సీ.ఐ వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. మండల కేంద్రానికి చెందిన సాల్వేరు అశోక్ అనే వ్యక్తి బస్సులో ప్రయాణిస్తుండగా ఫోను పోగొట్టుకున్నారు. ఈ మేరకు స్థానిక పోలీసులను ఆశ్రయించి, ఆయన తమ ఫోన్ పోయిందని ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసిన రామన్నపేట పోలీసులు సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటి రిజిస్టర్ (సీఈఐఆర్) అప్లికేషన్ ఉపయోగించి పోయిన సెల్ఫోను వెతికి పట్టుకున్నారు. ఈ క్రమంలో బాధితుడైన సాల్వేరు అశోక్ ను మంగళవారం పోలీస్ స్టేషన్ కు పిలిపించి ఫోన్ ను స్వయంగా సి.ఐ వెంకటేశ్వర్లు అందజేశారు. ఫోన్ రికవరీ చేయడంలో బాధ్యతగా వ్యవహరించిన పోలీస్ సిబ్బంది అయిన టి.ప్రవీన్ కుమార్, వై.ప్రశాంత్ లను సి.ఐ అభినందించారు.